VISALAANDHRA VIJAYAWADA· PHONE No 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరం	28 00	...	30 00
ఆరు మాసాలు	14 00	...	15 00
మూడు మాసాలు ...	7.00	...	7 75
ఒక మాసం ..	2 40	...	2 60

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ * 17 అక్టోబరు 1961 మంగళవారం * [సంచిక 293

ఉత్తమ నాటకాలు
భక్తసంబంధాలు వెల రు 2 - సుఖదుఃఖాలు వెల రు 2
ప్రసిద్ధ నాటకరచయిత శ్రీ కొమ్మాలి గోపాలరావుగారి కలంనుంచి వెలువడిన
రెండు ఉత్తమ సాంఘిక నాటకాలు
కల వెల రు 2 రచన డా॥ యన్ వి. కామేశ్వరరావు
నేటి గ్రామీణజీవితపు నిజస్వరూపాన్ని నిరూపిస్తూ, రకరకాల వ్యక్తుల వింత మనస్తత్వాలను చిత్రించు సాంఘిక నాటకం ప్రముఖుల, పత్రికల, ప్రశంసల నందిన ఉత్తమ నాటకం
ప్రతులకు: విజయ పబ్లిషింగ్ కంపెనీ, విజయవాడ-2

జర్మనీతో శాంతిసంధి జరగాలన్నది సకలదేశ ప్రజల వాంఛ

అక్టోబర్ సోషలిస్టు మహావిప్లవ సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ స్పష్టీకరణ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నేడు విడుదలచేసిన ఒక సందేశంలో స్పష్టంచేసింది సిగ్గుచేటైన వలసవ్యవస్థ సమూల నిర్మూలనకోసమై కూడా పోరాడుతున్నారని చెప్పింది

"సోవియట్, చైనాదేశ మహాప్రజల మధ్య అవిచ్ఛిన్నమైన మైత్రి సహకారబంధం శాశ్వతంగా వెలుగొందుగాత" అని కూడా ఆ ప్రకటన సౌభ్రాతృత్వ సందేశాన్ని అందజేసింది

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విడుదలచేసిన యీ ప్రకటనను "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది

ఈసందేశం, అక్టోబరు సోషలిస్టు మహావిప్లవ 44 వ వార్షికోత్సవ సందర్భంలో విడుదలైంది ఆ సందేశంలో యింకా యిలావుంది.

"పశ్చిమబెర్లిన్ నగరాన్ని స్వేచ్ఛా నగరంగా రూపొందించేందుకూ, పశ్చిమజర్మనీ యూరప్‌లో మరో యుద్ధానికి ముఖ్యస్థావరంగా మార్చు పెందుకుండావుండేందుకూకూడా ప్రపంచంలోని యావన్మంది ప్రజలు పోరాడవలసివున్నారు. అణుయుద్ధానికి నిగ్గు చేటైన వలసవ్యవస్థ సమూల నిర్మూలనకూడా పోరాడుతున్నారు.

"సోషలిజాన్ని నిర్మించుకుంటున్న చైనా ప్రజారిపబ్లిక్ శ్రామికవర్గ ప్రజలందరికీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ తన సౌభ్రాతృత్వ పూర్వక హార్దికాభినందనలను అందజేస్తుంది సోవియట్-చైనా మహాప్రజల అవిచ్ఛిన్నమైన స్నేహం, సహకార సంబంధం శాశ్వతంగా వెలుగొందుగాక!"

అల్బేనియా, యుగోస్లావియా శ్రామిక ప్రజలతో సహకూర్పు యూనియన్‌లోని ప్రజాతంత్ర దేశాలన్నింటికీకూడా సోవియట్ పార్టీ సౌభ్రాతృత్వ అభినందన సందేశాన్ని పంపింది. "సోవియట్, యుగోస్లావియా ప్రజలమధ్య మైత్రీ, సహకారాలు, శాంతి, సోషలిజంలకై పాటుపడే పోరాట ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి పొంది బలపడుగాక" అని ఆ సందేశంలో వుంది.

అలాగే భారత, ఇండోనేషియా మహాప్రజలకు కూడా సోవియటుపార్టీ కేంద్ర కమిటీ తన హృదయ పూర్వకాభినందనలు తెలుపుతూ, ఈ దేశాలకూ సోషియటుకూ మధ్య మైత్రీ సంబంధాలు ఇతోధికం కావాలని కోరింది లావోస్, బర్మా, సిలోన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల ప్రజలకు కూడా హృదయపూర్వకాభినందనలు పంపింది. "సామ్రాజ్యవాద తరఫేసేవలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అరబ్ ప్రజలకు, ముఖ్యంగా ఆల్జీరియాపోరాటానికి కూడా సోవియట్ పార్టీ అభినందన సందేశాన్ని పంపించింది.

రష్యా-చైనా మహా ప్రజల మైత్రీ-సహకారబంధం అవిచ్ఛిన్నమని ఉద్ఘాటన

భారత, ఇండోనేషియా ఆసియా, అరబ్ దేశాల ప్రజలకు హార్దికాభినందన సందేశం

మాస్కో, అక్టోబరు 16

"జర్మనీతో సాధ్యమైనంత త్వరలోనే శాంతిసంధి కుదరాలని సకలదేశాల ప్రజలూ పోరాటం నడుపుతున్నారు" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నేడు విడుదలచేసిన ఒక సందేశంలో స్పష్టంచేసింది సిగ్గుచేటైన వలసవ్యవస్థ సమూల నిర్మూలనకోసమై కూడా పోరాడుతున్నారని చెప్పింది

"సోవియట్, చైనాదేశ మహాప్రజల మధ్య అవిచ్ఛిన్నమైన మైత్రి సహకారబంధం శాశ్వతంగా వెలుగొందుగాత" అని కూడా ఆ ప్రకటన సౌభ్రాతృత్వ సందేశాన్ని అందజేసింది

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విడుదలచేసిన యీ ప్రకటనను "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది

ఈసందేశం, అక్టోబరు సోషలిస్టు మహావిప్లవ 44 వ వార్షికోత్సవ సందర్భంలో విడుదలైంది ఆ సందేశంలో యింకా యిలావుంది.

"పశ్చిమబెర్లిన్ నగరాన్ని స్వేచ్ఛా నగరంగా రూపొందించేందుకూ, పశ్చిమజర్మనీ యూరప్‌లో మరో యుద్ధానికి ముఖ్యస్థావరంగా మార్చు పెందుకుండావుండేందుకూకూడా ప్రపంచంలోని యావన్మంది ప్రజలు పోరాడవలసివున్నారు. అణుయుద్ధానికి నిగ్గు చేటైన వలసవ్యవస్థ సమూల నిర్మూలనకూడా పోరాడుతున్నారు.

"సోషలిజాన్ని నిర్మించుకుంటున్న చైనా ప్రజారిపబ్లిక్ శ్రామికవర్గ ప్రజలందరికీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ తన సౌభ్రాతృత్వ పూర్వక హార్దికాభినందనలను అందజేస్తుంది సోవియట్-చైనా మహాప్రజల అవిచ్ఛిన్నమైన స్నేహం, సహకార సంబంధం శాశ్వతంగా వెలుగొందుగాక!"

అల్బేనియా, యుగోస్లావియా శ్రామిక ప్రజలతో సహకూర్పు యూనియన్‌లోని ప్రజాతంత్ర దేశాలన్నింటికీకూడా సోవియట్ పార్టీ సౌభ్రాతృత్వ అభినందన సందేశాన్ని పంపింది. "సోవియట్, యుగోస్లావియా ప్రజలమధ్య మైత్రీ, సహకారాలు, శాంతి, సోషలిజంలకై పాటుపడే పోరాట ప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి పొంది బలపడుగాక" అని ఆ సందేశంలో వుంది.

అలాగే భారత, ఇండోనేషియా మహాప్రజలకు కూడా సోవియటుపార్టీ కేంద్ర కమిటీ తన హృదయ పూర్వకాభినందనలు తెలుపుతూ, ఈ దేశాలకూ సోవియటుకూ మధ్య మైత్రీ సంబంధాలు ఇతోధికం కావాలని కోరింది లావోస్, బర్మా, సిలోన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల ప్రజలకు కూడా హృదయపూర్వకాభినందనలు పంపింది. "సామ్రాజ్యవాద తరఫేసేవలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అరబ్ ప్రజలకు, ముఖ్యంగా ఆల్జీరియాపోరాటానికి కూడా సోవియట్ పార్టీ అభినందన సందేశాన్ని పంపించింది.

మహారాణి గాయత్రి పార్లమెంటుకు పోటీ

స్వతంత్రపార్టీ అభ్యర్థినిగా

జైపూర్, అక్టోబరు 15

జైపూర్ మహారాణి గాయత్రీదేవి జైపూరు నియోజకవర్గంనుండి స్వతంత్ర పార్టీ అభ్యర్థినిగా పార్లమెంటుకుపోటీ చేస్తున్నారని ఆపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం ఆర్. మసాని నేడు ప్రకటించారు.

తమ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయవలసిందిగా మహారాణిని స్వతంత్రపార్టీ అభ్యర్థించినదనీ, మహారాణి అందుకు అంగీకరించిందనీ శ్రీ మసానీ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పారు. పత్రికా గోష్ఠిలో డుంగర్‌పూర్ మహారాజ, మహారాణీగారలు కూడా పాల్గొన్నారు. డుంగర్‌పూర్ మహారాజ రాజస్థాన్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు

తమపార్టీ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలతో తప్ప ఇతర పార్టీలతో ఎన్నికల ఒడంబడిక చేసుకోవడానికి సిద్ధంగా వున్నదనీ శ్రీ మసానీ చెప్పారు.

స్వతంత్రపార్టీ సహకార వ్యవసాయానికి వ్యతిరేకమని డుంగర్ పూర్ మహారాజు విలేఖరులతో అన్నారు

ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యునికి కత్తిపోటు

98 మంది అరెస్టు

మద్రాసు, అక్టోబరు 14

గతరాత్రి ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యుడు, మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలరూ అయిన శ్రీ కె బాలీన అతని వెంటవున్న మరొకరిని ఎవరో కత్తితో పొడిచారు. దానిపై ఆ రాత్రి పెద్ద దొమ్మీ జరిగింది.

ఈ సందర్భంలో పోలీసులు 98 మందిని అరెస్టు చేశారు.

బెర్లిన్‌పై పశ్చిమ దేశాల సభ రద్దు

వాషింగ్టన్, అక్టోబరు 15

బెర్లిన్ సమస్యపై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ సీనియర్ దౌత్య ఉద్యోగుల లండన్‌లో వచ్చేవారం జరపదలచిన సమావేశం రద్దుచేసుకుంటిమని అమెరికా అధికారులు నేడిక్కడ ప్రకటించారు. ఫ్రాన్సు వ్యతిరేకతే సమావేశం రద్దుకావడానికి కారణమని వారు చెప్పారు

లండన్‌లోని బ్రిటిష్ విలేకరులకు ప్రతినిధి ఈ వార్తను ధృవీకరిస్తూ ప్రకటన చేశారు.

పంచశీల సూత్రాలను బలపరుస్తూ చైనా-నేపాల్ ప్రకటన

హాంకాంగ్, అక్టోబరు 15

నేపాల్ రాజు శ్రీ మహేంద్ర-ఆహ్వానంపై చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లీ-షావ్-చీ, ప్రధాని చౌ-ఎన్-లైలు నేపాల్ సందర్శనకు సమ్మతించారు. పంచశీల సూత్రాలను బలపరుస్తూ ఉభయ దేశాలవారు సంయుక్త ప్రకటన చేశారు

నేపాల్ రాజు ఆహ్వానానికి ఎంతో ఆహ్లాదంతో చైనా నేతలు సమ్మతించినట్లు నేడు జారీచేయబడిన నేపాల్-చైనా సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

నేపాల్ రాజు అధికారరీత్యా జరిపిన చైనా పర్యటన సందర్భంలో ఈ ప్రకటన చేశారు ఉభయదేశాల పరిపాలనా సమస్యలకు సంబంధించిన అన్ని సమస్యలూ ఉభయులకూ సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు ఈ ప్రకటనలో తెలియజేశారు.

పరస్పర ఆర్థిక సహకారం చేసుకోడానికి, ముఖ్యంగా పరిశ్రమలు, రోడ్ల నిర్మాణం, రవాణా, కమ్యూనికేషన్ల నిర్మాణానికి పరస్పరం సహకరించుకోడానికి ఉభయదేశాలూ సమ్మతించాయి బరాసలో చైనా న్యాయసమ్మతమైన హక్కులను నేపాల్ పొందగలదని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాంతిని రక్షించడం ప్రపంచప్రజలందరి అత్యవసర కర్తవ్యంగా ఉభయదేశాలూ అంగీకరించాయి. ఇందుకోసం బలగతత్వాన్ని నిర్మూలించాలనీ, యుద్ధాలను దూరీకరణను వ్యతిరేకించాలనీ, ఒకరి సార్వభౌమాధికారాన్ని భౌగోళిక భద్రతను పరస్పరం గౌరవించాలనీ, ఒకరి ఆంతరంగిక విషయాలలో పరస్పరం జోక్యం కల్గించుకోరాదనీ ఉభయులూ అంగీకరించారు.

నేపాల్ అనుసరించుతున్న శాంతి, తటస్థత్వ, స్వతంత్ర విధానాన్ని చైనా సంపూర్ణంగా గౌరవిస్తుందని చైనా పునరుద్ఘాటించింది చిన్నా, పెద్దా అన్ని దేశాలూ ఒకరినొకరు సమానంగా చూచుకోవాలనీ, ఎప్పుడూ పెద్ద రాజ్యాలు ప్రదర్శించే దురహంకార ధోరణి నేపాల్ పట్ల చైనాకు ఎన్నడూ లేదని చైనా ఉద్ఘాటించింది.

నేపాల్ రాజు ఆహ్వానానికి ఎంతో ఆహ్లాదంతో చైనా నేతలు సమ్మతించినట్లు నేడు జారీచేయబడిన నేపాల్-చైనా సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

నేపాల్ రాజు అధికారరీత్యా జరిపిన చైనా పర్యటన సందర్భంలో ఈ ప్రకటన చేశారు ఉభయదేశాల పరిపాలనా సమస్యలకు సంబంధించిన అన్ని సమస్యలూ ఉభయులకూ సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు ఈ ప్రకటనలో తెలియజేశారు.

పరస్పర ఆర్థిక సహకారం చేసుకోడానికి, ముఖ్యంగా పరిశ్రమలు, రోడ్ల నిర్మాణం, రవాణా, కమ్యూనికేషన్ల నిర్మాణానికి పరస్పరం సహకరించుకోడానికి ఉభయదేశాలూ సమ్మతించాయి బరాసలో చైనా న్యాయసమ్మతమైన హక్కులను నేపాల్ పొందగలదని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ శాంతిని రక్షించడం ప్రపంచప్రజలందరి అత్యవసర కర్తవ్యంగా ఉభయదేశాలూ అంగీకరించాయి. ఇందుకోసం బలగతత్వాన్ని నిర్మూలించాలనీ, యుద్ధాలను దూరీకరణను వ్యతిరేకించాలనీ, ఒకరి సార్వభౌమాధికారాన్ని భౌగోళిక భద్రతను పరస్పరం గౌరవించాలనీ, ఒకరి ఆంతరంగిక విషయాలలో పరస్పరం జోక్యం కల్గించుకోరాదనీ ఉభయులూ అంగీకరించారు.

నేపాల్ అనుసరించుతున్న శాంతి, తటస్థత్వ, స్వతంత్ర విధానాన్ని చైనా సంపూర్ణంగా గౌరవిస్తుందని చైనా పునరుద్ఘాటించింది చిన్నా, పెద్దా అన్ని దేశాలూ ఒకరినొకరు సమానంగా చూచుకోవాలనీ, ఎప్పుడూ పెద్ద రాజ్యాలు ప్రదర్శించే దురహంకార ధోరణి నేపాల్ పట్ల చైనాకు ఎన్నడూ లేదని చైనా ఉద్ఘాటించింది.

చైనా-నేపాలు మైత్రి

లీషావ్‌చీ, మహేంద్ర ప్రసంగాలు

పెకింగ్, అక్టోబరు 15

నేపాలురాజు మహేంద్ర, చైనా అధ్యక్షుడు లీ-షావ్-చీ చైనా నేపాలు మైత్రి ప్రాధాన్యతనుగూర్చి నేడిక్కడ విందులో పొడుకుచెప్పారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. మహేంద్ర రాజు చైనాసందర్శన ముగిసిన సందర్భంలో ఈ విందు జరిగింది.

ఉభయదేశాల మధ్యగల మైత్రీ సంబంధాల సుదీర్ఘ చరిత్రను అధ్యక్షుడు లీ-షావ్-చీ తన ప్రసంగంలో వివరించారు. చైనా, నేపాలు శాంతి స్నేహాల ఒడంబడికపై సంతకాలు జరిగినఅనంతరం ఉభయదేశాలు చైనా, నేపాలు సరిహద్దు సంధిపైన, ప్రధానమైన ఒక రోడ్డును నిర్మించే ఒప్పందంపైన సంతకాలు చేశాయని ఆయన చెప్పారు.

తనను, ప్రధాని చౌ-ఎన్-లైని నేపాలురాజు నేపాలును సందర్శించమని ఆహ్వానించారని, ఆహ్వానాన్ని తాము సంతోషంతోను, హృదయపూర్వకమైన కృతజ్ఞతతోను అంగీకరించామని లీ-షావ్-చీ అన్నారు.

నేపాలుకు సహాయం అందచేస్తున్నందుకు, సుహృద్భావ, సహకారాలను కలిగిఉన్నందుకు ప్రజాచైనాకు మహేంద్రరాజు కృతజ్ఞత తెలియజేశారు. చైనా విద్యాలయాలలో నేపాలు విద్యార్థులు శిక్షణ పొందడానికి అవకాశాలు కలిపించినందుకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు

చైనా, నేపాల్ మైత్రిని ఆకాంక్షిస్తూ 'టోస్టులు' ఇవ్వబడ్డాయి.

సోవియట్ పార్టీ మహాసభ:

దేశం నలుమూలల నుండి మాస్కోకు 4500 ప్రతినిధులరాక

సుమారు 90 విదేశీ ప్రతినిధివర్గాలతో సహా

మాస్కో, అక్టోబరు 15

మంగళవారం ఉదయం అక్కడ ప్రారంభం కానున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభ సందర్భంగా సోవియట్ యూనియన్ నలుమూలలనుండీ 4,500 మందికిపైగా పార్టీ ప్రతినిధులూ, విదేశ కమ్యూనిస్టుపార్టీలకు చెందిన 90 మంది ప్రతినిధివర్గాలూ నేడు మాస్కోకు చేరుకుంటున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రఖ్యాత క్రెమ్లిన్ భవనంలో జరుగనున్నది

క్రెమ్లిన్ ప్రాంగణంలోనే ఇందుకై అత్యంత ఆధునిక పద్ధతులన్నీ సరికొత్తగా నిర్మితమైనది. మహాసభ ప్రారంభానికి తుది సన్నాహాలు జరుగుతున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ నూతన కార్యక్రమాన్ని చర్చించి ఆమోదించనున్న ఈ మహాసభ, "మానవాళి చరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించనున్నదని ఒక సోవియట్ పత్రిక అభివర్ణించింది "ఇది కమ్యూనిజం కర్తారంభం" అని వ్రాసింది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ దిన పత్రికయైన "ప్రావ్దా" నేడు ఉదయం సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ 22వ మహాసభ "నేటి ప్రపంచం" అన్న పతాక శీర్షికపెట్టింది.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రధాని క్రుశ్చేవ్ పార్టీ కేంద్రకమిటీ కార్యకలాపాలను సూచించిన ముఖ్యమైన నివేదికను మహాసభ ముందుంచ నున్నారు ఈ నివేదికలో ఎక్కువభాగం నేటి అంతర్జాతీయ వ్యవహారాలపై సమీక్ష వుంటుందనుకుంటున్నారు. మహాసభ 10 రోజులపాటు వుంటుందని భావిస్తున్నారు. క్రుశ్చేవ్ బుధవారంనాటి సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ నూతన ముసాయిదా కార్యక్రమాన్ని చర్చకు పెట్టనున్నారు.

పార్టీ నూతన ముసాయిదాలను మహాసభకు ప్రథమ ఉపప్రధాని పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శియైన కోజ్లోవ్ సమర్పిస్తారు.

మాస్కోకు చైనా కమ్యూనిస్టు ప్రతినిధి వర్గం పయనం

చౌ నాయకత్వాన

హాంకాంగ్, అక్టోబరు 15

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో పాల్గొనేందుకు చైనా కమ్యూనిస్టుపార్టీ పోర్ట్ ప్రతినిధివర్గం ఈనెల ఉదయం పెకింగ్ నుండి విమానంలో మాస్కో బయల్దేరిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది

చైనా ప్రధాని చౌఎన్‌లై ఈ పోర్ట్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. పెకింగ్ మేయరూ, పొలిట్ బ్యూరో సభ్యుడూ అయిన పెంగ్‌చెన్, పొలిట్ బ్యూరో కాండిడేట్ సభ్యుడు కాంగ్‌షెంగ్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లిహ్సీయాన్, టావోచు ఈ ప్రతినిధివర్గంలోని తక్కిన సభ్యులు

పంజాబ్‌లోని బందిపోటు దొంగలకు సహాయపడేస్తున్న ఒక చిన్న ఆయుధాల కర్మాగారాన్ని పోలీసులు పట్టుకున్నారు

తృతీయప్రణాళికలో విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబరు 15

అయిదువేల జనాభాను మించిన ప్రతి గ్రామానికి తృతీయ ప్రణాళిక పూర్తి అయేసరికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

2 వేలు, 5 వేల జనాభా మధ్యనున్న గ్రామాలలో 10 వేల గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి అందుతుంది

తృతీయ ప్రణాళికలో గ్రామాల విద్యుద్దీకరణకోసం రు 105 కోట్లు ఖర్చు పెడుతున్నారు

ద్వితీయ ప్రణాళికాలంలో మొత్తం 17 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అయింది అంటే అనుకున్నదానికంటే దాదాపు 2 వేల గ్రామాలకు పైగా అందింది తృతీయ ప్రణాళిక క్రింద 20 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని అంచనా.

శత్రువుకు తలఒగ్గని మహానగరం

లెనిన్‌గ్రాడ్‌కు భారత రచయితల జేజేలు

మాస్కో, అక్టోబరు 14

భారత రచయితల ప్రతినిధివర్గం ప్రస్తుతం సోవియట్‌లో పర్యటిస్తూంది పార్లమెంటు సభ్యుడు శ్రీరామధీరసింగ్ దినకర్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు

వారు నేడు మాస్కోనుండి లెనిన్‌గ్రాడ్ వెళ్ళారు

లెనిన్‌గ్రాడ్‌లో "టాస్" విలేకరితో మాట్లాడుతూ, లెనిన్‌గ్రాడ్ నగరాన్ని చూచి తాము, తన మిత్రులూ ఉద్వేగం పొందామన్నారు.

"యుద్ధంలో శత్రువులకు తలఒగ్గని మహానగరమిది" అని అన్నారు.

ఐరాస తాత్కాలిక కార్యదర్శిగా బర్మా ప్రతినిధి యూ తాంట్

నియామకానికి రష్యా, అమెరికాల అంగీకారం; ఉపకార్యదర్శుల విషయమై చర్చలు సాగుతున్నవని అమెరికా ప్రతినిధి వెల్లడి

న్యూయార్క్, అక్టోబరు 15

బరాసలోని బర్మాప్రతినిధి యూతాంట్ ఐరాస తాత్కాలిక ప్రధానకార్యదర్శిగా నియమింపబడడానికి సోవియట్ యూనియన్, అమెరికాలు అంగీకరించాయని ఐరాసలోని అమెరికా ముఖ్య ప్రతినిధి అడ్లయ్ స్టీవెన్‌సన్ నేడొక టెలివిజన్ ప్రసార కార్యక్రమంలో వెల్లడించారు.

ప్రధానకార్యదర్శికి ఎంతమంది ఉపకార్యదర్శులు ఉండాలీ, ప్రపంచంలోని ఏయే ప్రాంతాలకువారు చెందినవారై ఉండాలీఅనేవిషయంలోఅగ్రరాజ్యాలు రెండూ ప్రస్తుతం సమస్యమై ఉన్నాయని ఆయన అన్నారు.

ఆయనింకా ఇలాఅన్నారు "రష్యావారితో వీలైనంత త్వరగా సర్దుబాట్లు చేసుకోవాలని అమెరికా కోరుకున్నది కానిరాసా సెక్రటేరియట్ సమగ్రతకు భంగం ఏర్పడే దశ వచ్చిన పక్షం అమెరికా ఈ సమస్యను ఐరాస సర్వసభ్య సమావేశం ముందుకు తీసుకు వెళుతుంది

ప్రధాన కార్యదర్శి అంటే ఆచరణలో త్రిసభ్య సంఘం కావాలనీ, వారుపరస్పర అంగీకారంతో పనిచేయాలనీ సోవియట్ యూనియన్ ఇదివరకు ప్రతిపాదన చేసింది. మనస్సుకి వీటో అధికారాలుండడమే ఈ ప్రతిపాదన అర్థం.

ప్రధాన కార్యదర్శికి కార్యవర్గం (కాబినెట్టు) ఉండాలనే విషయాన్ని అంగీకరించడంలోనే అమెరికా చాలా ఉదారంగా ప్రవర్తించింది". అని స్టీవెన్‌సన్ అన్నారు.

యూతాంట్‌ను తాత్కాలికప్రధాన కార్యదర్శిగా అంగీకరించడంలో భేదాభిప్రాయాలు సమసి పోలేదనీ, పశ్చిమయూరప్‌కుఉపకార్యదర్శిపదవి ఇచ్చిన పక్షంలో తూర్పు యూరప్‌కు కూడా ఒకటి ఇవ్వాలని సోవియట్ యూనియన్ కోరుకున్నదనీ, దీనిపై కూడా అంగీకారం కుదరవలసి వున్నదనీ కొంతమంది పరిశీలకులు అన్నారు కాని వచ్చేవారంలోపూర్తిఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి స్టీవెన్‌సన్ సోవియట్ ప్రతినిధి జోరిన్ తమ ప్రయత్నాలను ద్విగుణీకృతం చేస్తారని వారు భావించారు.

యూతాంట్ జీవితసంగ్రహం

యూతాంట్ బర్మా ప్రధాని యూనూకు చిరకాలంగా సన్నిహిత సహచరుడు. గట్టిసమస్యలకల వ్యక్తి. వయస్సు 52 ఏళ్ళు బౌద్ధతుర్యం, కడచాలకి ఉన్నవాడు.

సహచరులు, అధికారులు, పాత్రికేయులు ఆయనను ఎంతో ప్రేమిస్తారు. "నగరాలు, జాతి కథలు", "నానాజాతి సమితి", "నూతన విద్య" "పౌరశాలలో ప్రజాస్వామ్యం" అనే గ్రంథాలను ఆయన రచించారు. బర్మాలోని పాంటునప్ హైస్కూలులో ఆయన చదువుకొన్నారు. ఆ స్కూలులోనే మొదట ఉపాధ్యాయుడుగా తరువాత ప్రధానోపాధ్యాయుడుగా పనిచేశారు. రెండవ ప్రపంచయుద్ధం తరువాత రాజకీయాలలో ప్రవేశించి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజా స్వాతంత్ర్య లీగ్‌కు ప్రచార పత్రికగా పనిచేశారు 1947 లో ఆయన బర్మా ప్రభుత్వ ప్రెస్ డైరెక్టరు అయ్యారు.

పంజాబీ భాషా ప్రాంతంలో అన్ని సీట్లకు అకాలీల పోటీ

అకాలీదళ కార్యవర్గ నిర్ణయం

అమృతసర్, అక్టోబరు 15

పంజాబు రాష్ట్రంలో పంజాబీ భాష మాట్లాడే ప్రాంతంలోని అన్ని పార్లమెంటు, శాసనసభ స్థానాలకు అకాలీదళం అభ్యర్థులను నిలబెట్టాలని కార్యవర్గం నిర్ణయించింది.

అకాలీదళం ఎన్నికల ప్రణాళికను తయారుచేయడానికై ఆ పార్టీ కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఉపసంఘం తయారుచేసిన ముసాయిదా ప్రణాళికను పార్టీ కార్యవర్గ సమావేశం చర్చిస్తుంది.

ఈ ఉపసంఘంలో అకాలీదళం సలహాదారు శ్రీ హుకుమ్ సింగ్, సుర్జిత్ సింగ్, (పంజాబు మాజీ హైకోర్టు న్యాయమూర్తి) శ్రీ యస్. గోపాలసింగ్ గారలున్నారు

కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశం మళ్ళీ వాయిదా

హైద్రాబాద్, అక్టోబరు 16

కాంగ్రెస్ ఎన్నికల సంఘం నేడు ఉదయం జరిపిన సమావేశమే తుదిసమావేశమని అనుకున్నారు. కాని రాత్రి పదకొండు సమావేశం పాయింట్రానికి వాయిదా పడింది.

పాయింట్రం జరిగే సమావేశంలో అభ్యర్థుల జాబితా తయారుకాగలదనీ బయట వేచివున్న విలేకరులకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

కాంగ్రెసు ఎన్నికల సంఘం గత ఆగస్టులో సమావేశమయింది. కాని పరిశీలకుల నివేదికలు అందలేదనే సాకుతో సమావేశం వాయిదా పడింది తిరువాంకూర్ మళ్ళీ పెప్సూ బలంలో కొన్ని రోజులు కమిటీ సమావేశాలు జరిగాయి. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య లేవదీసిన ఆక్షేపణల మేరలోనే సమావేశం మళ్ళీ వాయిదా వేశారు.

వాయిదా పడింది.

తొలి వార్తలు

హైద్రాబాద్, అక్టోబరు 16

కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం అభ్యర్థుల తుది జాబితాను తయారుచేయకుండా నేడు కూడా వాయిదా పడింది తిరిగి రేపు ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

ఇంతవరకూ 200 మంది అభ్యర్థుల జాబితా తయారైంది. ఇంకా 67 సీట్లకు అభ్యర్థులను ఎన్నికచేసే విషయమై వివాదం తేలలేదు. ఈనెల సమావేశంలో తుది జాబితా తయారవుతుందని ముందు అనుకున్నారు. అంగీకారం కుదరనందున రేపటికి మళ్ళీ వాయిదా వేశారు.

"మాపట్లు కాంగ్రెస్‌చేపట్టే విధానమే మేమూ వారిపట్లు అవలంబిస్తాము"

కేరళ ముస్లింలీగ్ కౌన్సిల్ హెచ్చరిక

కాలికట్, అక్టోబరు 15

"ముస్లింలీగ్ పట్ల ఏవిధానం కాంగ్రెస్ అవలంబిస్తుందో ఇకముందు ముస్లింలీగ్ కూడ కాంగ్రెస్‌పట్ల అదే విధానం అవలంబిస్తుంది. కాబట్టి కలకాంగ్రెస్ సాయితూ చేస్తున్న ప్రకటనలద్వారా లీగ్ ఈ నిర్ణయానికి రాకతప్పిందికాదు" అని కేరళ ముస్లింలీగ్ కౌన్సిల్ నేడు తీర్మానించింది.

కేరళలో త్రికక్ష కూటమిలో భాగస్వామియైనకాంగ్రెస్, అదేకూటమిలో నున్న తమపార్టీని ఎదుర్కొని పోరాడాలని ప్రకటనలు చేస్తున్నదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానంలో ఇంకా ఇలా వున్నది:

"కాంగ్రెసు అధికారంలోనికి వచ్చినతరువాత అవలంబిస్తున్న వైఖరి రాష్ట్రంలో ప్రజాతంత్ర పక్షాల మైత్రిని దెబ్బతీస్తున్నది మమ్మల్ని పోరాటం సాగిన రోజుల్లో ప్రజలు ఎంతో ఆదరాభిమానాలతో ఈ మైత్రిని నెలకొల్పారు.

"కేరళలోమంత్రివర్గంఏర్పడినప్పటికీ

(మిగతా 6 వ పేజీ 8 వ కాలంలో)





ప్లవనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ అష్టమి రా 9-10
ఉత్తరాషాఢ రా 2-47

విశాలాంధ్ర

మంగళవారం 17-10-1961

ఐరాస అధ్యాన్న పాత్ర

కాంగోలో ఐరాస పాత్ర పరమచండాలంగా తయారైంది

స్వాతంత్ర్య కాంగో సమైక్యం కాకుండా వుండేందుకు బెల్జియన్ సామ్రాజ్యవాదులు ఎన్నో కిరాతక చర్యలకైనా సిద్ధమై కూర్చున్నారు అందుకు ద్రోహి షొంబేను తమ నమ్మినబంటుగా కాటంగాలో ప్రతిష్ఠించి తమ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు పశ్చిమ సామ్రాజ్యవాదులు సిగ్గువిడిచి ఈ కుతంత్రాలన్నింటికి దోహదమిస్తున్నారు ఐరాసలో తమకున్న కీలకస్థానాన్ని, పలుకుబడిని అంతటినీ ఉపయోగించి కాంగో విచ్ఛిన్నానికి పూనుకున్నారు

1961 ఫిబ్రవరిలో భద్రతా సంఘం కాంగోనుండి విదేశీ సేనలను, నిపుణులను వెళ్లగొట్టాలని తీర్మానించింది కాని అదీ అనాటి నుండి యీ నాటివరకూ అమల్లోకి రానేలేదు

అందుకు స్వాతంత్ర్య కాముక కాంగో వీరులు చెసిన ప్రతి ప్రయత్నానికి ఐరాస పనుపున కాంగోలో వున్న అధికారులే అడ్డు తగిలారు లుముంబా బెల్జియన్ కిరాతకుల చే జిక్కి హత్య చేయబడడానికి ఐరాస అధినేతలు ప్రదర్శించిన ద్రోహబుద్ధే కారణం

హమర్‌షెల్డునే విద్రోహశక్తులు పొట్టపెట్టుకున్న తర్వాతనైనా ఐరాస అధికార్ల వైఖరిలో మంచి మార్పుకలగ లేదు పైగా హమర్‌షెల్డు హతుడైన మరోక్షణాన్నుంచి ద్రోహి షొంబే చేతో యుద్ధ విరమణ ప్రసంగాలూ రాయడం మొదలు పెట్టారు అప్పుడు కాంగో కేంద్ర ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా షొంబేతో ఐరాస అధికారులు ఒక ఒడంబడిక చేసుకున్నారు ఈ ఒడంబడికను కాముగురించమని కాంగో ప్రధాన మంత్రి శ్రీ అదౌలా ప్రకటించారు షొంబే విద్రోహశక్తులపై పోరు సల్పికూటంగాను కాంగోలో కలిపి, దేశసమైక్యతను సాధించడానికి తమహక్కును ఏమాత్రం వదలుకోవడంలేదని ప్రకటించారు

ఒకవైపున పలసరాజ్య విధానాన్ని పూర్తిగా తొలగించాలన్న ఉద్యమాలు ప్రబలుతున్న సమయంలో యీ పలస రాజ్యాధిపతులు పలుచోట్ల పిచ్చికుక్కల వలె సంచరిస్తున్నారు

కాంగో ప్రక్కనేవున్న ఉరుండీ ప్రధానమంత్రిని హత్యచేయించడానికికూడా బెల్జియన్ కిరాతకులే కారణమని వార్తలవల్ల విదితమవుతోంది. బిజెర్టాలో ఫ్రెంచి పారాట్రూపిదళాలు తాము ఖైదీలనుగా పట్టుకొన్న ట్యునీషియన్లను అతిఘోరంగా చిత్రహింసలపాల్జేసి, ముక్కలు ముక్కలుగా నరికి చంపినట్లుకూడా అంతర్జాతీయ న్యాయ పరిశీలక సంఘం ఒకటి వెల్లడించింది. బుడతకీచు కిరాతకులు అంగోలాలో జరుపుతున్న రాక్షసకృత్యాలకు అంతు లేకుండానే వుంది

ఈ క్రూరకృత్యాకాండ సంతటినీ అరికట్టి అఫ్రికాలో అన్ని దేశాలూ స్వాతంత్ర్యం పొందేలా చూడటం ప్రపంచ ప్రజలందరి కర్తవ్యం ఐరాస అందుకు బాధ్యత వహించవలసింది పోయి పశ్చిమ సామ్రాజ్యవాద శక్తుల కీలుబొమ్మగా తయారైతే అదీ ఎందుకూ కొరగానిదవుతుంది

ఐరాస నిర్మాణంలో ప్రాథమిక మార్పులు ఎలా అవసరమో అనుక్షణం అనుభవంలోకి వస్తూనే వుంది కాంగో అవిషయాన్ని మరొక సారి స్పష్టంచేస్తోంది లుముంబా ప్రభుత్వాన్ని ప్రక్కకు నెట్టి షొంబేతో రాజీపడటానికి అనాడు ఐరాస అధికార్లు ప్రయత్నించారు. ఈనాడు అదౌలా ప్రభుత్వాన్ని ప్రక్కకు నెట్టి షొంబే ద్రోహికి తద్వారా బెల్జియన్ కిరాతకత్వానికి దోహదమివ్వడానికి ఐరాస అధికార్లు ప్రయత్నించారు. ఈనాడు అదౌలా ప్రభుత్వాన్ని ప్రక్కకు నెట్టి షొంబే తో రాజీపడటానికి ఐరాస అధికార్లు ప్రయత్నిస్తున్నారు

గుంటూరు ఆస్పత్రి ఘటనపై విచారణ

గుంటూరు వైద్య ఉద్యోగులసంఘ అధ్యక్షుడు శ్రీ జె. జోషి ప్రకటన

గుంటూరు, అక్టోబరు 16

గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఈనెల 10 వ తేదీ రాత్రి ఒక శిశువు కుక్కవాతపడి మరణించిన దుస్సంఘటన ఏ పరిస్థితుల్లో జరిగిందో వివరిస్తూ, ప్రభుత్వం వెంటనే దీనిపైనా, మొత్తం ఆస్పత్రి నిర్వహణపైనా సమగ్రమైన విచారణజరిపించి, అందుకు బాధ్యులైనవారిని శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ గుంటూరుశాఖ అధ్యక్షుడు శ్రీ జె జోషి డిమాండ్ చేశారు

శ్రీ జోషీ ఇలా ప్రకటిస్తున్నారు:

"గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఈనెల 10 వ తేదీ తెల్లవారఝామున ఊరకుక్క వాతబడి మరణించిన శిశువు తల్లిదండ్రులపట్ల మా గాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

"ఇటువంటి దురదృష్టకరమైన ఘటనలను అరికట్టడానికి తక్షణమే తగుచర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘోరమైన ఘటనలకు తావులేకుండా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము

"ఈ ఘటనపట్ల పత్రికలు అవలంబించిన వైఖరికి మా కృతజ్ఞత తెలియజేస్తున్నాము. ఈ దుర్ఘటనకు సంబంధించిన వార్తలను, ప్రజలలో ఆగ్రహం రేకెత్తేలా అవి ప్రచురించడం ఎంతో సముచితంగా వుంది ఆసుపత్రి అధికారులు వాస్తవ పరిస్థితులు గమనించి బాధ్యతను అంగీకరించడానికి మొదటగా డ్యూటీపైనున్న ఆసుపత్రి సిబ్బంది ఉన్నతోద్యోగులతో కారణమని సమస్యను దాటవేయడానికి ప్రయత్నించడం అత్యంత శోచనీయం. ఇది ఆత్మవంచనేకాక, ఆసుపత్రి సమస్యలపట్లకిరాతకంగా మరుగుపరచుటవుతుంది. కాబట్టి పై విషాదఘటనకు సంబంధించిన వాస్తవ విషయాలను వెల్లడించడం మా కర్తవ్యమని భావిస్తున్నాము. ఇది తెలిసినవుడే ప్రజలలో మెక్కుడవుంటో గుర్తించి సమస్యకు పరిష్కారమార్గం కనుగొనగలరు

"శ్రీమతి నయూమున్నీసా బేగం 9 వ తేదీ పగలు 11 గంటలకు గుంటూరు జనరల్ ఆసుపత్రిలో మగశిశువును ప్రసవించింది. వాస్తవానికి ఆమె ఫిట్స్‌వచ్చి స్పృహతప్పింది అందువల్ల ఆమెను, అటువంటి సరోజా బాలింతతో పాటు ఎక్లాంప్సియా వార్డులో ఉంచవలసి వచ్చింది వీరిద్దరికీ ప్రతి రెండు గంటల కొకసారి గ్లూకోజ్ ఇంజక్షన్లు ఇవ్వటం మొదలగు ప్రత్యేక చికిత్సా పరిచర్యలు అవసరమయ్యాయి. రాత్రి డ్యూటీలో వున్న సిబ్బంది వీరు "మూడుపంచాన్నలను చూచుకోవలసిన ఒక స్టాఫ్‌నర్సు, ఇద్దరు సహాయక నర్సులు, ఒకవిద్యార్థి నర్సు, ఒక నర్సింగ్ అర్డర్లీ (స్త్రీ), ఒక ఆడతోటి" వీరంతా కలసి వార్డులోని 60 మంది రోగులను కనిపెట్టుకొని వుండడమే గాక, రాత్రి పూట వార్డువరిలో ప్రసవించేశాళ్ళను కూడా చూస్తూ వుండాలి. స్టాఫ్‌నర్సు ఆరోజు రాత్రి 12-30 గంటలకు శ్రీమతి నయూమున్నీసాబేగానికి గ్లూకోజ్ ఇచ్చి, వార్డును తనిఖీచేసి, వెంటనే వార్డులో పనిచూచుకోవడానికి వెళ్ళిపోయింది. ఆ రాత్రి మగ్గురు ప్రసవించారు రాత్రి గం 1 25 కు శ్రీమతి వెంకాయమ్మ, గం. 2-30కు శ్రీమతి మరియమ్మ, తెల్లవారు జామున 3-46 గంటలకు శ్రీమతి సుజాత ప్రసవించారు

ప్రతి వార్డువద్ద స్టాఫ్‌నర్సు, ఇద్దరు సహాయక నర్సులు, తోటి వార్డులోని వుండాలి జాగ్రత్తగా చూచుకోవలసివచ్చింది మరికా విద్యార్థినర్సు ప్రమాదంలోవున్న ఒక రోగినివిషయం చూచుకోవలసి వచ్చిన దని. ఆపరోగికి అక్సిజన్ ఎక్కించడం మొదలగు పనుల్లో వుండిపోయింది. (ఆ రోగి ఆ రాత్రి తెల్లవారుజామున చనిపోయింది) కనిగ్గా ఆ సమయానికి నర్సింగ్ అర్డర్లీకూడ అక్కడలేదు. అత్యవసరమైనపనిమీదఆమెను డ్యూటీ డాక్టరుపద్దకు పంపారు తనపరిస్థితుల్లో ఒకక్కర్క ఎక్లాంప్సియా కదిలాక్కి వచ్చింది తాము ప్రసవించిన శిశువులతోపాటు ఆ కదిలో వున్న యిద్దరు బాలింతలూ స్పృహతప్పి పడి వున్నారు. తోటి ప్రతిభిరాయి కక్కర్క శ్రీమతి నయూమున్నీసాబేగం పక్కలో తడియైనా ఆరని పసికందును నోట కరచుకొని వెళ్ళిపోయింది. వార్డులోని రోగులుగాని, వారికి పరిచర్యలు చేయడానికక్కడేవున్న వారివారుగాని కక్కర్క ఈ రక్తపు ముద్దను నోట కరచుకొని కిందినుండి మేడపైకి వెళ్ళడం చూడలేదు. కక్కర్క మేడపైవుండగా డాక్టరు చూచి కక్కరను తరుముకొనిపోయి పసిపిల్లను తీసుకొనివచ్చారు.

ఈ పరిస్థితుల్లో ఆ రాత్రి డ్యూటీలో వున్న ఆసుపత్రి సిబ్బందిలో ఎవరుకూడ ఈ దుస్సంఘటన జరగకుండా చేయు కలిగివుండేవారని చెప్పలేము ఎందుకంటే సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఎవరిపనుల్లోవారు నిమగ్నమైవున్నారు

ఆసుపత్రి నిర్వహణ

ఈసందర్భంలో ఆసుపత్రి నిర్వహణ విషయమై కొంత ప్రస్తావించవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈ దుర్ఘటనకు శాఖ ఇతర దుర్ఘటనలకూ, తీసికి చాలా సంబంధమున్నది

ఊరకుక్కల్ని ఆసుపత్రి ఆవరణలోకిరాకుండా ఆసుపత్రి అధికారులు తగు చర్యలు తీసుకోలేకపోయారు ఇంతజరిగినతరువాత కర్లు తెరచి పాటిని చంపివేయుటమే చాలదు. రోగులకు పరిచర్యలు చేయుటానికి వచ్చినవారిని సన్నిహితులను ఆస్పత్రి ఐసుటికి తిరిమివేయడానికి ఆసుపత్రిసూపరింటెండెంటుగారు శ్రద్ధతో సహకరించారు కక్కల విషయంలో తీసుకొని వున్నట్లయితే ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు వాస్తవంలో రోగులపట్ల వుండవలసిన అనుమతిస్తూ డాక్టర్లు ఆయా రోగుల బంధువులకిచ్చిన పాస్తులను సూపరింటెండెంటు స్వయంగా చించివారవేసి, వారినిబయటికి పంపించివేసిన ఘటనలు అనేకమున్నాయి.

ఆసుపత్రిలోని సిబ్బందిలోరతనుతీర్చి వార్డునంతటిని అనిమేషం తనిఖీచేయు కలిగినంత సిబ్బందిని నియమించేందుకు వీలుండే చర్యలు తీసుకొని వుండకపోవడం ఇప్పటికీ ఒకే సిబ్బందిబటు కాన్పు గదినీ, ఇటు వార్డుపనిమాయతో దానికై అటూ ఆటూ తిరగవలసి వస్తున్నది అలాగాక, కాన్పుగదినుండి ప్రత్యేక సిబ్బందిని నియమించవలసి వుంది. కాన్పులవార్డుపద్ద ఒక కాపలావారును కూడా నియమించవలసి వుంది.

ఈ విషాద సంఘటనపైన, ఆసుపత్రి నిర్వహణపైన ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలనీ, సమస్యను ప్రక్కదారులను పట్టించడానికో శేక ఎవరిపైనో చర్యతీసుకోవడానికో ప్రయత్నించకుండా జరిపించాలనీ నర్సు యించి ఈ దుర్ఘటనకు కారకులైన వారిని శిక్షించాలనీ డిమాండ్ చేస్తున్నాను."

ప్రభుత్వం ఒప్పందాన్ని అమలు జరపడం లేదట

అకాలీ కార్యవర్గ నిరసన తీర్మానం

అమృత్‌సర్, అక్టోబరు 15

కేంద్ర ప్రభుత్వానికీ, అకాలీదళ్ నాయకులకూ జరిగిన ఒప్పందంలోని మరకులను ప్రభుత్వం అమలుజరపడం లేదని అకాలీదళ్ కార్యవర్గం నేడొక తీర్మానంలో నిరసించింది. ఈ కార్యవర్గం ఈ నేత మూడుగంటలసేపు జనాంతిక సమావేశం జరిపింది.

ముఖ్యంగా, మాస్టర్ తారాసింగ్ ఉపవాస దీక్షా సందర్భంలో అరెస్టయిన అకాలీలపై కేసులను ఎత్తివేయడానికి సంబంధించిన మరకును అమలుజరపడం లేదని ఖండించింది ఒప్పందం మరకులన్నిటినీ ప్రభుత్వం అమలు జరపాలని డిమాండ్ చేసింది

మాస్టర్ తారాసింగూ, సంత్ ఫతే సింగూ అనారోగ్య కారణంగా ఈ సమావేశానికి రాలేదు.

1959 లోత్రవ్వకాల వల్ల లభించిన ఖనిజసంపద

న్యూఢిల్లీ, అక్టోబరు 15

1959 భారతప్రభుత్వ గనులశాఖ సాగించిన త్రవ్వకాల ఫలితంగా బీహార్ రాష్ట్రంలోని ఆల్బురాలో 84 లక్షల 120 కోట్ల మెట్రిక్ టన్నులబొగ్గు, 84 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల మాంగనీసు, కిటిబూరూలో 11 కోట్ల 40 లక్షల టన్నుల ముడియినము, భళిరిందిన ఆజ్మీర్‌లో 89 కోట్ల మెట్రిక్ టన్నుల వైరైట్స్ ఖనిజ నిల్వలున్నట్లుకూడా అంచనా అలాగే రాజస్థాన్‌లోని ఖేత్రీలో 3 కోట్ల 88 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల రాగి దొరుకుతుందని అంచనా వేయబడింది

నేపాల్‌లో "నయాసందేశ్"పై నిషేధాజ్ఞ

కాఠ్‌మండూ, అక్టోబరు 16

"నయాసందేశ్" అనే స్థానిక వార పత్రికను ఆరునెలల వరకు ప్రచురించరాదని కాఠ్‌మండూ మేజిస్ట్రేట్ నిన్న ఉత్తరువు వేశారు ఈ ఉత్తరువు ఎందుకిచ్చినదీ తెలియదు.

సింహళంలో టాగూరు జయంతి ఉత్సవం

కొలంబో, అక్టోబరు 16

టాగూరు శతజయంతి ఉత్సవాల కమిటీవారు సింహళంలో కవిరాణి వివిధ ప్రదర్శనలు ఏర్పరచారు శాంతి నికేతనంలో చదువుకొన్న పాతవిద్యార్థులు సంగీత, వృత్యాప్రదర్శన విచ్చారు ఇందులో గవర్నర్ గుణతిలకే ప్రధాన అతిథిగా వ్యవహరించారు.

'ఆస్పత్రుల, స్టీల్ సామానుల ఉత్పత్తికి కొత్త పరిశ్రమలను ప్రస్తుతానికి ఆపివేయాలి'

విదేశమారకం కొరత దృష్ట్యా ప్రదేశ్ పరిశ్రమలశాఖ డైరెక్టర్ ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, అక్టోబరు 14

విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల, ఈ మధ్యనే అత్యధిక ప్రాధాన్యతగల రంగాలకు ఉపయోగించు కోవలసిన అవసరం వున్నందున, ఆస్పత్రి వార్డులకు, స్టీల్ సామానులను లఘుపరిశ్రమ స్థాయిలో ఉత్పత్తి చేసేందుకు ఏ కొత్త పరిశ్రమనూ ప్రోత్సహించరాదని నిర్ణయించబడిందని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల వాణిజ్య శాఖ డైరెక్టర్ ప్రకటించారు. అలాగే ఇత్తడి, రాగి సామానుల ఉత్పత్తికై కొత్త పరిశ్రమలను ప్రోత్సహించరాదని కూడా నిర్ణయించబడింది అందువల్ల ఈ పరిశ్రమలను స్థాపిద్దామని ఉద్దేశపడుతున్న వ్యాపారులు పై పరిశ్రమల నిర్మాణానికి పూనుకోవలదనీ, వారికి అవసరమైన ముడిసరుకు లభ్యంకాదనీ డైరెక్టర్ చెప్పారు. అటువంటి చర్యలు తీసుకోబోయేముందు వ్యాపారులు పరిశ్రమల శాఖ డైరెక్టరును సంప్రతించాల్సి వుంటుంది.

పి. డబ్ల్యూ. డి. కార్మికుల పెర్గీకరణ

విజయవాడ, అక్టోబరు 18

ఆంధ్ర పి డబ్ల్యు డి కర్మికుల యూనియన్ నీతానగరంబ్రాంచి కార్యవర్గ సమావేశం నిన్న ఉపాధ్యక్షులు శ్రీ ఏ కనకరామకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ బూరాడ సీతారామయ్యగారు గత రెండుమూసాల కార్యక్రమాలు సమీక్షించారు.

కర్మచారులు కార్మికుల వర్గీకరణను త్వరగా పూర్తిచేసి క్రొత్త పోస్టులకు ప్రమోటు చేయాలనీ, 1948 నుండి పనిచేయువారికి క్రొత్తజీతాల క్రమబద్ధీకరణం యింక్రిమెంటులు వెంటనే యివ్వాలనీ, కర్మచారుల్లో పనివారలకు 1-8-59 నుండి క్రొత్తజీతాలు అమలుజరపాలనీ, యస్. యం ఆర్ పనివారలకు 175. వ పై చెల్లించాలనీ, దుస్తులు సక్రమపద్ధతిలోసప్లయుచేయాలనీ, వాచ్‌మెన్‌లకు దుస్తులు ఇవ్వాలనీ, వారందరికి క్రొత్త జీతాలు అమలు జరపాలనీ, తీర్మానాలు చేశారు స్టాఫ్ క్యాంటీన్‌ను మూతపడేటట్లు చేసినందుకు క్యాంటీన్ నిర్వాహకుల, అధికారుల చర్యలను నిరసిస్తూ, యిప్పటికైనా క్యాంటీన్‌ను సక్రమమైన పద్ధతులలో నడిపించుటకు పూనుకోవాలనీ కోరారు

జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపాధ్యాయ అలీఘర్ కిల్లోలాలపై నిష్పక్షిక న్యాయవిచారణ జరగాలని కోరారు.

ఆంధ్రదేశవార్తలు

మూలిగేనక్కపై తాటిపండు; రిబేటు పైరిజర్వుబ్యాంకు కన్ను

"దినదిన ప్రవర్ధమాన" మౌతున్న నిరుద్యోగసమస్య అత్యంత ప్రముఖమైందని భారత ప్రభుత్వం మాత్రప్రాయంగా గుర్తించింది. ఈ సమస్య పరిష్కారానికి కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం అవసరమనికూడా అంగీకరించింది అయితే ఆచరణ విషయానికి తనమాటకు తానే విలువ నివ్వకుండా ఎలాప్రవర్తిస్తుందో చేనేత సహకార సంఘాల విషయంలో ఇటీవల జరిగిన ఉదంతమొకటి చాటి చెబుతున్నది

చేనేత సొసైటీల అభివృద్ధికై పెట్టుబడి అప్పుగా మిల్లు వస్త్రాల నుండి వసూలు చేసిన సెస్సునిధినుండి ఇవ్వాలని ప్రభుత్వ విధానం అప్పలిచ్చే పద్ధతిలో ఇటీవల కొన్ని మార్పులు జరిగాయి. పెట్టుబడి అప్పును ఏడాదిలోగానో, రెండేళ్లతోనో సహకార సంఘాలు తిరిగి చెల్లించలేనప్పుడు ఆంక్షలు కొనడంలోనో, తయారైన వస్త్రాలు, తదితర రూపాల్లోనో పెట్టుబడి నివ్వవుండిపోవడం మామూలుగా జరుగుతున్న పని. అలాంటప్పుడు ఏయేటి కాయేడు అప్పు చెల్లించాలనే నిబంధన ఇప్పుడు రిజర్వుబ్యాంకు తెచ్చిపెట్టేదనికి చేనేత సొసైటీలపని మరీ అగచాట్లుగా తయారైంది

ఈ నిబంధన చేనేత కార్మికుల ప్రయోజనాలను గమనించేదిగా లేదనీ, ఇది చేనేత సొసైటీల పరిస్థితిని అర్థం చేసుకోకుండా చేసిన నిర్లక్ష్యమనీ చేనేత కార్మిక సంఘాలు మండిపడటి నుండీ వ్యక్తంచేస్తూనే ఉన్నాయి అంతేకాదు, దేశంలో ఒక్క చేనేత సహకార సంఘాలేగా అనేక ఇతర సహకార సంఘాలున్నాయి అందులో వ్యవసాయ సహకారసంఘాలు, పారిశ్రామిక సహకార సంఘాలు కొన్ని వీటన్నిటికీ ఏడాది లోగానే తీర్చుకోవాలనే అంక్షలేదు మరిఅలాంటప్పుడు చేనేత సంఘాలకు ఎందుకీ విపత్తు!

అప్పులిచ్చేవిషయంలో రిజర్వుబ్యాంకు అవలంబించుకున్న పద్ధతే అశాస్త్రీయంగా ఉంటే దాన్ని సవరణలు చేస్తున్న ధోరణి పరిఘోరంగావుంది సహకార సంఘాల పరుగంతా క్రమైపోయింతర్వాత ప్రత్యుపాయాలకు పరిపోయి, చేతిలో పనిగడా తని సంఘాలకిచ్చేవలసిన రిబేటును మినహాయించడానికి రిజర్వుబ్యాంకు సిద్ధపడింది ఇదే కాబోలు ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో పుచ్చుకోవడమంటే!

ప్రభుత్వమిచ్చే రిబేటు మేరకు వస్త్రాలను సహకార సంఘాలు మాంచే వినియయదార్లకు తగ్గించి అమ్ముతాయి. ఇదంతా ఏడాదిపొడుగునా తెల్కిట్టి ప్రభుత్వానికి పంపితే మధ్యలో అనేక కండాలుగడిస్తే, అప్పుడు రిబేటు మొత్తం సంఘాలకు వస్తుంది. మాంచే సంఘాలు ఇచ్చిన రిబేటును సంబర్చకాంతాన మంజూరు చేయకుండా తమ పాతబాకీకింద జరగట్టు కుంటానన్నే ధోరణి, అసలే ఆర్థికంగా చితికిపోయిన చేనేత కార్మికులపట్ల ఎంతమాత్రం తగదు ఇనిమ్చుమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లే అవుతుంది.

ఇలాంటి ఉదంతమొకటి ఈమధ్య బయటపడింది గుంటూరు జిల్లా సహకార సంఘాలకు మంజూరైన ఇనుమూరు రెండులక్షల రూపాయల రిబేటును తమ అప్పుకింద జరగట్టుకొంటామని రిజర్వు బ్యాంకు ఆదేశ మొకటి పంపింది ఈ వార్త ఆ సంఘాలకు మూలిగేనక్కపై తాటి కాయ పడ్డంత పనైంది.

గత మూడు సంవత్సరాలుగా అప్పులు చెల్లించడాన్ని వాయిదా వేయడానికి రిజర్వుబ్యాంకు అంగీకరించి ఉండొచ్చుగాక అసలు ఏడాదికే అప్పు తిరిగి చెల్లించాలనే అసమంజస విధానాన్ని వేబట్టి "మాకు మేము వాయిదా వేశాం గదా" అని సమర్థించుకోబోతే రెండు తప్పులు కలిస్తే ఒక మంచి అవుతుందా?

ఈ రకంగా అప్పుకింద రిబేటును జరగట్టుకొనే చెడు సంప్రదాయాన్ని రిజర్వుబ్యాంకు ఇంకా అనేక సంఘాల మీద కూడ ప్రయోగించే ప్రమాదమున్నది దీన్ని మొగ్గలోనే తుంచివేయకపోతే మాను అయింతర్వాత అసలు అలవి కాదు.

అందువల్ల ఏయేటికాయేడు అప్పు తీర్చుకోవాలనే పద్ధతికి వెంటనే స్వస్తి చెప్పాలి

ఏయేటికాయేడు చెల్లించాలని ఆంక్ష విధించినందువల్ల సహకార సంఘాలు, మరి కాస్త జాగ్రత్తగా వ్యవహరించి, మరింత ప్రయోజనకరంగా తయారవడానికి వీలున్నదని ప్రభుత్వం వాదించవచ్చు. కాని, ప్రస్తుతపద్ధతి అందుకు తోడ్పడకపోగా తద్వ్యతిరేకమైన ఫలితాలకు దారితీస్తున్నది. ఆ మాటకొస్తే చేనేత సహకారరంగాల్లో బోలెడంత కర్చు, అవినీతి పేరుకుపోయాయనే విషయం కూడ వాస్తవమే చేనేతకార్మికులకు వీటివల్ల జరగవలసినంత ప్రయోజనం జరగడం లేనిమాటకూడా నిజమే అందుకు ఆ సంఘాలు కొంతమంది పాలకవర్గ పార్టీ నాయకుల చేతుల్లో బందీలుగా తయారు కావడానికి ప్రభుత్వం అవకాశమివ్వడమే ప్రధానకారణం ఏమైనా ఈ సెప్టెంబరు సంఘాల ఉనికికే ఎసరుపెట్టే చర్యలకు ప్రభుత్వం దిగకూడదు. ఇలాంటి చర్యలను తిప్పికొట్టేందుకు చేనేత సంఘాలు ఆందోళన చేయడంకూడా అవసరం.

* * *

ప్రాంతపు చేయాలంటూ ప్రజలకు ప్రభుత్వం "సమతి శతకం" ఒప్పచెబుతుంది తాను ప్రారంభించిన పొదుపు ఉద్యమాన్ని జయప్రదం చేయమంటుంది పొదుపు ఉద్యమం ప్రచారానికి తగలేస్తున్నది బోలెడంతడబ్బు

ప్రభుత్వం పొదుపు చేసేందుకు, దుబారా ఖర్చులు తగ్గించుకోవడానికి అనేక మార్గాలంన్నాయి అందులో సెలకు వేలకు వేలు తగలేసిపనిలేకుండానే ఉద్యోగులను, పరిశ్రమల్లో అయితే సాంకేతిక నిపుణులను నియమించుకొనకుండా ఉండటం ఒక మార్గం ఇందుకు భిన్నంగా వున్నది భారత ప్రభుత్వ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న జాతీయ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ప్రవర్తన.

ఢిల్లీలోని ఈ సంస్థ ప్రధాన కార్యాలయంవద్ద ప్లానింగ్ డివిజన్ అంటూ ఒకదాన్నేర్పరచారు. అందులోని సాంకేతికనిపుణులకు నెలకు పదమూడు వందలరూపాయలు ఇంటికు మొత్తం ఖర్చు నెలకు ఇరవై వేల రూపాయలౌతున్నదట. ఇంతా అసలువిషయ మేమిటంటే వీరుచేసే పనిఏమీలేదట

ఈ సంస్థ పూర్తిచేయవలసిన పనులేమిటో ప్రభుత్వమే నిర్ణయించివేయడం గనుక అసలు ప్లానింగు కే అవకాశం లేదట ఈ సంస్థలో నూరి అలాంటప్పుడు నెలకు 20 వేల రూపాయలు నిష్కారణంగా ఖర్చు పెట్టడంటే సామాన్యమైన విషయం కాదు పోనీ ఏడో ఒకవందమందికైనా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించిందా లేదు ఒక్కొక్కరికి నెలకు 13వందలు చెల్లించి ఎలాంటి పనిలేని సంస్థలో నియమించడమంటే ప్రజలడబ్బును ప్రభుత్వం, ప్రభుత్వసంస్థలు ఇంతఅగ్రత్తగా వాడుకుంటున్నామన్న మాట

ఈ దుబారా కొనసాగుతున్నంతకాలం తాను సంస్థలో పనిచేయలేనని, తనను బాధ్యతలనుండి తప్పించవలసిందనీ కార్పొరేషన్ కార్యదర్శి కోరారట. మాజీ అధ్యక్షులొకరు ఈ కారణంవల్లనే రాజీనామాయిచ్చి వెళ్ళిపోయారటకూడా తీన్నిబట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు యిలాంటి విషయాలపైన ప్రభుత్వం కంటు నేదర్యాప్తు ప్రారంభించడం అవసరం

ఏదైనా ఒకగని పరిశీలనను గురించి సంప్రతింపుల కింద ఈ కార్పొరేషన్ విపరీతంగా ఖర్చుపెడుతున్నది సంప్రతింపుల ప్రతిఫలం రూపంలో పట్చిన కేసాల సాంకేతిక నిపుణులూ, కంపెనీలూ విరివిగా డబ్బు గుంజుతున్నాయి.

ఉదాహరణకు ఖేడీపథరం పైఅమెరికాకు చెందిన కంపెనికి సంప్రతింపులకై 85 లక్షల రూపాయలు కార్పొరేషన్ చెల్లించిందంటే ఎంత విడ్డూరం? ఒకపథరం పైకేవలం సంప్రతింపునకుగాను 85 లక్షల రూపాయలా? ఇంత మొత్తాన్ని డిమాండ్ చేసేవారి సలహా తీసుకోకపున్నిసరైనదనుస్థితిఎందుకొచ్చినట్లు? ప్రపంచంలో పశ్చిమ రాజ్యాలు తప్ప తక్కిన సోవియట్ యూనియన్ లాంటిదేశాలేమైనా సాంకేతికనిపుణుల విషయంలోగొడ్డుపోయాయా? "దాసోహం" నే మనస్తత్వంకాకపోతే పశ్చాత్రజ్ఞాల గనులకు సలహాదారుగా కూడ అమెరికా-బ్రిటిషు కంపెనీనే కార్పొరేషన్ ఉంచుకో దలుచుకొన్నదట అసలు మొత్తం గనుల సలహాదారుగానే ఒక పశ్చిమ దేశాల నిపుణుణ్ణి నియమించుకోవాలని కార్పొరేషన్ ఆలోచిస్తున్నదట. అప్పుడు గాని పాపం పండదు గనిపక్కన ప్రతిపాదన విషయానికీ, పెద్ద విషయానికీ తేడాకుమించిన రేట్లు పశ్చిమదేశాలవాడు డిమాండ్ చేస్తుంటే "నీ దేశపప్పు ఇతః పరంబెయిన" నే ఇదేమి పాడు బుద్ధి?

ఉత్పత్తికి ప్రత్యక్షంగా పనికొచ్చే వాటిమీదగాక మరికా అనవసరమైన పనులకు ప్రభుత్వసంస్థ లీవిధంగా ఖర్చు పెడితే అనుకొన్న మేరకు ప్రణాళిక లక్ష్యాలు నెరవేరడం దుర్లభం.

* * *

గతనిదు సంవత్సరాల్లోసోవియట్ యూనియన్‌కు భారతదేశ ఎగుమతులు 14 రెట్లు పెరిగాయంటే దీన్ని బట్టి భారతదేశ వస్తువులు కొనడానికి అనేక మొత్తం సుముఖంగా ఉన్నదోబోధపడుతుంది ప్రపంచ మొత్తం వ్యాపారంలో భారతదేశ వాటా వాస్తవంలో పడిపోతున్న నేటి కాలంలో ఐదేళ్ళలో 14 రెట్లు పెరగడమంటే గుడ్డి సోవియట్ వ్యతిరేకి అయితే తప్ప ఎవరైనా ఆ దేశంతో వ్యాపార సంబంధాలు భారతదేశం ఉద్ధృతం చేయవలసిన అవసరాన్ని తప్పక గుర్తిస్తారు.

ఎగుమతి, దిగుమతుల వ్యాపారంలోటుతో సతమతమౌతున్న భారత ఆర్థికవ్యవస్థకు ఒక పెద్ద నిట్టూర్పుగా తయారుకావడానికి అవకాశం సిద్ధంగా ఉన్నదని దీన్ని బట్టి తేలుతున్నది. ఈ దేశంతో జరిగే వ్యాపారంలో లోటు అనే సమస్యలేదు

ఇక పశ్చిమదేశాల సంగతంటే ఎగుమతిచేసే అధికలాభాలు గుంజుకొనేప్పుడున్న ఆనందం దిగుమతి చేసుకొనేటప్పుడుండదు అందులో ఆ దేశాలతో వ్యాపారంవల్ల 1961 జనవరి - మార్చి నెలలమధ్య 117 కోట్ల రూపాయలు లోటు వచ్చింది. అందులో అమెరికాతో 60 కోట్లు, బ్రిటన్‌తో 18 కోట్లు, యూరపుకు మార్కెట్టు దేశాలతో 37 కోట్ల రూపాయల లోటు సోషలిస్టు దేశాలతో ఆ సమస్య లేకపోగా భారత దేశానికి మిగులుతున్న ఘటనలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు తూర్పు యూరపు దేశాలకు భారత దేశ ఎగుమతులు 1960 లో 49 కోట్ల 26 లక్షల విలువదేనే వైతే, అక్కడనుండి ఆదేశాలలో దేశంకొన్న దిగుమతులు 86 కోట్ల 60 లక్షలరూపాయల విలువ కలవి మాత్రమే

సోవియట్ యూనియన్‌కు ఎగుమతుల మొత్తం విలువలోనేగాక ఎగుమతిచేసే వస్తువులసంఖ్యకూడ మూడునుండి డజనుకు పెరిగింది ఇప్పుడు భారతదేశ ఎగుమతుల్లో తోళ్లు, సుగంధ ద్రవ్యాలు, జనపనార వస్తువులు, ఉన్ని, జీడిపప్పు, గుడ్డు, చర్మములు, ఆముదం, ఉన్నివస్త్రాలు, పాదరక్షలు ఉన్నాయి.

భారతదేశం ఎగుమతిచేసే మేకతోళ

కేరళ మంత్రివర్గం ముసలానికి పదవుల కుమ్ములాటే కారణం

శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ వ్యాఖ్య

తిరువూరు, అక్టోబరు 15

ఇక్కడ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి సమావేశం ముగిసిన అనంతరం కార్యదర్శి శ్రీ ఇ యం యస్ నంబూద్రిపాద్ ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ మంత్రివర్గంలో కాంగ్రెస్‌కు, ప్ర సో పార్టీకి మధ్య వచ్చిన ఘర్షణ పదవులకు సంబంధించినదే గాని ప్రజలకు సంబంధించినది గాదని వ్యాఖ్యానించారు రానున్న ఎన్నికల్లో కుల, మత శక్తుల్ని ఓడించుటకు కమ్యూనిస్టుపార్టీ దృఢనిశ్చయం కలిగివుందని తెలిపారు

కేరళ రాష్ట్రంలో కాంగ్రెసు, ప్ర. సో పార్టీ మంత్రుల మధ్య వచ్చాయని చెబుతున్న తగాదాలను గురించి కమ్యూనిస్టుపార్టీ గాని, ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు గాని ఏమీ పట్టించుకోవడంలేదన్నారు ఇవి ఏదో ఆకస్మాత్తుగా పెంచడంకోసం వచ్చిన తగాదాలు కావనీ, లాభాలు పంచుకోవడంలో వచ్చిన తగాదాలుమాత్రమే అనీ ఆయన అన్నారు.

"మీరు కేరళ రాష్ట్రాన్ని ప్రమాదకరదిక్కుగా దిగజార్చుతున్నారు ఏమయినా మరే దీనిని అరికట్టి తీరాలి"ని శ్రీ నంబూద్రిపాద్ నొక్కి చెప్పాడు

అయితే కొలంబాటు జరిగిన రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సమితి సమావేశం పార్లమెంటు ఎన్నికలను గురించి కొన్ని నిర్ణయాలు చేసిందన్నారు. తిరువూరులో జరిగిన ఈ సమావేశం ఈరోజే ముగిసింది. ఈ ఎన్నికల విషయంలో పార్టీ కార్యక్రమం ఈ నిర్ణయాలను అనుసరించే ఉంటుందని శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు.

పార్లమెంటు ఎన్నికలకు మూడు రకాలుగా అభ్యర్థులను నిలబెట్టడానికి పార్టీ నిర్ణయించిందని అన్నారు. పద్దెనిమిది స్థానాల్లోనూ కొన్నింటిలో పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారు. మరి కొన్ని స్థానాల్లో స్వతంత్రులనుగానీ, ఇతర పార్టీలవారి రహస్య కమ్యూనిస్టు పార్టీతో సహకరించి పని చేయడానికి సిద్ధపడితే వారినిగాని పార్టీ బలపరుస్తుంది. మూడేళ్ల తిరగతి స్థానాలు, కుల మత సంస్థలు పోటీచేసేవి అని ఆయన వివరించారు. ఈ స్థానాల్లో కుల, మత సంస్థలను ఓడించడానికి పార్టీ అన్ని సర్దుబాట్లనూ సిద్ధమని తెలిపారు.

ముస్లింలీగ్, జనసంఘం అభ్యర్థులు పోటీచేసేచోట్ల ముక్కోణపు పోటీలు వల్ల వారు గెలిచే పరిస్థితి కనుక ఉన్నట్లయితే, కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థిని ఉపసంహరించి, కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచేందుకు వెనుకాడదని ఆయన తెలియజేశారు

అయితే, ఇది కాంగ్రెస్‌తో రాజీ పడటం ఏమీ కాదని ఆయన స్పష్టపరిచారు

ముస్లింలీగ్ అభ్యర్థులగానీ, జనసంఘం అభ్యర్థులగానీ ఎవ్వరూ కూడా కేరళనుండి పార్లమెంటుకు ఎన్నికకాకుండా చూడాలని కమ్యూనిస్టు పార్టీ దృఢ నిర్ణయం చేసుకొన్నదని నొక్కి చెప్పారు.

పార్టీ పోటీచేయవలసిన నియోజకవర్గాలను గురించి రాష్ట్రసమితి ఇంకా ఏమీ నిర్ణయించలేదన్నారు. ఎన్నికల ఒప్పందం గురించి ఆర్ యస్ పి తోగానీ, ప్ర సో పార్టీ నుండి చీలిపోయిన వారితోగానీ పార్టీ ఇంకా సంప్రతింపులు జరపలేదని అన్నారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు:

ఎన్నికల రంగంలో కేరళలో కొన్ని చోట్ల కుల, మత శక్తులు పైచేయిలాగా కనబడుతున్నప్పటికీ, అదేసమయంలో ప్రజలలో మంచి జాతీయభావంకూడా ప్రవర్ధమానమవుతూ వుంది. బహుశా ఇది మధ్యప్రదేశ్‌లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ జరిగిన మతకలహాల ఫలితంగానే కావచ్చు

ఈ మతకలహాలలో కొన్ని దిగ్భ్రాంతి కలిగించాయి కేరళ రాష్ట్రంలో ముస్లింలీగ్‌తో కాంగ్రెస్ ఎన్నికల ఒప్పందం తడుచుకున్నందువల్ల కలిగిన ప్రత్యక్ష ఫలితమే ఈ కలహాలని అనడం పూర్తి సత్యం కాకపోవచ్చు అది ఒక కారణం కావచ్చు కుల, మత తత్వం అనేది ఒక జటిలమైన విషయం. అన్నిరంగాలలోనూ దానిని ఓడించడానికి విస్తృతంగా ఎంతో కృషి జరగాలి.

మత జాతీయ విలువలన్నిటికి కుల, మత శక్తుల ప్రాబల్యం పెరుగుతూ ఉంది. ఈ ప్రమాదాన్ని తొలగించడం అనేది, ఈ కుల మత శక్తులను ఓడించడం కోసం ప్రజాతంత్ర శక్తుల ఏకీకరణకానికి సిద్ధంగా ఉన్నామే కాదా అనే దానిపై ఆధారపడి ఉంది. ఇటువంటి విస్తృత ప్రజాతంత్ర సంఘటనను నిర్మించగలిగితే, కుల, మత తత్వం కేరళలో శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోతుందని ఆయన నొక్కి చెప్పారు.

కుల, మత సంస్థలను నిషేధించడం సమస్యకు పరిష్కారమయినా, సమర్థవంతమయిన పరిష్కార మార్గం కాజాలదని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు ఈ సమస్యను రాజకీయ రంగంలో నిర్మాణయుక్తంగానూ, బిగ్గరగానూ ఎదుర్కొనాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంకోసం కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుందన్నారు.

రాష్ట్ర సమస్యలను, ముఖ్యంగా గ్రేడ్ యూనియన్, రైతురంగాలలోని సమస్యలను గురించి రాష్ట్రసమితి చర్చించిందని ఆయన తెలిపారు.

రైతుల నిరంతర పీడనకు గురి అవుతున్నారనీ, పారిశ్రామిక రంగంలో కూడా చాలా ఆందోళన ఉన్నదనీ ఆయన తెలియజేశారు. ఇంకేమాత్రమూ ఆలస్యం లేకుండా ఈ సమస్యలను పరిష్కరించాలని నొక్కి చెప్పారు.

కట్టియూర్ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, అక్కడ ధూమపానం నాయర్ సంఘంలాంటి సంస్థలకు కొలుకివ్వడం ద్వారా కొత్త దళారీలను తయారు చేయడం తప్ప విధానమని ఖండించారు. అధూమపానంపై నిర్బంధపడిన రైతులు, నాయర్ సంఘం ఇచ్చేశిక్షణను పెల్లించడానికీ, తదితర బాధ్యతలను నెరవేర్చడానికీ, సంసిద్ధతను కనబరచారన్నారు. అలాంటప్పుడు, వారిని కాదనీ, వేలాది రైతులకు నష్టదాయకంగానూ కొత్త దళారులను ఏర్పరచవలసిన అవసరం ఏమి వచ్చిందనీ విమర్శించారు

కేరళ రైతు ఉద్యమం లక్ష్యాలు

కేరళలో ప్రస్తుతం సాగుతున్న రైతు ఉద్యమాలు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రారంభించబడినవి కావనీ, రాష్ట్రశాసనసభ ఆమోదించిన భూ సంస్కరణల బిల్లులోని అంశాలు అమలుపరచకుండా చేస్తున్న శక్తులను ఎదుర్కొని పోరాడటమే వీటి లక్ష్యమనీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడు అన్నారు.

కేరళ కర్షక సంఘం ఆధ్వర్యాన జరిగినసభలో ప్రసంగిస్తూ శ్రీనంబూద్రిపాద్ ఇలా అన్నారు

"ఈ భూసంస్కరణల చట్టంక్రింద రైతులకు కొన్ని హక్కులు, సౌకర్యాలు కలగుతున్నవి వీటిని నిలబెట్టుకోవడానికై రైతులు నేడు పోరాటాలు సాగిస్తున్నారు. రైతులకు సంక్రమించిన ఈ హక్కులను హరించాలని నాయర్ సేవాసంఘం మొదలగు అభివృద్ధి నిరోధక శక్తులు ప్రయత్నిస్తున్నవి ఈ శక్తులకు వ్యతిరేకంగానే ప్రస్తుత ఉద్యమంసాగుతున్నది.

తమ కోర్కెలేమో కేరళ కర్షక సంఘం నివేదించుకొన్నదనీ ఈ కోర్కెలు ప్రజాతంత్ర సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన ఆదేశాలు ప్రతిపాదికపై రూపొందించబడినవి వీటిని ప్రభుత్వం నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాపిత ఆందోళన సాగిస్తాము

రాష్ట్రంలోని రైతు సమస్యలను రాజకీయ స్థాయికి అతీతంగా వుంచి పరిశీలించాలి ఇది మానవతకు సంబంధించిన సమస్య. ఆ ప్రాతిపదికపైనే దీన్ని పరిష్కరించాలి."

పదివేలమంది బాలబడిపిల్లలు

అవసరమయితే రాష్ట్ర వ్యాపిత ఉద్యమంలో పాల్గొనడానికి పదివేల మంది బాలబడిపిల్లలను సమీకరించడానికి త్రివాంకూరుజిల్లా కర్షక సంఘం అంతకు ముందు సమావేశమై నిర్ణయించింది. కేరళ భూసంస్కరణల చట్టంలోని అంశాలను వెంటనే అమలుజరపాలనీ, భూమి వ్యవహారాల న్యాయస్థానాలను ఏర్పాటుచేయాలనీ ఈ సభలో తీర్మానించారు.

కేరళ ప్రణాళికా కేటాయింపులు

పెంచాలనే ఆందోళనకు కమ్యూనిస్టుపార్టీ ప్రచారదళం

తిరువూరు, అక్టోబరు 15

తృతీయ ప్రణాళికలో కేరళకు కేటాయించిన మొత్తాలను పెంచాలని ఆందోళన చేయడానికి, ఈవిషయంపై కేరళ ప్రజల దృష్టిని, ప్రభుత్వ దృష్టిని కేంద్రీకరింపచేయడానికి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ త్వరలో ప్రచారదళాన్ని ఏర్పాటుచేయనున్నది.

ఈ విషయం కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ నేడొక పత్రికాగోష్ఠిలో వెల్లడించారు ఈ ప్రచారదళానికి తానే స్వయంగా నాయకత్వం వహిస్తానని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. ప్రచారయాత్ర ఉత్తర మలబార్‌లోని నంజేశ్వరంలో నవంబర్ 5 న ప్రారంభమై 12 న తిరువనంతపురం చేరుకొంటుంది పారిశ్రామిక రంగంలో కేరళకు ప్రత్యేకించిన మొత్తాన్ని పెంచాలని కోరుతూ యాత్రాదళం గవర్నరుకు విజ్ఞప్తిపత్రంసమర్పిస్తుంది యాత్రాదళం మోటారుబళ్ళలో ప్రయాణం చేస్తుంది.

కమ్యూనిజంతో సుదీర్ఘపోరాటం తప్పదట

కన్సర్వేటివ్‌పార్టీ సభలో మాక్మిలన్

బ్రైటన్, అక్టోబరు 14

మరొక తరంవరకూ బహుశా అంతకన్నా ఎక్కువ కాలంకూడా, కమ్యూనిజంతో తీవ్ర సిద్ధాంత సంఘర్షణ వల్చకు రాజ్యాలకు తప్పదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్, దక్షిణ ఇంగ్లండులోని బ్రైటన్‌లో తన కన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశంలో ముగింపు ప్రసంగం గావిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"మనం ప్రశాంతంగానూ, స్థిరంగానూ ఉండాలి. అయితే స్థిరంగా ఉండడం అంటే మంకుపట్టు అని కాదు ఈ కొనసుండి ఆ కొనకు ఊగిసలాట కూడదు. ఇప్పటిలాగే నిబ్బరంగా, ఒకేలాంటి విధానం అనుసరించాలి

"ఒత్తిళ్ళను తగ్గించేందుకు లభించే అవకాశాలనుచేజారనీ జారవిడుచుకూడదు. అయితే ఇదొక మందీర్ఘ దుస్తర పోరాటం అనేది మరచిపోకూడదు.

"ఒక్క తప్పటడుగువేస్తే వల్చకు దేశాలు చాల నష్టపోతాయి

గెలుపు సాధించడానికి దీర్ఘకాలపు పని అవసరం ఏ ఆధ్యాత్మిక శక్తుల నయితే కమ్యూనిజం ఇప్పుడు ప్రేమిస్తూందో, ఆ ఆధ్యాత్మిక శక్తుల దెబ్బకే అది పతనమయే సమయంకోసం వేచి ఉండడం అవసరమవుతుంది"ని ఆయన అన్నారు.

వైద్య విద్యార్థులకు ఏడాది నిర్బంధ సేవ

ప్రభుత్వ పరిశీలనలో ఉన్న పథకం

కోయంబత్తూరు, అక్టోబరు 15

కొత్తగా ఉత్తీర్ణులయినడాక్టర్లు, కనీసం ఒకసంవత్సరం విధిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయాలనే పథకం గురించి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి పి కర్మార్కర్ నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు

అనభవంగల్గిన డాక్టర్ల అజమాయిషీక్రింద వీరు ఈ విధంగా పనిచేయవలసి ఉంటుంది.

డాక్టర్లను నిర్బంధంగా పల్లెటూళ్ళకు వెళ్లి పనిచేయించడం అవసరం కావచ్చునని శ్రీ కె హనుమంతయ్య ఇటీవల వెలిబుచ్చిన అభిప్రాయం గురించి విలేకరులు శ్రీ కర్మార్కర్‌ను ప్రశ్నించగా పై సమాధానం చెప్పారు ఇంకా ఇలా తెలియజేశారు

"వైద్యవిద్యార్థులను అయితే సంవత్సరాలు వైద్య డిగ్రీ కోర్సులయిన వెంటనే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, లేదా గుర్తించబడిన ఒక ఆస్పత్రికిగాని పంపిస్తారు అక్కడ ఈవైద్యవిద్యార్థులుపని నేర్చుకుంటారు. ఒక సంవత్సరం శిక్షణ అయిన తరువాత ఈ విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగంలో ఉండగోరితే వారికుద్యోగం కల్పిస్తారు. ఈ సంవత్సరం పనిని సర్వీసు క్రింద గుర్తిస్తారు

"వైద్య కళాశాలల్లో కోర్సు పూర్తి అయిన తరువాత నిర్బంధంగా ఆస్పత్రులలో పనిచేయవలసిన కాలాన్ని తగ్గించాలనీ, లేదా పూర్తిగారద్దుచేయాలనీ అఖిలభారత మెడికల్ కౌన్సిల్ ఆలోచిస్తూంది. ఈ సూతన ప్రతిపాదనక్రింద ఒక సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో నిర్బంధసేవ, డిగ్రీతీసుకోడానికి ముందు కాని, లేదా మెడికల్ కౌన్సిల్ రిజిస్టరు చేసే ముందు కాని చేయవలసి ఉంటుంది.

"దేశాలు హెచ్చించుటంవలన పల్లెటూళ్ళకు వైద్యసేవకు ఎక్కువమందిని ఆకర్షించ వీలవుతుందని నా అభిప్రాయం. వచ్చే పదిఏళ్ళ కాలంలో, 20 వేలమంది జనాభా వున్న ప్రతి ప్రాంతానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలకొల్పడానికి ప్రభుత్వం అభిప్రాయపడుతూంది. లోగడ 60 వేలమంది ప్రజలకు ఒక కేంద్రం చొప్పున స్థాపించాలని అనుకున్నారు."

అర్హవైద్యుల నియామకం గురించిన పథకాన్ని వివరిస్తూ శ్రీ కర్మార్కర్ ఇలా అన్నారు

వైద్యుల కొరత తీర్చడానికి తల పెట్టిన "అర్హవైద్యుల" పథకం గురించి, పథకం గురించి కొంత గందరగోళం ఉన్నట్లు కనపడుతుంది.

సమీప వైద్యులను కర్తవ్యపరచడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని తలపెట్టింది. వీరు సమర్థత సంపాదించిన కాంపౌండర్లుగా మాత్రమే ఉంటారు. గ్రామాలలో వైద్యం చేస్తూ సామాన్యంగా ఉండే వ్యాధులకు చికిత్స చేస్తారు పాల్గొనివిజిటర్ శిక్షణ తరగతి పరీక్ష కూడా మూడుసంవత్సరాలు శిక్షణ యిస్తారు వీరు మెట్రిక్యులేషన్ చదివితే చాలు అయితే "పాల్గొనివిజిటర్స్ కంటే వీరికి మరికొంత వైద్య విజ్ఞానం, మందులగురించి, ప్రజారోగ్యం శరీరనిర్మాణం తదితరవిషయాల శిక్షణ యిస్తారు.

మాక్మిలన్ విడిది వద్ద అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శనం

బ్రైటన్, అక్టోబరు 15

కన్సర్వేటివ్ పార్టీ వార్షిక మహాసభలో పాల్గొనేందుకు బ్రిటిష్ ప్రధాని బ్రైటన్ వచ్చారు ఆయన బస చేస్తున్న హోటలువద్ద అణ్వస్త్ర వ్యతిరేక ఉద్యమకారులు నిన్న ఒక ప్రదర్శనం జేశారు "భయరహిత భవిష్యత్తును యువజనం కాంక్షిస్తూంది" "అణుబాంబు నిషేధించండి" అనే నినాదాలు రాసిన అట్టలను పట్టుకొని ఈ ప్రదర్శనం జరిపారు.

అణ్వాయుధాలవల్ల అందరికీ ప్రమాదమేగాని ఒక్కరికీ రక్షణ లేదనేది మరొక నినాదం

బలమైన రాకెట్ నిర్మాణానికి అమెరికా యత్నం

బాన్, అక్టోబరు 14

శత్రుదేశ మేదయినా అణ్వాయుధాలనుఅమర్చిన ఉపగ్రహాన్ని గనుక ప్రయోగించినట్లయితే, దానిని ధ్వంసం చేయగల రాకెట్ నొకదానిని నిర్మించడానికి అమెరికా పథకం వేసుకున్నదని పశ్చిమ జర్మనీ 'నీ ఒకసైనిక పత్రిక నేడు ప్రకటించింది. 'రక్షణ సమాచారం' అనే ఈ పత్రిక పశ్చిమ జర్మనీ సైనిక శాఖతో సన్నిహిత సంబంధాలున్నాయని అనుకుంటారు.

రోదసీయానం మొదలయినప్పటిలో సోవియట్ ఇటీవల సాధించిన ఘన విజయాలను చూచిన తరువాతనే అమెరికాప్రభుత్వం ఈ పథకాన్ని తయారు చేసిందట.

టర్కీలో ఎన్నికలు

అంకారా, అక్టోబరు 15

టర్కీ జనరల్ ఎన్నికలలో ఈ వేళ పోలింగు ప్రారంభమయింది. టర్కీ పౌరుల సంఖ్య ఒక కోటీ ముప్పై లక్షలు.

నిరుడు మే మాసంలో అధ్యక్షుడు మెండెరెస్ ప్రభుత్వంపై జనరల్ సెమల్ గుర్సెల్ తిరుగుబాటు జరిపి విజయం సాధించిన తరువాత జరుగుతూన్న తొలి జనరల్ ఎన్నికలు ఇవి.

మునుపటి ప్రధాని మెండెరెస్‌పై విచారణ జరిపి మొన్న మొన్ననే ఉరితీశారు ముసుపటి అధ్యక్షుడయిన సెలాల్ బయార్ ప్రస్తుతం యావజ్జీవ జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

ఎన్నికలు పూర్తయి, ఉభయ సభల్లోనూ మొత్తం అరువందల స్థానాలకు పార్లమెంటు కొత్తగా ఏర్పడిన తరువాత, ప్రస్తుత పాలకసంస్థ అయిన "నేషనల్ యూనియన్ కమిటీ"ని రద్దు చేస్తారు.

గోమతీ నది వరద

లక్నో, అక్టోబరు 15

గోమతి నది వరద ప్రమాదస్థాయిని మించి, నేటి సాయంత్రం అయిదుడుగులు హెచ్చుగావున్నది. నది ఇంకా పొంగుతూంది

వరదల మూలంగా ఇంతవరకూ 30 వేలమంది (ఇందులో గ్రామీణ ప్రాంతాలవారు 20 వేలు) సురక్షిత ప్రాంతాలకు తరలింపబడ్డారని అధికారులు తెలియజేశారు. ఇంతవరకు మొత్తం 132 గ్రామాలకు వరద దెబ్బ తగిలింది. 1,700 పశువులు మారు ప్రాంతాలకు తోలబడ్డాయి లక్నో నగరంలో పాలసప్లయికి అంతరాయం కలిగినప్పటికీ మిగతా అవసరాలన్నీ తీరుతున్నట్లు అధికారులు చెప్పారు ఆహార కొరత గాని, మంచినీటి కొరత గాని లేదు. హార్డోయ్ వద్ద రామగంగ, గోమతీ, గంగలతో సహా మొత్తం 10 నదులు పొంగుతున్నాయి హార్డోయ్ నుండే షాజహాన్‌పూర్ - లక్నోల వరకు వున్న మెయిన్ రోడ్లన్నింటికీ గండ్లు పడ్డాయి. కాన్పూర్ సమీపంలోవున్న రోడ్డుపై మంచెలను కొట్టుకుపోయిన ఫలితంగా గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై కాన్పూర్‌నుండి సాగే రాకపోకలన్నీ పూర్తిగా బంద్ అయిపోయాయి.

గత వారం రోజుల వరద ప్రమాద ఫలితంగా కాన్పూర్ జిల్లాలోఏడుగురు చనిపోయారు 49 పశువులు కొట్టుకుపోయాయి 2½ లక్షల మంది నిరాశ్రయులైనారు

కైరోలో రాధాకృష్ణన్

కైరో, అక్టోబరు 15

హంగరీ, పోలెండు దేశాల కెళ్లుతూ భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు కైరో చేరుకున్నారు. ఆయన కైరోలో కొద్దిసేపు ఆగారు

సిరియా సమస్య విషయంలో అధ్యక్షులు నాజర్ కనబరచిన నిగ్రహం తనను ముగ్ధుణ్ణి చేసిందని విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ రాధాకృష్ణన్ అన్నారు.

"సిరియా సమస్య విషయంలో నాజర్ కనబరచిన ఓర్పూ, విజ్ఞతా, ఐక్య అరబ్బు రిపబ్లిక్, సిరియాల మధ్య తిరిగి సత్సంబంధాల నెలకొల్పడంకు తోడ్పడగలవ"ని ఆయన అన్నారు.

బెల్‌గ్రేడ్‌లో ఇటీవల జరిగిన తటస్థ దేశాల సమావేశంలో నాజర్ ప్రధాన పాత్ర నిర్వహించారని కూడా రాధాకృష్ణన్ అన్నారు.

భారతీయ ప్రజలకు నాజర్ అంటే చాల గౌరవమూ, ఆప్యాయతా ఉన్నవన్నారు.

అస్సాం కొండజాతుల సభ

షిల్లాంగ్, అక్టోబరు 15

అస్సాం కొండజాతి నివాస ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని కోరడానికి అక్టోబరు 24 న రాష్ట్ర వ్యాపిత ప్రదర్శనలు జరపాలని అస్సాం కొండజాతి నాయకుల సభ నిర్ణయించింది.

'విద్యుచ్ఛక్తి కార్మికుల కోర్కెలు నెరవేర్చాలి'

విజయవాడ సభలో కార్మికనాయకుల డిమాండ్

విజయవాడ, అక్టోబరు 15

నేటి ఉదయం విద్యుచ్ఛక్తి కార్మికులు ఇక్కడ ప్రారంభించిన నిరాహారదీక్ష సందర్భంగా సాయంత్రం పవర్ హౌస్ వద్ద శ్రీ డి. వెంకటస్వామిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

విద్యుచ్ఛక్తి కార్మిక సంఘం (విజయవాడ) ఉపాధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వర్లుగారు స్వాగతం చెప్పి, నిరాహారదీక్ష పూనవలసిన అవసరం ఎందుకు వచ్చిందో వివరించారు.

హనుమంతరావు కమిటీ సూచనలను అమలు జరపమని కార్మికులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా లాభం లేకుండా పోందన్నారు.

ప్రావిడెంటు ఫండు చట్టం అమలు జరపటం లేదనీ, ఆంధ్ర రాష్ట్రం మొదలుకొని మొదట ఇరవై వేల మంది విద్యుచ్ఛక్తి కార్మికులుంటే, అయిదు వందల మందికి మాత్రం ప్రావిడెంటు ఫండు చట్టం అమలు జరుపుతున్నారనీ, నీరు 1948 లో నుండీ ఉంటున్నవారే గాని, కొత్తవారికి అమలు జరపటం లేదనీ అన్నారు.

కార్మికుల సమస్యల విషయంలో ప్రభుత్వం అంగీకరించి ఉత్తరువులు పంపినా, స్థానిక అధికారులు అమలు జరపకపోవటం అన్యాయమన్నారు.

జాయింటు మీటింగులో కార్మికుల కోర్కెలు న్యాయమైనవని అంగీకరించి, అమలు జరపవలసి వచ్చినందుకే ఏవో సాకులు చెబుతున్నారనీ, యూనియన్ కార్యకర్తలను కక్షతో, యూనియన్‌ను విచ్ఛిన్నం చేయాలని బెదిరిస్తున్నారనీ, ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని విడిచిపెట్టి, ఖాళీ అయిన ఉద్యోగాల్లో కొత్త వారిని నియమిస్తున్నారనీ, ఇది చాలా అన్యాయమనీ ఖండించారు

గుణదల వర్క్‌షాపు ఫ్యాక్టరీ చట్టంక్రింద వస్తుందనీ, అందువలన అక్కడ ఫ్యాక్టరీ చట్టాన్ని అమలు జరపాలనీ కోరారు.

తర్వాత పట్టణ గ్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూరాడ శేషారావయ్యగారు ప్రసంగిస్తూ, పట్టణంలోని కార్మికవర్గం విద్యుచ్ఛక్తికార్మికుల న్యాయమైనకోర్కెలను బలపరుస్తూందనీ, వారికి అండగా నిలబడుతుందనీ హామీ యిచ్చారు.

ప్రభుత్వం పరిశ్రమల్లో, తాను చేసిన చట్టాల్ని అమలు జరపకుండా, ప్రయివేటు పరిశ్రమల్లో అమలు జరపమనటంలో అర్థంలేదన్నారు ప్రభుత్వం తన చట్టాలను తానే ఉల్లంఘిస్తోందన్నారు

మూడుసంవత్సరాలు వరుసగా పని చేస్తే పర్మనెంటు చేయాలని జి. ఓ వున్నా ఎన్ని సంవత్సరాలు సర్వీసు వున్నా తాత్కాలిక ఉద్యోగులు గానే అట్టిపెట్టి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అందరూ అంగీకరించిన ఒడంబడికలను అమలుజరపటం లేదనీ, పెట్టుబడిదార్ల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం పనిచేస్తోందనీ చెప్పారు

కార్మికు లందరూ ఐక్యంగా నిలబడి తమ న్యాయమైన కోర్కెలకు పోరాడాలనీ, ఇక్కడ జరిగిన జనరల్ ఎన్నికల తరువాతనే రాజకీయ ప్రధాని అయ్యారు.ఆ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన 'ఉ ప్రో సా' జాతీయపార్టీకి తాయన అధ్యక్షుడు.

కరువు పరిస్థితి తీవ్రంగా లేదట

అనంతపురంజిల్లాకు మరో పదిలక్షలుగ్రాంటు చేసినసందర్భంలో అధికారప్రతినిధి వివరణ

హైద్రాబాదు, అక్టోబరు 15

అనంతపురం జిల్లాకు పది లక్షల గ్రాంటు యివ్వాలన్న మంత్రివర్గ నిర్ణయాన్ని వెల్లడిస్తూ అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితులు మరీ అంత తీవ్రంగా లేవనీ, ఆకలిచావులు గానీ, పెద్దఎత్తున వలసలుగానీ జరగలేదనీ ఒక అధికార ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

మిగిలిన మూడు రాయలసీమ జిల్లాలలో పరిస్థితి సహకరించేటంత తీవ్రంగా ఏమీ లేదనీ, రెవిన్యూ బోర్డు నివేదికకోసం కాచుకు ఎదురు చూస్తున్నామనీ అన్నారు.

లీప్జిగ్ ప్రదర్శనంలో పాల్గొనడానికి భారతదేశ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 15.

వచ్చే సంవత్సరం మార్చి 4 నుండి 13 వరకు తూర్పు జర్మనీలోని లీప్జిగ్‌లో జరిగే పారిశ్రామిక ప్రదర్శనంలో భారతదేశం పాల్గొనబోతూంది. భారతదేశంలో తయారైన వస్తువుల గురించి తెలియజేయడానికీ, ఎగుమతులను ఎక్కువ చేసుకోడానికి ఈ పారిశ్రామిక ప్రదర్శనం ఉపకరిస్తుంది.

కృష్ణమీనన్ స్వస్థత

న్యూయార్క్, అక్టోబరు 15

భారత రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణ మీనన్‌కి పూర్తి స్వస్థత కలిగింది. నిన్న ఆయన హాస్పిటలు నుండి వచ్చివేశారు.

మెదడులో, ప్రత్యేకించి వత్తిడిగల్గిన పొరపైన గడ్డకట్టిన నెత్తురును తీసివేయడానికి శాంతిశస్త్రచికిత్సలు ఆయనకు ఆపరేషన్ జరిగింది సాధ్యమైనంత విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు వైద్యులు సలహా యిచ్చారు.

ఆయన హాస్పిటలులోనుండి తన బసకు వెళుతూగానే, ఆయనను చూడ్డానికి వచ్చినవారిలో, ఐక్యరాజ్యసమితి ప్రధాన ప్రతినిధి వారెన్‌జాన్ జోరిన్ ఒకరు.

చాడగ్రామ రైతుసంఘ నూతన కార్యవర్గం

కాకున్న నేటి అక్టోబరు 10

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా, చాడగ్రామంలో రైతు సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ క్రిందివారితో నూతనకార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ తండ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీపంగసర్వయ్య, కార్యదర్శి శ్రీ మొగులగాని ఎల్లయ్య, సహాయకార్యదర్శి శ్రీ కనిగరంభక్తయ్య, కోశాధికారి శ్రీ మొమదలి, మరో పదిమంది సభ్యులు.

తర్వాత పూర్తేగింపు జరిగింది ఆహ్వానం ఏర్పాటు చేసుకున్నారు.

ఖాన కార్యదర్శి శ్రీ డి. సత్తిరెడ్డి గారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

'ఐక్యత' ఇతివృత్తంగా కేంద్ర ప్రభుత్వ నాటక రచనా పోటీ

కలకత్తా, అక్టోబరు 15

"బహుళజాతీయం భారతదేశ వాంఛ" అన్న అంశం ఇతివృత్తంగా అన్ని భాషలలోనూ నాటకరచన పోటీ నడపటానికి నిశ్చయించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడిక్కడ ప్రకటించారు. ఈ నాటకాలను సమర్థులైన నాటకాలను పరిశీలించి ఉత్తమ నాటకాలను ఎంపిక చేస్తారనీ అన్నారు.రచనా వ్యవహారాలలో ప్రభుత్వము నేరుగాప్రవేశిస్తే రచనాస్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందన్న విమర్శ రావడం సంభవమనీ, అందుచేత ఇతివృత్తం నేర్కొనడం మినహా మరే విధంగా చేయదలచుకోలేదనీ శ్రీ కబీర్ అన్నారు.

హతుడయిన ఉరుండీప్రధానికి లుముంబాకూగల మైత్రి

ఇరువురి హంతకులూ బెల్జియన్లే అని గట్టి అనుమానం

ఉరుంబురా (ఉరుండీ), అక్టోబరు 14

ఉరుండీ ప్రధాని హత్యతో ఇక్కడ విషమపరిస్థితి ఏర్పడింది. క్రిందటిమాసం జరిగిన జనరల్ ఎన్నికల తరువాతనే రాకసారి ప్రధాని అయ్యారు.ఆ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన 'ఉ ప్రో సా' జాతీయపార్టీకి తాయన అధ్యక్షుడు.

తాయనహత్యకు రాజకీయాలే కారణమని గట్టిగా అనుకుంటున్నారు. యూరోపియన్లే ఈ హత్యకు కారకులనికూడా బాగా అనుమానిస్తున్నారు

'ఉప్రోసా జాతీయపార్టీ' ఆఫ్రికా జాతీయవాదాన్ని బాగాబలపరుస్తూన్న పార్టీ. బెల్జియమ్ వలస పాలనకు అది బద్ధవ్యతిరేకి

కాంగోలో అమరవీరుడు లుముంబా నిర్మించిన 'కాంగో జాతీయోద్యమం' పార్టీతో ఈ పార్టీ చాలా సన్నిహిత సంబంధాలు పెట్టుకొంది.

లుముంబాను హత్యచేసింది కూడా మాంబే పైనికశాఖలోని బెల్జియమ్ సైనికాధికారులే.

హత్య జరిగిన వెంటనే ముఖ్యనగరం బుజుంబురా

వార్తా సంగ్రహం

కడప శ్రీ వాసవీ హిందీ మహా విద్యాలయ విద్యార్థినీ సారస్వత సంఘములోనూ, శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో అక్టోబరు 3 వ తేదీన, గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజీ హిందీ లెక్చరరు శ్రీ కె. గోడప్ప, యం. ఏ గారి అధ్యక్షతను ప్రమాణపత్ర వితరణోత్సవం జరిపారు. విద్యార్థులకు ఆటల పాటలు నిర్వహించారు.

రేడియో

బుధవారం, అక్టోబరు 18
శ 1883 ఆశ్వయుజం 26

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని దేవస్తుతి (నవరాత్రి ప్రత్యేక కార్యక్రమం), వ్యాసూక్తి శ్రీ దేవీ కీర్తనలు (హైదరి), 6-55 ప్రసారం వివరాలు, 7-0 తె. వా., 7-15 హైదా. ఎ. వలె; 7-45 సంగీత శిక్షణ; 8-0 అం. వా.; 8-15 సినిమా పా., 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 మహిళలకు (హైదా. రి), 1-30 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి, 1-50 తె. వా., 3. వా., 3-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రము. 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా., 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తె. వా.; 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 పొన్నురిల్లా పాటలు, 7 45 భక్తికాలు, కేవలి మహిషాసురమర్దిని [సాటిక] (మా. 8), 8-30 ఆకాశవాణి వాద్య బృందం; 9-0 అం. వా., 9-15 భక్తి గీతాలు, 9-30 అంగ్లమున ప్రసంగం (మా. 8); 9-45 హైదా ఎ వలె, 10-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ.

405 4 మీ. (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత సుప్రభాత శ్లోకం; 6-35 భక్తిరంజని: దేవస్తుతి (నవరాత్రి ప్రత్యేక కార్యక్రమం), వ్యాసూక్తి శ్రీ దేవీ కీర్తనలు, 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా.; 7-15 ఎస్. రాధ, ఎస్. వాసలక్ష్మి; 7-45 సంగీత శిక్షణ (వి. 8); 8-0 అం. వా.; 8-15 సినిమా. వా.; 8-30 రాగ్ అసావేరి; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 మహిళా సమాజం; 1-30 ఖయాల్, ఠుమ్రీ, 1-50 తె. వా.; 2-0 హైదా వి వలె, 2-10 ఉ. వా.; 2-20 హైదా వి. వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 కథల కార్యక్రమం (ఉర్దూ), 7-0 తె. వా., 7-15 అదాబ్ ప్రదాబ్: దుర్గా సప్తతి, 7-30 శ్రోతలకోసం పాటలు; 8-0 సాటిక (మా. 8), 8-30 సితార్, 9-0 అం వా; 9-15 ఉ. వా; 9-30 ఢిల్లీ సుండి కి వి, 9-45 కర్నాటక సంగీత కచేరీ; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

49 02 మీ (6120 కిలోసై)

ఉదయం: 6-30 హైదా. ఎ. వలె; 8-45 ప్రసార సమాప్తి.

40 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 12-30 హైదా ఎ.వలె; 2-0 ఎస్. రాధ, ఎస్ వాసలక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-0 హైదా ఎ. వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైదా ఎ. వలె; 9-15 సంగీత సాటక గీతాలు; 9-30 హైదా ఎ. వలె; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

311.8 మీ (1420 కిలోసై)

ఉదయం: 6-45 సుంకళ్ళగానం; 7-0 తె. వా., 7-15 వాద్యగోష్ఠి, 7-30 సు. ఎ వలె, 8-0 అలు వా; 8-15 ప్రసార సమాప్తి.

311.8 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం); 12-30 ప్రసార సమాప్తి

ప్రసారము III (తిరుచినాపల్లి)

1-0 కదంబం 1-30 అం. వా., 1-40 గీతసుధ, 1-50 తె.వా; 2-0 మధుర గీతం, 2-10 ప్రసార సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 అం వా; 6-5 సు. ఎ వలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 మువ్వారి రూపకం (తమిళం), 6-40 కదంబం, 7-0 తె వా, 7-15 స్వాతి తిరునాళ్ కవరాత్రికృతి; 7-30 సంగీత సుమాల, 7-45 స్వీకుమనిత, 8-0 మహిషాసురమర్దిని (సాటిక), 8 30 సు ఎ వలె, 9-0 అం వా; 9-15 ఆంగ్లమున; 9-25 వాద్యసంగీతం, 9-30 ఢిల్లీ సుండి రికార్డు, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

భజరంగ జూట్ మిల్స్ మేనేజిమెంట్ అక్రమాలు

కార్మికులు సమ్మెచేసే పరిస్థితి కల్పించకూడదని విజ్ఞప్తి

గుంటూరు శ్రీ భజరంగ జూట్ మిల్సు మేనేజిమెంటువారు పీస్‌రేటు పొందుతున్న వివిధ శాఖల కార్మికులకు యిప్పటికి సుమారు మూడు మాసాలనుండి రోజు 1 కి 8 గంటల పూర్తిపని యివ్వకుండా కార్మికులను నష్టపరుస్తున్నారు ఈ మిల్లులో 120 మగ్గాలు వున్నవి. వీటిలో 20 మగ్గాలు పూర్తిగా ఆపివేశారు. మిగతా మగ్గాల పనివారికి రెండు షిఫ్టులలోను పూర్తిగా పని అందించకుండా నష్టపరుస్తున్నారు. మేనేజిమెంటువారికి అధిక లాభంవచ్చే పొట్లాలదారం ఉత్పత్తి అధికంగా చేయించుకుంటూ విపరీత లాభార్జన చేస్తున్నారు. మగ్గాలశాఖల్లో, నీనిమీద ఆధారపడిన కట్టుమిషను, కార్డింగులు, హెమ్మింగు, ఫోల్డింగు, కటింగు వగైరా శాఖల కార్మికులకు పనియివ్వకుండా నష్టపరుస్తున్నారు. కార్మికుల ఎలత అందోళన చేస్తున్నప్పటికి, ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నప్పటికి వినకుండా అప్పుడప్పుడు నామమాత్రపు లే ఆఫ్‌లు చేస్తున్నారు.

తత్ఫలితంగా కార్మికులకు రావలసిన వేతనాలలో మూడువంతులు. పైగా వేతనం పడిపోతున్నది. పొట్టాల దారం అర్థశుద్ధం పై మేనేజిమెంటుకు వచ్చే విపరీత లాభంలో కార్మికులకు యిచ్చే లే ఆఫ్ వేతనం చాలా స్వల్పం. కోస్తా ప్రాంతంలోను, స్థానిక గోడౌన్లలోను జూట్ నిల్వలు వున్నప్పటికి జూట్ అంతా పొట్టాలదారం ఉత్పత్తికే వినియోగించటంవల్ల, పీస్‌రేటు వర్కర్లకు వేతనాలు పడిపోయి విపరీతంగా నష్టపడుతున్నారు.

ఇక అయిదు సంవత్సరాలనుండి సిమెంటు గోతాలు తయారు చేయిస్తూ వుండేవారు కాని యిప్పుడు అవి ఆపివేసి పెద్దగోతాలు డి. డబ్ల్యు చాలా పరిమితంగా తయారు చేయిస్తున్నారు. తత్ఫలితంగా కట్టుపనివారికి, ఫినిషింగు శాఖవారికి పని భారం పెరిగింది. రేటు పెంచాలని యూనియన్ ప్రతినిధులు మేనేజిమెంటును ఎన్ని పర్యాయాలు కోరినప్పటికి ఫలితంలేకపోయింది గతంలో కంటే అధికంగా జూట్ పొట్టాల దారం తయారుచేస్తున్నారు. విపరీత లాభార్జన చేస్తున్నారు. రెండో పైపుక పీస్‌రేటు వర్కర్లను నష్టపరుస్తున్నారు. జూట్ నిల్వలు వున్నప్పటికి, యిటీవల జారలేదని సెపంతో మగ్గాల శాఖలోని ఒక షిఫ్టు కార్మికులను సంపివేసి "లే ఆఫ్" చేసి నష్ట పరిచారు. మిగతా పీస్ రేటు కార్మికులను అటు "లే ఆఫ్" చెయ్యకుండా, ఇటు పూర్తి పని యివ్వకుండా నష్టపరుస్తున్నారు అంతేకాదు జాన్యామైన జూట్ యివ్వని కారణంగా, ఆరబ్బోర్డిపనిలో కూడా నూలు పరిగాలేక పోగులు తెగుతున్నందువల్ల కార్మికులు పని సాగక చాలా నష్టపడుతున్నారు ఇందుకు కార్మికులపై ఆక్రమంగా ఛార్జి షీట్లు, జరిమానాలు విధిస్తున్నారు. కార్మికులు నెలవులు అడిగితే యివ్వ నిరాకరిస్తున్నారు తప్పనిసరి అయిన పరిస్థితులల్లో కార్మికులు సెలవులు అడిగితే యివ్వ నిరాకరించుకూ, కార్మికులు రాకుండావుంటే వారిపై విచారణ లేకుండానే జరిమానాలు విధిస్తున్నారు.

ఈ పద్ధతి అక్రమమని వ్యతిరేకించిన కార్మికులను సస్పెండ్ చేస్తున్నారు పయిస్సులిచ్చి పనిచేయలేని కార్మికులు, తమకు గ్రాట్యూయిటీ యిప్పించుతూరా మను రిటైరుచేయించకపోనిగా మేనేజిమెంటువారికి ప్రాసుకుంటే, అట్టి అప్లికేషన్లు మరణాచేయకుండా కాలయాపన చేస్తూ, ఏదో శిక్షాలు మాకు గ్రాట్యుయిటీలు రెగ్యులర్‌గా కార్మికులపై శిక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

ఫ్యాక్టరీ మేనేజరు కార్మికులను అనవసరంగా చీటికిమాటికి రెచ్చగొడుతూ, కార్మికులను దౌర్జన్యపరచి కొట్టించుకుని - తాను కొట్టుకుతూ కార్మికులలో అలజడిని కలిగించుకున్నాడు. ఇటీవల ఒక యువక కార్మికుడు పనిచేస్తుండగా ఫ్యాక్టరీ మేనేజరువచ్చి అతనిని నానాదుర్భాషలాడాడు. మిషన్ వద్దనే వాలితో తన్ని యీడ్చుకొనివచ్చి కర్రతీసుకొని కొట్టుటకు వస్తుండగా కొందరు యూనిక్ అడ్డుపోయిన కారణంగా అతనిని కదలిపోకుండు అప్పటికే చాలా తీవ్రంగా ఆ కార్మికుని హింసించాడు కార్మికులు యీ విషయం యూనియన్ కార్యదర్శికి తెలియపర్చగా యూనియన్ కార్యదర్శి ఫ్యాక్టరీ మేనేజరు దుర్భాషలను విచారించి శిక్షించవలసినదిగా మిల్లు డైరెక్టరును కోరారు ఆయన చర్య తీసుకుంటానని చెప్పటమేకాని, వారంపైగా గడచినప్పటికి ఫ్యాక్టరీ మేనేజరుపై ఎట్టిచర్య తీసుకోలేదు. ఈ ఫ్యాక్టరీ మేనేజరును తొలగించవలసిందిగా కార్మికులు మిల్లు డైరెక్టర్లకు, కార్పొరేట్ ఆఫీసుకు లాగడ మహజర్లు పెట్టినప్పటికీ ఇంత వరకు ఎట్టిచర్య తీసుకోలేదు.

ఫ్యాక్టరీ మేనేజరుకు తోడు, సెలక్షన్ శాఖ, స్పైనప్లాంటు శాఖల ఓవరుసీర్లు కార్మికులపై దౌర్జన్యాలు చేస్తున్నారు. వరండాలో ఓవరుటైము చేయించుకుంటూ కూడా సింగిల్ రేటు యిస్తున్నారు. ఇటీవల ఒక ఓవరుసీరు శ్రీ కార్మికురాలిపై ఆక్రమంగా చెయ్యి చేసుకుంటే, డైరెక్టరుకు రిపోర్టు చేయబడింది అయినప్పటికి అతనిపై ఎట్టి చర్య తీసుకోకపోగా యూనియన్‌తో చేసుకున్న ఒడంబడికకు ప్రకారం ప్రతి షిఫ్టులోను 15 నిమిషాలు కార్మికులను మంచినీటికోసం బయటకు పంపకుండా వుండగా నిరాకరిస్తున్నారు. తప్పనిసరి అయి బయటకు వెళ్ళవలసివస్తే, టోకన్సు యివ్వ నిరాకరించి, జరిమానాలు విధిస్తున్నారు శాంతియుతంగా వచ్చిన కార్మికులు, ఉప్పలయి త్వరగా జరగనందున, కొద్దిపాటి ఆలస్యం జరిగినా జరిమానాలు విధిస్తున్నారు బట్వాడాలు తక్కువ వచ్చిన కార్మికులు, తక్కువకు కారణం అడిగితే, లేబరు ఆఫీసరుగాని, బట్వాడాకు సంబంధించిన వుద్యోగులుగాని సరైన సమాధానం చెప్పరు. 7-10-60 న యూనియన్‌తో చేసుకున్న ఒడంబడికలోని నియమాలను కొన్నింటిని యాంత్రకరణ అమలుజరపలేదు. 8-6-61 న చేసుకున్న ఒడంబడిక దాఖలా ప్రతిపారంచెల్లించకలసిన ఇంటిరిమ్ రిలీఫ్ చెల్లించకపోవటం వారి చిత్తం వచ్చినట్లు త్రిసెలాపాయి దాలు చేస్తూ చెల్లించుకున్నారు.

ఈ అశాంతికర పరిస్థితులు ఎప్పటికప్పుడు డైరెక్టరద్వారా తెచ్చి, సామరస్యపూర్వకంగా పరిష్కారంలో శాంతి ఏర్పరచాలని యూనియన్ ప్రతినిధులు తలిస్తే, వారికి డైరెక్టర్లు ఇంటర్వ్యూ యివ్వ నిరాకరించుతూ పరిస్థితులను మరింత ఆధ్వాన్నం చేస్తున్నారు.

ఫ్యాక్టరీ మేనేజరు, కొందరు యువ కార్మిక కార్యకర్తలను రెడీలుచేసి కొట్టించాలని ప్రయత్నం చేస్తున్నట్లుగూడా వార్తలు వస్తున్నవి. ఈ కార్మికులకు సమ్మెతప్ప గత్యంతరంలేని పరిస్థితులను మేనేజిమెంటు సృష్టించింది. కార్మికులను ఎదుర్కొంటున్న యీ క్రింది సమస్యలను, కోర్కెలను మేనేజిమెంటువారు కిక్కణం పరిష్కరించని పక్షంలో గత్యంతరంలేక కార్మికులు సమ్మె చేస్తారు. అందుకు బాధ్యత పూర్తిగా మేనేజిమెంటుదేనని హెచ్చరించుతున్నాను.

కార్మికుల కోర్కెలు

1960 అక్టోబరు 7 వ తేదీ ఒడంబడిక శాఖలకు మరణులన్నింటిని వెంటనే అమలుజరపాలి

1961 జూన్ 3 వ తేదీ ఒడంబడిక దాఖలా, కార్మికులకు చెల్లించవలసిన ఇంటిరిమ్ రిలీఫ్ ప్రతిపారం చెల్లించాలి.

పీస్‌రేటు పనివారలకు రోజు 1 కి 8 గంటల పూర్తిపని యివ్వాలి పూర్తి పని కల్పించని రోజున పూర్తివేతనం చెల్లించాలి.

ఇక మూడు నెలలనుండి యిప్పటి వరకు అక్రమంగా, కార్మికులపై వేసిన జరిమానాలు వాపసు చేయాలి. ఇక నుంచి అక్రమంగా, చట్ట విరుద్ధంగా వేసే జరిమానాలకు స్వస్తి చెప్పాలి.

పనిముట్లు తోలగించిన చీరాల నవులాలి, మేకు పైదా, పలిగార్లను తిరిగి పనిలో పెట్టుకోవాలి.

వయస్సు మీరిన కార్మికులను, వ్యాధిగ్రస్తులైన కార్మికులను కాపాడి కార్మికులపై గ్రాట్యూయిటీ చెల్లించి వారిని రిటైరు చెయ్యాలి.

వివిధ శాఖలలో యిటీవల ఫ్యాక్టరీ మేనేజరు అక్రమంగా వేసిన బిలీలను రద్దుపరచి అట్టి కార్మికులను తిరిగివారి శాఖలకు రప్పించాలి.

ఫ్యాక్టరీ మేనేజరు వారిపాలుకు వెంటనే బర్తరఫ్ చెయ్యాలి

జీవితావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా, అన్ని శాఖల కార్మికులకు జీతాలు పెంచాలి.

1959, 1960 సంవత్సరాలకు కార్మికులకు రావలసిన బోనస్ వెంటనే చెల్లించాలి

మేనేజిమెంటు వారివల్ల, వారి వుద్యోగులవల్ల ప్రతినిత్యం కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను యెప్పటికప్పుడే పరిష్కరించుటకు యూనియన్ ప్రతినిధులకు మేనేజిమెంటువారితో సంప్రతించుటకు ప్రతిరోజు అవకాశ మివ్వాలి

వాణిజ్య వార్తలు

విజయవాడ, అక్టోబరు 16

(మధ్యాహ్నం గం. 1 తరువాత)

బంగారం

మేలిమి పుట్టలు	147	0 0
నగలు	146	0 0
నగరకు	96	8 0
వెండి: 100 తులములకు	285	0 0
1 తులము	2	6 0

ధాన్యం (కొత్తవి)

24 పెంటాలు	86	0 0
మంకగుమ్మాలు	80	8 0
అక్కుళ్లు	28	0 0
తరువు	"	

బియ్యం (కొత్తవి)

24 పెంటాలు	75	0 0
మంకగుమ్మాలు	71	0 0
అక్కుళ్ళు	65	0 0
తరువు	65	0 0

అపరాలు

పెసలు (100 కి)	58	8 0
కందులు (100 కి)	80/-	82 0 0
నల్లపెసలు [మూగాశి]	41	0 0
పెసరపప్పు (తంబాళ్)	92	8. 89 0
శనిగలు-లోకి తూ (40 కి)	27	0 0
తులములు (100 కి, 80-0-0	41	8 0
ఆముదాలు (75 కి)	58	0 0
మంచిశార (ఉయ్యూరు)	114	0 0
కొబ్బరిబొమ్మడాన్ 1½ మ.	40	0 0
కొబ్బరి 10 కి	8	12 0
బెల్లం 11.20 కి.	3 0 0	6 4 0
మిర్చి 10 కి (కొత్త) 10/-	20	0 0
చింతపండు ,, 8 12 0	4	5 0
పసుపు (10 కి)	6 0 0	9 0 0
పత్తులు తూ ,, మ.	24	0 0
వేరుశెనగ పప్పు	69	0 0
వేరుశెనగనూనె 10 కి	18	7 0
కిలో 160 రూపాయలు	27	8 0
కొబ్బరికాయలు 1000	264	0 0
తవుడు 3 వ పట్టు	13	0 0
తవుడు 3 వ పట్టు	14	0 0

ఆరేళ్లుగా రేకులషెడ్డులో నడుస్తున్న ఖమ్మంకళాశాల

ప్రభుత్వం వెంటనే పక్కాభవనం కట్టించాలని జిల్లా విద్యార్థిసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

ఖమ్మం, అక్టోబరు 12

ఖమ్మంలో ఆరేళ్ళనుండి రేకుల షెడ్డులోనడుస్తున్న కళాశాలకు వెంటనే పక్కాభవనంనిర్మించాలనిప్రభుత్వాన్ని కోరుతూ జిల్లావిద్యార్థిసంఘ కార్యవర్గ విస్తృత సమావేశంలో తీర్మానించాయి ఈ షెడ్డులైనా కళాశాలకు సరిపోయినన్నిలేక, వర్షాలంబర్షానికి తడుస్తూ, వేసవికాలం రేకులవేడికి విద్యార్థులు, అధ్యాపకులు చాలా బాధపడుతున్నారనీ తీర్మానంలో వివరించారు. కళాశాల విద్యార్థులకు వసతిగృహం నిర్మించాలని కూడా కోరారు.

జిల్లా విద్యార్థిసంఘ కార్యవర్గ విస్తృత సమావేశం యీ నెల 10 వ తేదీన ఖమ్మం కర్తకసంఘ భవనంలో జరిగింది ప్రదేశ్ విద్యార్థిసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కె రామమోహనరావు గారు అధ్యక్షతవహించారు. కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లాలోని 20 ఉన్నత పాఠశాలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. కార్యదర్శి శ్రీ కె రాఘవయ్యగారు సమావేశ ప్రాముఖ్యతను గురించి వివరించారు. సంఘ కార్యకలాపాలు, నిర్మాణ సమస్యలు, భవిష్యత్ కార్యకలాపాలు అనేక పాఠశాలలలో ప్రజాస్వామ్య యుతమైన ఎన్నికలు జరిపించి విద్యార్థి అసోసియేషన్‌ను ఏర్పాటుచేసుకోవడానికి ప్రధానోపాధ్యాయులు ఆటంకం కలిగిస్తున్నారు. ఈ పద్ధతిని విడనాడి విద్యార్థులకు చెందవలసిన న్యాయమైన హక్కులు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

ఖమ్మంలో ఒక వ్యవసాయ కళాశాలను, కొత్తగూడెంలో ఒక పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించాలని, జిల్లాలోని అన్ని ముఖ్యపట్టణాలలోనూ విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. (వి వి.)

బట్లర్‌కోడు రైతు మహాసభ

పెడన, అక్టోబరు 7

బందరు తాలూకా సాగరంకట్టపై ఉన్న కొలుకల వంకర తీయించి సరి చేయించాలని బట్లర్‌కోడు (కొంకేపూడి సంబరు 1, సంబరు 2 స్కీములు) రైతుమహాసభలో తీర్మానించారు

ఈ మహాసభ కడుపూడు అగ్రహారంలో ఇటీవల శ్రీ సమ్మెట బాబు రావుగారి అధ్యక్షతను జరిగింది శ్రీ కెల్లంకి విశ్వేశ్వరరావు ఎం ఎల్ ఎ గారు మహాసభను ప్రారంభించారు శ్రీ యార్రంశెట్టి కృష్ణమూర్తి, శ్రీ గుండా బత్తుల ఆంజనేయులు, శ్రీ పుప్పాల రాఘవయ్యగారు సభలో మాట్లాడారు

కడ్లమున్నాడ మురుగు కాలువ, పెడన లజ్జబండ మురుగుకాల్వల మధ్య ప్రాంతాన్ని మెరుగుపరచడానికి సెంబరు 1, సెంబరు 2 సైఫన్‌లక్రింద దిగువ చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

సెంబరు 1 సైఫన్ సాగరం దగ్గర ఉన్న కొలుకల వంకర తీయించి సరి చేయించాలి. సైఫన్ '8 అడుగుల నుండి 6 అడుగులకు' పెంచాలి సైఫన్‌కు ఎగువనున్న రైతులు నాట్లు కాలంలో నీటిని ఉపయోగించుకొని నాట్లు వేసుకొంటున్నారు నాట్లు అనంతరం గట్లు తెగ్గొట్టి నీరంతా మురుగుకాలువలోనికి పెడుతున్నారు. ఈ ప్రాంతంలో గట్టులు రాతితో గట్టించాలి. డ్రైనుకు (సైఫన్‌కు) ఎగువగట్లు ఎత్తు పెంచాలి కొలుకల లోతు తీయించాలి.

గాదెవూడి పరిధితో గట్టిలచాలి ప్రస్తుతం గాదెవూడిప్రాంతం మునుకపోతున్న యీ కాలువక్రింద తూములు 2 అడుగులకే ఉండటంవల్ల, తూములు కడుకుతున్నందువల్ల ములకలగడం లేదు. అందువల్ల తూములు 3 అడుగులకు పెంచాలి బాక్సు పెట్టి గట్టి తూముల గట్టిపరచాలి.

పై చర్యలు తీసుకోవడంవల్ల కాలువలో నీరు ఎక్కువవచ్చే అవకాశం యేర్పడుతుంది.

సెంబరు 2 సైఫన్ - పెనమిల్లిపద్దు ఉన్న టైల్ డ్రాఫ్ తీసివేయాలి డోకిపర్రువద్ద ఉన్న డ్రాఫ్ తీసివేయాలి. డోకిపర్రువద్దనుండి కాలువకు వున్న తూములు అన్నింటిని రాతితో కట్టించాలి (కాలువకు కండ్లుపెట్టి, మురుగు కాలువలోనికి నీరుపెట్టి అటునుండి, మురుగుకాలువకు అటుప్రక్క అక్రమ వ్యవసాయానికి నీరు వినియోగించుకొంటున్నారు) పెనమిల్లిపద్దు నుండి కాలువ వెడల్పు తోరు చేయించాలి, కట్టలు పెంచాలి. కాలువ చివర కంటూ త్రవ్వించాలి. మొత్తం ప్రాంతానికి కిస్తురిమిషన్ యిప్పించాలి. సెబరు 6 క్రింద చేర్చిన డాన్ని రద్దు చేయించాలని కోరారు. తీర్మానం వేశారు తర్వాత వివిధగ్రామాల రైతుముఖ్యులతో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

గాలికన్నా నిలవలేని గౌరవరం కాలనీ

ఇండ్లలో ప్రవేశించకముందే 5 ఇండ్లు నేలమట్టం: రు. 80 వేలలో 'కుంభకోణం' వున్నట్లు వినికిడి

భద్రాచలం, అక్టోబరు 10

భద్రాచలం తాలూకా గౌరవరం సహకార వ్యవసాయ క్షేత్రంలో రు 80 వేల ఖర్చుతో నిర్మించిన కాలనీలోని 20 ఇండ్లలో మనుష్యులు ప్రవేశించకముందే 5 యిండ్లు కూలిపోయాయి మిగతావి త్వరలో కూలిపోవ సిద్ధంగా నున్నాయి అటువంటి కాలనీని సహకార మంత్రి 'నందనవన' మని కీర్తించారు

ఈ కాలనీ సొసైటీకి స్థానికశాంగ్రెసు కార్యకర్తలు శ్రీయుత వాణీకరణ రావుగారు అధ్యక్షులాలు. ఇప్పటికి ప్రభుత్వం సుమారు ఎనభై వేల రూపాయలు యీ కాలనీకి ఖర్చుచేసింది ఇంతసొమ్ము ఖర్చుచేసినా కాలాలలో అప్పులు అందక, భూములు సాగులోనికి రాక రైతులకు ఎట్టి ఉపయోగం లేకుండా పోయింది (ఈ భూములు 2 'ఎ'క్రింద లాగడ రైతులు సాగు చేస్తున్నవే) పైగా యీ కాలనీ నిర్మాణంలో పాల్గొన్న పనివారికి, కూలీలకూ దాదాపు పదివేల రూపాయలు యింకా గుట్టలేదని తెలుస్తున్నది.

సహకారమంత్రి శ్రీ చంద్రమౌళి గారు ఈ కాలనీని ప్రారంభిస్తూ, ప్రభుత్వం అనతికాలంలోనే నిర్మించిన ఒక 'నందనవన'మనీ, దీన్ని చూచి కమ్యూనిస్టులకు గిట్టక దుష్ప్రచారం చేస్తున్నారనీ విమర్శించారు.

కాసవసభ ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు ఈ మేమాసంలో యీ కాలనీని సందర్శించారు. అప్పుడు మూడు గదులవరకు అటుప్రక్క అక్రమ వ్యవసాయానికి నీరు వినియోగించుకొంటున్నారు) పెసర మిల్లివద్ద నుండి కాలువ వెడల్పు తోరు చేయించాలి, కట్టలు పెంచాలి. కాలువ చివర కంటూ త్రవ్వించాలి. మొత్తం ప్రాంతానికి కిస్తురిమిషన్ యిప్పించాలి. సెబరు 6 క్రింద చేర్చిన డాన్ని రద్దు చేయించాలని కోరారు. తీర్మానం వేశారు తర్వాత వివిధగ్రామాల రైతుముఖ్యులతో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిరసన

రామవరంలో బొగ్గుగని కార్మికసభ తీర్మానం

కొత్తగూడెం, అక్టోబరు 10

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ, దానిని మార్చాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కొత్తగూడెం బొగ్గు కార్మికుల భారీ సభలో తీర్మానించారు.

ఈ సభ 1 వ తేదీన రామవరంలో జరిగింది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పన్న సత్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు.

యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఒకప్పుడు పండిత నెహ్రూగారి కార్మికసంఘాలకు నాయకత్వం వహించారనీ, ఇప్పుడు అయన నాయకత్వాన కాంగ్రెసు ప్రభుత్వం కార్మికుల్లో చీలికలు కల్పిస్తోందనీ విమర్శించారు. రాష్ట్ర మంత్రులు పనిగట్టుకొని పోటీ సంఘాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. అంతేకాక మంత్రులు అండవుంది కదా యని, ఐ యన్ టి యు.సి వారు యితర యూనియన్ల కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని చెప్పారు

తర్వాత ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం కొమరయ్యగారు ఇలా అన్నారు.

"కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జీవితావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి బ్లాకుమార్కెటు దారులను అరికట్టలేదు? పోనీ ఎందరిని అరెస్టుచేసి శిక్షించారు? కారణం, లక్షాధికార్లు, కోటీశ్వరులు కాంగ్రెసుకు లక్షలు లక్షలు చందా యిస్తున్నారు

బ్లాకు మార్కెట్ దాడులను శిక్షించలేక ప్రభుత్వం జీతాల పెరుగుదల కోరినందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను శిక్షించింది బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన దర్యాప్తు కాంగ్రెసు ప్రభుత్వం కూడ జరుపుతున్నది తుపాకులను ప్రజలపై విరివిగా వాడుతున్నది."

కార్మిక సంఘాలద్వారా సాధించిన కోర్కెలను శ్రీ కొమరయ్యగారు వివరించారు. అవార్డులను, ఒప్పందాలను గనుల మేనేజిమెంటు సక్రమంగా అమలు చేయటం లేదన్నారు. తత్ఫలితంగా అస్పష్టతఆయాలు సమ్మెనోటీసులు జారీచేయకుండా నివిచ్చిదన్నారు ఇవిఇలా వుండగా కార్మికవ్యతిరేకులుకొత్తగా కుట్రపైన పనికి ఒక్కొక్క సంఘాన్ని స్థాపించే తంత్రాలను కార్మికులు జాగ్రత్తగా గమనించి తమ విద్యుతను కాపాడుకోవాలనీ, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని మార్పించడానికి కృషి చేయాలనీ చెప్పారు.

సభాధ్యక్షుడు శ్రీ పన్న సత్యనారాయణగారు యిలా అన్నారు.

"ప్రభుత్వ విధానాల మూలంగా నిరుద్యోగం పెరుగుతోంది. 1953 నుండి 1961 నాటికి 2 లక్షలకుపైగా నిరుద్యోగం పెరిగింది. ఇదియంతా పెరిగే సూచనే కనపడుతోంది జీతాల పెరుగుదలను పెట్టుబడిదారులు వ్యతిరేకిస్తున్నారు సరుకుల ధరలను అదుపులో పెట్టలేని ప్రభుత్వం జీతాల పెరుగుదలను అరికట్టి స్తంభింపచేసే వైఖరి తీసుకుంటున్నది కార్మికుల ఉత్పాదకశక్తి పెరిగింది ఉత్పత్తి పెరుగుతున్నది. దీనికి తగినట్లుగా జీతాలే పెరగలేదు. ప్లానింగ్ కమిషన్ అధికారులే ఈవిషయం అంగీకరిస్తున్నారు

15 వ కార్మిక మహాసభ ఆమోదించిన కనీస జీతం రు. 125/- లు ఇంతవరకూ అమలు జరగలేదు అమలు చేయించటానికి ప్రభుత్వం పూనుకోలేదు పెట్టుబడిదారుల ప్రాబల్యంలో వుండబట్టే, ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేయలేకపోతోంది

కాన్పూరులో మిల్లు యజమానుల నుండి లక్షల రూపాయలు చందా తీసుకున్న కాంగ్రెసువారు, అంత మొత్తం తన కివ్వటంలోని ఉద్దేశ్యమేమిటో తెలియదన్నారు. అయితే తీసుకోకపోవటం మానినట్లయితే బాగుండేది కదా!

రేపనలైజేషన్ పనివారితొలగింపుకు దారితీస్తుంటే ప్రభుత్వం చేతకానితనం చూపుతున్నది కార్మిక సంఘాల్లో బయటివారుండకూడదనే నిర్బంధాలు తెస్తున్నది తన ఉద్యోగులు ఎన్నికల సభలకు పోకుండా ఉద్యోగులు పొరహక్కునే హరించి జూస్తోంది. ఇవన్నీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు వీటిని ఓడించడానికి కార్మికులందరూ చైతన్యంతో తమ సంఘాలను బలిష్టంచేసుకోవాలి"

సభకు కార్యదర్శి శ్రీ వి. సూర్యారావుగారుకూడ మాట్లాడారు. (వి.వి)

గుంటూరు ఆస్పత్రి ఉద్యోగులమహాసభ

గుంటూరు, అక్టోబరు 10

ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం గుంటూరుశాఖ

బంజర్లకోసం ప్రజల ఆందోళన

ఎర్రగుంటపల్లి, అక్టోబరు 6

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా ఎర్రగుంటపల్లి గ్రామంలోని బంజరు సాగుదార్లు పట్టాలకోసరకై పెట్టుకున్న దరఖాస్తులలో తగినదేమటుట్టెజెప్పినవారికీ, తగినట్టైనవారికీ మాత్రమే ప్రభుత్వాన్ని కరుణించేస్తూ, మిగిలినవాటికి ఏలా లేనిపోని అధ్యంతరాలు పెట్టిన్నున్న ఎర్రగుంటపల్లి గ్రామకరణంగ్యాలను అరికట్టి వెంట బంజరు సాగుదార్లందరికీ పట్టాలు యిప్పించవలసినదిగా చింతలపూడి తాలూకా ఎస్పైస్ మెంటు తహశీల్దారు శ్రీ విష్టుభొట్లు రామమూర్తిగారికి బంజరు సాగుదార్ల సంఘంవారు చాలాసార్లు విన్నవించుకున్నారు. అయినా తహశీల్దారు విన్నట్లు కనపడదు.

శ్రీ రామమూర్తిగారు తమ బంధువులనీ, అందువల్ల యీ సమస్యలోనే మోసపట్టాలు చేయించివెడతానని, తేనిలో రాజకీయ బాధితులకు వాటిని పట్టాలిస్తారనీ, కాబట్టి తమకు యిరవై, పాతిక తెచ్చుకోండనీ గ్రామ కరణం బంజరు సాగుదార్లను పిలిచి బహిరంగముగా చెప్పుచున్నారు. (వి వి)

కావలి తాలూకాలోని బంజర్లకు అరీలు

బోడగుడిపాడు, అక్టోబరు 8

నెల్లూరుజిల్లా చిన్నచాకలిపాలెంలోని బోడగుడిపాడు గ్రామంలోని సర్వే నెంబరు 1 లోని మొత్తం 100 ఎకరాల బంజరును అధికారాలు కోర్టు తీర్పు క్రమంద అనుమతి పొందిన 1951 నుండి సాగుచేస్తున్న పారిజనులు, సర్వులు మొత్తం 100 కుటుంబాలవారు తమభూమిని తమకివ్వాలని పోటీపడి ఆందోళన చేస్తున్నారు. అధికారులకు అర్జీలు యిచ్చుకొంటున్నారు. గ్రామకరణం దీన్ని యివ్వటానికి ఆక్షేపణలేదని 1958 ఫిబ్రవరిలో పంపిన అర్జీలపై వ్రాశారు కాని ఇంకా పట్టాలు రాలేదు.

అదే విధంగా జక్కిపల్లిపాడూరు 289-96 ఎకరాల కొండ పోరంబోకు భూములు, 120-60 ఎకరాల అసాధీనం భూములు వున్నాయి. ఇవి గాక జక్కిపల్లిపాడూరు రెవిన్యూ పారాస్టుగా 1054 ఎకరాల్లో సాగుకు లాయకైన భూమి ప్రస్తుతానికి 150 ఎకరాలుండి వీటినికూడా పట్టాలకివ్వాలని ఆందోళన సాగుతున్నది.

గూడూరు తాలూకాలో 700ఎ. బంజర్లకు పట్టాలు పంపకం

గూడూరు, అక్టోబరు 12

నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా పుల్లూరు కేంద్రంలో 788 59 ఎకరాల బంజరు భూమికి జిల్లా కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్య మజుందార్ గారు 296 మందికి పట్టాలు యిచ్చారు.

16 గ్రామాలలోని 112 8 ఎకరాల మాగాణి; 626 56 ఎకరాల మెట్ట మొత్తం 788 59 ఎకరాల అసాధీనం బంజరును పంచారన్నమాట వీరిలో మొత్తం వెనుకబడిన భాగము యానాదులు, హరిజనులు.

మొదట 8 వేల ఎకరములకు పట్టాలు యివ్వించాలనే ఉద్దేశ్యముతో తాలూకా తహసీల్దారు శ్రీ ఎస్. సాగభూషణంరావుగారు గ్రామకరణాలను అసాధీన బంజరు భూములు లెక్కలు తయారుచేయమని గ్రామాధికారులకు ఉత్తరువులు జారీచేస్తున్నారు

భూములు పంపకం కాళ్ళ యేర్పడి నప్పటికీ యిప్పటివరకు గూడూరు తాలూకాలో 8808.56 ఎకరాల అసాధీన బంజరుభూములకు పట్టాలిచ్చారు ఇందులో మాగాణికి లాయికైన భూమి 699-10 ఎకరాలు (వి. వి)

చినతూండ్లలోని ఖారిజ్ ఖాతాభూమి తమకే ఇవ్వాలని పేద ప్రజల వినతి

హైదరాబాద్, అక్టోబరు 14

ఇబ్రహీంపట్నం తాలూకా చినతూండ్ల గ్రామములోని ఖారిజ్ ఖాతా భూమిని తమకు సాగుకు ఇవ్వాలని హైదరాబాదు జిల్లా కలెక్టరుకు, డిప్యూటీ కలెక్టరుకు, ఉపముఖ్యమంత్రికి గ్రామపేదలు ఇటీవలమెమొరాండాలు అందజేశారు వారికివ్వాయం కలుగజేస్తామని పై అధికారులు హామీ యిచ్చారు

ఆ గ్రామంలో పట్టేదారులైన రైతులు కొందరు స్థానికపటేలు, పట్వారీలకు బాగా లంచాలిచ్చి ఆ భూములు తమకే దక్కునట్లు చేయాలని కోరారు పటేలు, పట్వారీలు ఆ రైతు కుటుంబాలలోని వారి పిల్లల పేర కొన్ని భూములను ఉంచడానికి అంగీకరించారు కొద్దిపాటి భూమిని తమకు వున్న అక్రమ ఆక్రమణదారుల నుండి భూములను స్వాధీనపరచుకొని స్థానికులైన పేద ప్రజానీకానికి దాన్యా సాగు అనుమతి యిప్పించాలని కోరారు

తమ పార్టీలోనున్న వారికే ఆ భూములిస్తామని చెప్పారు.

అరిశెగూడెం కౌలుదార్ల రాయబారం

హైదరాబాద్, అక్టోబరు 14

ఇబ్రహీంపట్నం తాలూకా మంఖాలదర్గా అరిశెగూడెం రక్షిత కౌలుదార్ల స్వాధీనంలోవున్న చింతచెట్లను హైదరాబాద్‌వారి సత్యాన్ని అనేవ్యక్తికి భూస్వామి అమ్ముకున్నట్లు తెలుస్తున్నది ఈ విధంగా అమ్మకోరడం అక్రమమని కౌలుదార్లు అడ్డగించారు తమవిషయమై ఇటీవల హైదరాబాదు జిల్లా కలెక్టరుకు, డిప్యూటీ కలెక్టరుకు వినతి పత్రాలను అందజేశారు. వెంటనే ఫలప్రదాలను కొట్టడాన్ని అరికట్టాలని కోరారు తప్పక తగినచర్య తీసుకుంటామని డిప్యూటీ కలెక్టరు హామీయిచ్చారు

కుమ్మరివారి ఈనాం భూములకు పట్టాలివ్వాలి

మానుకోట, అక్టోబరు 7

కుమ్మరివారికి ఉన్న ఈనాం భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ వరంగల్ జిల్లా మానుకోట తాలూకా కుమ్మరిజన సేవాసంఘం కార్యవర్గసమావేశంలో తీర్మానించారు. ఈసమావేశం మానుకోటలో ఆకారపు పాయిలుగారి అధ్యక్షతన జరిగింది.

కుమ్మవారికి భూములకు ఖాదీ బోర్డుకుండి యిచ్చే గ్రాంటును తాలూకాలోని అన్ని మండలాలకు వెంటనే ఇవ్వాలనీ, కట్టి క్రయ్యకోవడానికి ప్రతిగ్రామంలో పదిగుంటల భూమిని కేటాయించాలనీ కోరారు.

పల్నాటి అడవులలోని సాగులాయక్ భూమి వెనుకబడిన తరగతులకు ఇవ్వాలని వినతి

మాచర్ల, అక్టోబరు 7

పల్నాడు తాలూకా పారంగపల్లి గట్టు, హేగరి అడవి, మామిడంతుని పాడు, ముట్టికేగడ, కండ్లకుంట ఆటవీ ప్రాంతాలలో సాగుకు అనుకూలంగా వున్న పది వేల ఎకరాల భూమిని గిరిజనులకు, ఎరుకల, యానాది మొదలగు వెనుకబడిన జాతులవారికి ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ పల్నాడు తాలూకా వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం అక్టోబరు 4వ తేదీన శ్రీ కర్నూపాటి కోటయ్యగారి అధ్యక్షతన జరిగింది

గిరిజనులకు సంక్షేమ నిధిని హెచ్చించి, యిండ్లకు స్థలాలు విద్యా సౌకర్యాలు కలుగజేయాలని కోరారు

గ్రామాలలో పంచాయతీ బోర్డు వారు పంచిపెంటను పలంపోటకు వెళ్ళే పద్ధతిని రద్దుచేయించి, ఎరుకల, యానాదివారు స్వేచ్ఛగా వేటకుపోవడానికి అనుమతి చాలని కోరారు

తేనె, చింతపండు, ఉసిరికాయ, కుంకుడుకాయ, వెలగకాయ, రేగుపండ్లు వగైరాలు సేకరించువ్యవసాయకూలీలు, మల్లంకర్రలు, పట్టుకర్ర, సాగవార, ఏపిజార, తంగేడు చెక్క మొదలగు ఫలసాయాన్ని అటవీశాఖ వేలం వేసే పద్ధతిని రద్దుచేయించి, రిజిస్టరు అయిన గిరిజన సంఘానికివ్వాలని కోరారు.

ఓడుపుచెరువు మరమ్మతుచేయించి నీటిపారుదల కుపయోగంగా చేయాలనీ, మేకపూడుబాగుకు అడ్డుకట్ట నిర్మించాలని కోరారు తర్వాత పదిమందితో తాత్కాలికంగా ఒక కమిటీని యెన్నుకొన్నారు.

మోటారు పనివారికి ప్రావిడెంట్ ఫండ్ స్కీం

రాజమండ్రి, అక్టోబరు 6

తూర్పుగోదావరిజిల్లాలో మోటారు రవాణా పనివారికి ప్రావిడెంట్ ఫండ్ స్కీంను అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా మోటారు రవాణా కార్మికసమితి సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీ వీరాశెట్టి వీర్రాజుగారి అధ్యక్షతను పెద్దన్న గౌతమీ గ్రంథాలయంలో జరిగింది. 98 వ గాంధీ జయంతి సందర్భంలో సభవారు గాంధీ మహాత్ముని కి తమ జోహార్లర్పించారు

కార్మిక సాయకులు శ్రీ జి. యస్ బాలాజీరావుగారు-గత మూడు మాసాలలో ట్రాన్సపోర్టు కార్మికుల సమస్యల పట్ల యూనియన్ కృషి వివరించారు

ప్రదేశ్ మోటారు కర్మాగార్ల ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ యస్ వి కర్దీగారు మాట్లాడుతూ ఆర్ టి సి పనివారల సమస్యలపై జరుగుచున్న కృషిని వివరిస్తూ ఈ జిల్లా సంఘం 600 సభ్యత్వంతో ప్రారంభమై రెండు వేల సభ్యత్వం వరకూ అభివృద్ధి చెందినందుకు హర్షాన్ని తెలియచ్చారు. ఈ విధంగా బలమైన సంఘాలుండటం ద్వారానే ప్రభుత్వ చట్టాలను అమలు జరిపించుకోవటమేగాక, ఇతర అనేక సమస్యలను పరిష్కరించుకోగల్గుతామని అన్నారు.

ప్రభుత్వం పునఃపరిశీలించిన మోటారు కార్మికుల కనీస వేతనాలను యజమానులందరూ అమలు జరపవలసినదిగా తీర్మానిస్తారు.

పార్లమెంటులో ఆమోదింపబడిన మోటారు రవాణాచట్టం సవరణబిల్లును 1962 ఏప్రిల్ వరకు అమలు జరుపుటను వాయిదావేయటంపట్ల నిరసన తెలియజేస్తూ, వెంటనే అమలు జరపాలని కోరారు

పార్లమెంట్ ఫండ్ చట్టం సవరణ దృష్ట్యా జిల్లాలో ప్రావిడెంట్ ఫండ్ స్కీము అమలు జరపాలని కోరారు రాబోవు మోటారు కనీసవేతన యజమానులు, కార్మికులు కోరిన వెంటనే రెండవ బోనస్ కూడా ఇచ్చి, ప్రావిడెంట్ ఫండ్ స్కీము అమలు జరుపుతున్నందుకు హర్షించారు

సమావేశం రెండవవారంలో తూర్పు జిల్లా మోటారు రవాణా కార్మిక 4 వ మహాసభను కాకినాడలో జరపాలని తీర్మానించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ కోసూరి వెంకటరెడ్డిగారు వందన సమర్పణ గావించారు (వి.వి)

గుంటూరు ప్రాంతీయ రిక్షా యూనియన్ సభ

గుంటూరు, అక్టోబరు 7

నవంబరు నెల మొదటి వారంలో గుంటూరు బ్రాడీపేటలో యూనియన్ ఆఫీసు ఏర్పాటుచేసి, ప్రాంతీయ రిక్షా డ్రైవర్లయూనియన్ మహాసభ జరపాలని, ఆ సందర్భంలో అటల పోటీలు, వైజ్ఞానిక పోటీలు జరపాలని గుంటూరు పట్టణ బ్రాడీపేట కేంద్ర రిక్షాడ్రైవర్ల యూనియన్ కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు పట్టణంలో గాని ప్రాంతాలలో మెంబరు అడ్డెలను తగ్గించుటకు; పూడైన పోలీసులకు ఖరీదులు వసూలుచేసే విధానాలను అరికట్టుటకు కృషిచేయాలని కూడ తీర్మానించారు.

ఈ సమావేశం అక్టోబరు 4వ తేదీన బ్రాడీపేట కమ్యూనిస్టుకార్యాలయంలో కార్యదర్శి శ్రీబత్తుల చిన మూసలయ్యగారి అధ్యక్షతన జరిగింది.

యూనియన్ కార్యదర్శి శ్రీ ఆర్. వి. యల్ నరసింహారావుగారు గత 8, 9 మాసాల యూనియన్ కార్యకలాపాలను వివరించారు. పట్టణంలో రిక్షా డ్రైవర్ల సంఖ్య పెరిగి, తమలో తాము పోటీపడుతున్న కారణంగా ఏర్పడిన సమస్యలను వివరించారు.

లైసెన్సులేని రిక్షాలు పట్టణంలో తిరుగకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు

ఆంధ్రప్రదేశ్ మైలర్సు మహాసభ గుంటూరులో నవంబరు 25, 26 తేదీల్లో

గుంటూరు, అక్టోబరు 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైలర్ల మహాసభ ఆహ్వానసంఘం సమావేశం మొన్న యిక్కడ జరిగింది సమావేశమునకు వివిధ జిల్లాలనుండి హాజరుకుంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ పి. వీరాస్వామిగారుయిచ్చారు అధ్యక్షత వహించారు. అభ్యర్థనంపం కార్యదర్శి శ్రీ మేకల మోహిద్దీన్, శ్రీ అత్తలూరి నుబ్బారావుగార్లు రాష్ట్ర మహాసభ ప్రాధాన్యతను గురించి మాట్లాడిన తర్వాత అహ్వానసంఘంలోనికి వివిధ జిల్లాలనుండి 40 మంది ప్రతినిధులను తీసుకొన్నారు. మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కార్మికశాఖ మంత్రి శ్రీ గుండూ మొహియుద్దీన్, సినిమా నటుడు శ్రీ నాగభూషణంగార్లను ఆహ్వానించ నిర్ణయించారు. (వి. వి)

బస్సు ఢీకొని బాలుని మరణం

చాకిరేవుపాడు, అక్టోబరు 10

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, దామరపుడుగు గ్రామంలోని మోడెం చంద్రమోహనరెడ్డి (11-సం॥) ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోగల బుచ్చిరెడ్డిపాళెంలో II వ ఫారం చదువుతున్నాడు ఈ నెల 4 వ తేదీన స్నేహితులకు ఇంకొకరి సైకిళ్ళపై వెనుకకూర్చొనిపోతూండగా ఇచ్చటికి 2½ మైళ్ళ దూరంలో రేవాల సమీపంలో బస్సు ఢీకొనింది చంద్రమోహనరెడ్డికి ప్రమాదమైన దెబ్బలు తగిలాయి రాత్రి 11 గంటలకు ఆసుపత్రిలో మరణించాడు.

నూజివీడు బంజరుసత్యాగ్రహ సంసిద్ధత. పేదలకు మార్గదర్శి

ముసునూరు విజయోత్సవ సభలో శ్రీ రాజగోపాలరావుగారి ప్రశంస

ముసునూరు, అక్టోబరు 11

బంజర్ల పంపకానికి పేదలు జరుపుతున్న పోరాటం సుప్రధ్రూపంగ్రహణలకు జరిగే పోరాటంలో అంతర్భాగం. నూజివీడు తాలూకా బంజరు సాగుదార్లు తమ బ్రహ్మపోరాట పటిమతో చివరకు సత్యాగ్రహానికి సిద్ధమై బంజరుభూములకు పట్టాలను సాధించగల్గారు తమూర్గాన్ని పేదలంతా అనుసరించి భూసంస్కరణలనుకూడా సాధించగలం" అని 'విశాలాంధ్ర' సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు నూజివీడు తాలూకా ముసునూరులో నిన్న రాత్రి జరిగిన బంజరు సాగుదార్ల విజయోత్సవాన్ని ప్రారంభిస్తూచెప్పారు

ముసునూరు, చింతలపల్లి, గోపవరం, కాట్రేనిపాడు బంజరుసాగుదార్ల సంఘాల ఆధ్వర్యాన సభజరిగింది తాలూకా బంజరుసాగుదార్ల సంఘాధ్యక్షులు శ్రీ దాసరి సాగభూషణరావుగారు సభకు అధ్యక్షత వహించారు. సభకుమందు 500 మంది బంజరుసాగుదార్లు చింతలపల్లి, ముసునూరు గ్రామములలో బ్యాండు మేళాలతో గొప్ప వూరేగింపు జరిపారు బహిరంగసభలో కి వేలమంది వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

సభను ప్రారంభిస్తూ శ్రీరాజగోపాలరావుగారు యిలా చెప్పారు:

"నూజివీడుతాలూకా బంజరు సాగుదార్లు దృఢంగా నిలబడి సత్యాగ్రహానికి సిద్ధమై బంజర్లకు పట్టాలు సాధించుకున్నందుకు అభినందిస్తున్నాను. ఈ పోరాటం ఇటీవల జరిగిన పేదల పోరాటాల్లో చారిత్రాత్మకమైనదిగా నిలుస్తుంది. ఇక్కడ పేద్యతద్వారా పరిణతి సుప్రధానంగా జరిగేందుకు వీలుకలదని ఆశిస్తున్నాను. అధికారులలోవున్న కొందరు మంత్రులు ధనవంతులు అక్రమ కృషిచేసి పేదలకు పేదలయెడ సానుభూతి లేనందున, బంజర్లను దక్కించుకోడానికి పేదలు అనేక కష్టనష్టాలకు గురికావలసి వస్తూంది. వారు తమ జీవిత పరిస్థితులను మార్చుకోడానికి నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల వలె ఐక్యంగా పోరాడాలి"

తొలుత సభాధ్యక్షులు శ్రీ దాసరి సాగభూషణరావు గారు బంజరు సాగుదార్ల పుణ్యమాన్నిలా సమీక్షించారు.

"తాలూకాలో వున్న 42 వేలకుల బంజరు సాగుదార్లను ఐక్య పర్చడానికి తాలూకా బంజరు సాగుదార్ల సంఘం కృషిచేసింది. సాగుదార్లు బంజర్లను ఆక్రమించడానికి స్థానిక భూస్వాములకు పట్రులను, పోలీసులను నిర్బంధాన్ని ఎదిరించి పోరాడాయి. తోటి సాగుదార్ల రక్షణార్థం ప్రక్క గ్రామాల బంజరు సాగుదార్లు అండగా నిలబడి పోరాడి పేదల ప్రజల సౌహార్దతను ప్రదర్శించారు. ఇప్పటికి మొత్తం 10 వేల ఎకరాల బంజర్లను పేదలు ఆక్రమించి సాగుచేస్తున్నారు. గడచిన సెప్టెంబర్ నెలలో 8 వేల ఎకరాల అడవిబంజర్లు సాగులోకి తేబడ్డాయి, కొందరుకార్మికులు కూలీలు, భూస్వాములు అడ్డంకులు కలిగించకపోతే మరో 2 వేల ఎకరాలు సాగులోకి వచ్చేవి వివిధ గ్రామాలలో మొత్తం 700 మంది సత్యాగ్రహానికి సిద్ధమై సాగుదార్ల స్థాయిమైన కోర్కెలను సాధించగల్గారు. సాగుదార్లు తమ ఐక్యతను యిలాగేకొనసాగిస్తూ రావాలి"

సాగుదార్ల ఉద్యమం జరుపుదామనడానికి తోడ్పడిన పంచాయతీల అధ్యక్షులకు, దిన పత్రికలకు శ్రీ సాగభూషణరావుగారు కృతజ్ఞతాభివందనాలర్పించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గురజాడ బాపనయ్యగారు విజయాన్ని సాధించిన బంజరు సాగుదార్లను అభినందిస్తూ సందేశాన్ని పంపారు. తాలూకా బంజరు సాగుదార్ల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కలగర సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ దారా సత్యనందంగార్లు మాట్లాడిన తర్వాత ఏలూరు కనకారావు వందనాలర్పించగా సభ ముగిసింది

చీఫ్ ఇంజనీర్‌తో హైవేస్ కార్మిక నాయకుని భేటీ

అపరిష్కృత సమస్యలనివేదన

విజయవాడ, అక్టోబరు 18

ఆంధ్రప్రదేశ్ హైవేస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. గోపాలకృష్ణమూర్తిగారు హైవేస్ చీఫ్ యంజనీరు నిన్న యర్రకుడి కలుసుకొని రాజమండ్రి, ఏలూరు, కృష్ణా, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు రహదారి పక్కన జిల్లాలలోని హైవేస్ కార్మికుల అపరిష్కృత సమస్యలను నివేదించారు.

ఈ సందర్భంగా హైవేస్ మంత్రి శ్రీ ఆర్. పట్టాభిరామారావు (కేంద్ర వర్కర్స్) ఏలూరు, విజయవాడ, కృష్ణా జిల్లాల డివిజనల్ యంజనీర్లు జరిపిన జరిపారు.

చీఫ్ ఇంజనీరు జరిపిన చర్చలకు శ్రీ ఆర్. పట్టాభి, ప్రధాన కార్యదర్శి, శ్రీ యర్రమన్నుగుడెరాని వర్కర్సు సమితి కార్యదర్శి శ్రీ కె. కోటేశ్వరరావు, మరి కొందరు నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర కార్మికశాఖ నిబంధనలు కేంద్ర కార్మికశాఖ నిబంధనలు ఏలూరు, విజయవాడ, కృష్ణా జిల్లాల డివిజనల్ యంజనీర్లు జరిపిన జరిపారు.

చీఫ్ ఇంజనీరు జరిపిన చర్చలకు శ్రీ ఆర్. పట్టాభి, ప్రధాన కార్యదర్శి, శ్రీ యర్రమన్నుగుడెరాని వర్కర్సు సమితి కార్యదర్శి శ్రీ కె. కోటేశ్వరరావు, మరి కొందరు నాయకులు పాల్గొన్నారు.

(ఆగస్టు 28 న హైవేస్ కార్మికులు 15 రోజుల్లో (పరిష్కరించకపోతే) చీఫ్ ఇంజనీరు సెలవు కోరారు)

కార్డు, ఎలవెన్సు, కాంటీనుసబ్సిడీలు కలుగుతాయి, గవర్నమెంటు, చీఫ్ యంజనీరు నిర్ణయం మేరకు ఆయా జాతి కార్మికుల్ని పర్మనెంటు చేయడం కుదిరేటట్టుగా చీఫ్ యంజనీరు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆయా శాఖల్లో ఉన్న కార్మికులందరికీ కట్టుబడి అమలు చేయిస్తున్నారు. బ్రోర్సు తనిఖీలో వీరిని ఉపయోగిస్తున్నారు. ఇదంతా డిపార్టుమెంటుకు సంబంధించిన పని. దీనిపుడు గ్యాంగు సోటబుల్‌లో క్రొత్తగా ఒక పని ఇలా చేయించకూడదని తేలినప్పుడు ఎందుకు చేయించాలి? ఒక పేర చేయిస్తే, ఈ రూపంలో ఒకర్ని ఎందుకు చూపరు?" అని శ్రీ గోపాలకృష్ణమూర్తి ప్రశ్నించారు.

ఈ విషయాలపై ఏ యింజనీరూ సరైన సమాధానాన్ని యివ్వలేదు

"చీఫ్ యింజనీరూ, ప్రభుత్వమూ రుచిచేసుకున్నట్లుగా, జి.వో ల డివిజన్లలో అమలు జరగవు ఇందుకు ఉదాహరణగా కనీసవేతనాలపై డివిజనల్ యింజనీర్లు పెలబుచ్చిన సందేహాలపై 18-9-61 న చీఫ్ యింజనీరు ఖచ్చితంగా అమలుజరపాలని తెలియచేసినా అమలు జరగలేదు. 1958 లో ప్రభుత్వంనుండికాని, చీఫ్ యింజనీరు నుండికాని ఏవిధమయిన ఉత్తర్వులు లేకపోయినా రు 6 00 లు కనీసవేతనంగా దాన్ని తీసి యిచ్చివేయాలని 4-9-61 న చీఫ్ యింజనీరు పర్యక్యులర్ యిచ్చినా అది ఇంకా అమలు జరగలేదు."

దీనిపై వీటినివెంటనే అమలు పర్చాల్సిందిగా తమ సమక్షంలో హైదరాబాదు యింజనీర్లకు చీఫ్ యింజనీరుగారు చెప్పారు.

పైన తెలియజేసిన డివిజనులలో 22 మంది కార్మికుల గ్రాట్యూటీ విషయములో తమకు సంబంధించినంతవరకు (కేవలర్కిల్) సర్వీసుకొల్పు తెరచే పని పూర్తి కానున్నదనీ అందుకు తగు చర్యలు తీసుకుంటామని యింజనీర్లు చెప్పారు.

భద్రాచలం కెక్షనులోని పుల్లూర్ల 1955 నవంబరు నెల జీతాలు, రాజమండ్రి ఏజన్సీడివిజన్ మే నెల జీతంలో నెల 1 కు 20 ల తగ్గింపు, ఒంగోలు లారీ డ్రయివరునుండి రికవరీ చేసిన రూ. 127.9 లను, ఏలూరు డివిజన్ ఫోర్‌మన్ కు వెంటయ్యా తాలూకు జీతాలు వగైరా ఈ విషయాలపై డివిజనల్ యింజనీర్ల నుండి సమాధానాలు రాగానే చర్యతీసుకుంటామన్నారు

కర్మపాములో ఫోర్‌మన్‌గా పని చేస్తున్న శ్రీ ఎమ్. వెంకటేశ్వర్రావు గారు ఏజాడో రిపైరుకొనలేని విషయాన్ని కార్యదర్శి తెలియజేశారు. దీనిపై ఇతన్ని స్పెషల్ ఇంజనీర్ (ఇర్రిగేషన్) తో హైవేస్ చీఫ్ ఇంజనీరు పోల్చారు. ఇది సరికాదనీ, అర్హులైనవారి కనకాళం దొరికేందుకు వెంటనే రిపైర్ చేయాలనీ కార్యదర్శి కోరారు.

సిద్ధాంతం

సిద్ధాంతం "అభ్యుదయ కళాసమితి"కి ఈ క్రిందివారిలో నూతన కార్యవర్గము ఎన్నికయింది. శ్రీయుతులు ఎ అప్పారావు (అధ్యక్షులు), యం అమ్మిరాజు (కార్యదర్శి), ఎ. సోమేశ్వరావు (దర్శకులు).

వెనకబడిన తరగతుల సమావేశం

గుంటూరు, అక్టోబరు 16

గుంటూరుజిల్లా వెనకబడిన తరగతుల సంఘం గుంటూరులోని జనతా కాలేజిఆవరణలో ఇటీవల శ్రీ కె.ఎస్. నారాయణస్వామి అధ్యక్షతను సమావేశం జరిపింది.

జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ కె.బి.ఎస్. రావుగారు మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రి చేతిలోనున్న శాఖలలో మాత్రమే కమ్యూనల్ జి.ఓ. అమలు జరుపబడుతున్నదని, మిగిలినశాఖలలో కూడా వెంటనే అమలు జరిపించాలని కోరారు. హాస్టలులోని విద్యార్థులకు ప్రస్తుతం యిస్తున్న గ్రాంటు రు 18లు చాలడంలేదని, దానిని రు 20 లకు పెంచాలని కోరారు.

శ్రీ చి పూర్ణచంద్రరావు, శ్రీ పి. వెంకటేశ్వరశాస్త్రి, శ్రీ వి వెంకటేశ్వరరావుగార్లుకూడా మాట్లాడారు శ్రీ యం పోండురంగారావుగారు వందన సమర్పణ చేశారు. (వి. వి)

రజక సంఘస్థాపన

కైకలూరు, అక్టోబరు 10

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా పెదగూడెం రజకులు శ్రీ పోన్నం బాపనయ్యగారి అధ్యక్షతను సమావేశమై తమ క్రింది వారితో సంఘాన్ని ఏర్పాటుచేశారు

అధ్యక్షులు శ్రీపోన్నంబాపనయ్య, ఉపాధ్యక్షులు శ్రీపోలిమెట్ల నాగేశ్వరరావు, మరో ముగ్గురు సభ్యులు. సమావేశానికి ప్రదేశ్ రజకసంఘం నాయకులు శ్రీపల్లూరిపిరిపాలరావుగారధ్యక్షత వహించారు.

సహకార సప్తాహంలో నాటికల పోటీలు

కర్నూలు, అక్టోబరు 8

అఖిలభారత సహకార సప్తాహోత్సవాల (ర-11-61 నుండి 11-11-61) సందర్భంగా కర్నూలుజిల్లా సెంట్రల్ బ్యాంకులోపల నాటికలపోటీలను ప్రకటించారు. ప్రవేశరుసుము రు 5/- లు దరఖాస్తులకేసు ఆఖరుతేదీ అక్టోబరు 28 నియమావళికి సప్తాహకమిటీ పేర సెంట్రల్ బ్యాంకు, కర్నూలు వ్రాయవచ్చు.

విజయవాడ విశేషాలు

పోలీసుశాఖ శతవార్షికోత్సవాలు

అక్టోబరు 21న జరపనిర్ణయం

విజయవాడ, అక్టోబరు 18

పోలీసుశాఖ శతవార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 21 వ తేదీన విజయవాడలో కృష్ణాజిల్లా పోలీసు ఆటలపోటీలు జరుపడానికి నిర్ణయించినట్లు కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. ఇ. రెడ్డిగారు తెలియజేస్తున్నారు

ఈ సందర్భంలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతను బహిరంగసభ కూడా జరుగుతుంది

1861 సంవత్సరంలో భారత పోలీసు చట్టం అమలులోకి వచ్చింది అందువలన ఈ ఉత్సవాలు జరుపుతున్నారు.

అఖిలభారత చదరంగం పోటీలు

విజయవాడ, అక్టోబరు 18

హైదరాబాదులో ఈ సంవత్సరం డిసెంబరునెలలో జరగబోవు అఖిలభారత చదరంగం ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనుటకు ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులుగా ఈ క్రింది వారిని రాష్ట్ర చదరంగ సంఘం కార్యనిర్వాహకవర్గం నిర్ణయించింది.

శ్రీయుతులు డి వి రంగారావు, జి. కుటుంబరావు, వి జి కె. మూర్తి; వి. విశ్వనాథశాస్త్రి, రిజర్వుగా శ్రీ పి తిలక్‌గార్లు

ఈ కార్యవర్గ సమావేశం మొన్న యిచ్చట జరిగింది శ్రీ జి ఎస్. దీక్షిత్‌గారు ఆలిండియా ఆటగా మొగా పోటీల్లో పాల్గొంటారు

"కవిరాజ" పత్రిక అష్టమ వార్షికోత్సవం

విజయవాడ, అక్టోబరు 18

"కవిరాజ" పత్రిక అష్టమ వార్షికోత్సవసభ డాక్టర్ పై సూర్యనారాయణరావుగారి అధ్యక్షతను ఇటీవల ఇచ్చట జరిగింది

ఆయుర్వేదాచార్య శ్రీ శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సభను ప్రారంభించారు.

"కవిరాజ" పత్రిక కృషిని గురించి సభలో పలువురు ప్రసంగించారు

సంపాదకులు శ్రీ కవిరాజకొలాపూడి గారు వందన సమర్పణ చేశారు.

తపాలు

ఆపివేసిన తెలంగాణా హైస్కూలు విద్యార్థుల పరీక్ష ఫలితాలు

ఆర్యా,

మల్లికార్జున్ హైస్కూల్ విద్యార్థుల మార్చి, ఏప్రిల్ 1961 పరీక్షలలో కాపీ కొట్టారనే నెపంతో నిజామాబాదులో 50 మంది విద్యార్థులని, ఇంకా ఖమ్మంమెట్టు తదితర పాఠశాలలలోని విద్యార్థులని పరీక్షాఫలితాలను ఆపారు కాపీ ఎవరో కొంతమంది విద్యార్థులు కొడితే అది అందరులో ఉన్న మొత్తము విద్యార్థుల జీవితాలు నాశనం కావల్సివస్తున్నది. అట్టి ఘటనలను వెంటనే విచారించి ఫలితము తెల్పితే బాగుండేది ఆలస్యము చేయడము వలన అందులోఉన్న తెలివిగల విద్యార్థుల, పేదవిద్యార్థుల జీవితము ధ్వంసము అవుతుంది

ప్రభుత్వము వారికివిషయమై వీరా ఒక నిర్ణయం తెలపడం అవసరం ఇలా ఏటికీ జరుగనందువలన కాదు సందిగ్ధావస్థలో పడి బాధపడుతున్నారు జూనియర్ లో ఫలితాలు వెల్లడైతే ఆగస్టులో ఆ విద్యార్థులను సంజాయిషీ అడిగారు దానికి జవాబుపంపితే ఇంతవరకు తిరిగి నిర్ణయము ప్రకటించలేదు కొంతమంది ఉపాధ్యాయులు పోట్లాడుకొని ఇలా విద్యార్థులజీవితాలతో ఆటలాడకూడదని కారణమయిన పాఠశాలలు కూడ లేకపోలేదు. విద్యార్థులు అటు ఇంటిలో, ఇటు ప్రజలలో అవమానానికి, బాధకు గురికావలసి వస్తుంది కావున ప్రభుత్వం వెంటనే ఫలితాలను తెలిపి న్యాయం చేయాలని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,

యం వి నర్సింహారెడ్డి,

ప్రధాన కార్యదర్శి,

అఖిల తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘం.

కందుకూరు మలేరియా హెల్త్ ఇన్‌స్పెక్టరు దులడగములు

ఆర్యా,

కందుకూరు మలేరియా సబ్‌యూనిట్టులో సెలక్షన్ గ్రేడు హెల్త్ ఇన్‌స్పెక్టరుగా పని చేయుచ

వర్షాధిక్యతవల్ల దేవరకొండ తాలూకాలో ఇళ్లు నేలమట్టం

ఒక్క దేవరకొండలోనే లక్ష రూపాయల నష్టం

నల్లగొండ, అక్టోబరు 15

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో ఈనెల 6, 7 తేదీలలో విపరీతమైన వర్షంపడి దాదాపు చెరువులు, కుంటలు అన్నీ నిండినవి అధిక వర్షాలవల్ల పైన్లు జారిపడ్డవి. తాలూకాలోని అన్ని గ్రామాలలో మట్టితోకట్టిన ఇండ్లుకూలి నేలమట్టమైనవి. దేవరకొండ పట్టణంలోనే 800 ఇండ్లవరకు కూలి పేదవారికి నిలువనీడగూడలేకుండా పోయింది. ముప్టిపల్లి, పమ్నూరు, నాంచల్లి, చింతపల్లి, పగర్లపల్లి, కుడియాగొరవరం తదితర అనేక గ్రామాలలో ఇరవై, పాతిక చొప్పునఇండ్లుకూలిపోయినట్లువార్తలు అందినవి. దేవరకొండ పట్టణంలో జరిగిన నష్టం లక్షరూపాయల వరకు వుంటుందని అంచనా

10 నెలల జీతాలురాని గ్రామ మోతాదులు

కత్తులపల్లి, అక్టోబరు 18

మధిరతాలూకా తల్లాడ రివెన్యూ పరిధిక్రింద గ్రామ మోతాదులకు 10 నెలల నుండి జీతాలు రావడంలేదు. వారి జీతం నెలకు రు. 6 లు మాత్రమే. తాలూకా చివరి గ్రామాలనుండి మోతాదులు స్వయంగా తాలూకా ఆఫీసుకు వచ్చి జీతం తీసుకోవలసివస్తున్నది. దూరప్రాంతాలనుండి వచ్చేవారికి రు. 10 లు బస్ చార్జీలు అవుతున్నాయి. పైగా ఆయా గ్రామ మోతాదు లైట్లు గుర్తింపు సౌకర్యాలు తెచ్చుకోవాలి సాక్షులు దొరకక కాలాయిబ్బందులు పడవలసివస్తున్నది. జీతాలవిషయమై తాలూకా ఆఫీసులో అడిగితే పట్వారీల ద్వారా పంపుతామంటున్నారు మీరి ద్వారా పంపినా మొత్తం జీతం అందుతుందనే ఆశ కనబడటంలేదు పట్వారీలు తమ పద్దతు డబ్బు రాలేదంటున్నారు (వి. వి)

హైద్రాబాద్‌లో నేరాల సంఖ్య తగ్గుతున్నట్లు పోలీసు కమిషనర్ ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 15

1959, 60 సంవత్సరాలతో పోల్చితే 1961 లో అన్నిరకాల నేరాల సంఖ్య తగ్గిపోతున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్ పి. భట్టార్ నిన్నవిశ్వకోశపత్రికాగోష్ఠిలో తెలియజేశారు

1959 జనవరి - సెప్టెంబరు నెలల మధ్య నేరాలసంఖ్య 2 617;1960లో ఈ సంఖ్య 2,585, 1961 లో 1640 అని శ్రీ భట్టార్ చెప్పారు. అలాగే నేరాలను పట్టుకోవడంలో కూడా అభివృద్ధికన్పడిందని ఆయన అన్నారు.పట్టుకున్న నేరాలసంఖ్య 62 శాతం వుంటుందన్నారు. (వి. వి)

కాచిగూడా - మన్మాడ్ రైలుబళ్ళ రాకపోకల తగ్గింపు

హైద్రాబాద్, అక్టోబరు 15

మహారాష్ట్రా ప్రాంతంలో వరదల మూలంగా సెంట్రల్ రైల్వేలోని కాచిగూడా - మన్మాడ్ మీటరుగేజి సెక్షనులో రైళ్ళ రాకపోకలను తగ్గించారు రైల్వేలైను కూడు పడేవరకు సికింద్రాబాద్ - మన్మాడ్ లైనుపై నడిచే ఎక్స్ ప్రెస్, పాసింజర్ బళ్ళన్నీ కాచిగూడా,సున్నాబ్లేక్, కాంకేడ్ లైనుపై నడుస్తాయి.

ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం

హైద్రాబాద్, అక్టోబరు 15

1961 మార్చి - సెప్టెంబరు పరీక్షల్లో ఉత్తీర్ణులైన పట్టభద్రులకు డిగ్రీల ప్రదానం చేసుటానికి ఉస్మానియా యూనివర్సిటీ వచ్చే స్నాతకోత్సవం 1961 డిసెంబరు మూడవ వారంలో జరగవచ్చు. తేదీ నిర్ణయం తరువాత ప్రకటిస్తారు. (వి. వి)

దసరా సందర్భంలో షాపులు పనిచేసే వేళలు

హైద్రాబాద్, అక్టోబరు 15

ఈనెల 14 నుండి 19 వరకూ కొట్లు తెరచే వేళ, క్లోజ్‌వేళకు సంబంధించిన నిబంధనలనుండి ప్రభుత్వం షాపులను, తదితర వర్తక సంస్థలను మినహాయించింది షాపుల్లో పనిచేసేవారికి 30 వ తేదీన జీతం మీద సెలవు యిస్తారు.

మహబూబ్‌నగర్‌లో రెండంతస్తుల భవనము కూలిన ఫలితంగా 7 సంవత్సరాల కుర్రవాడు చనిపోయాడు.

అమెరికా, బ్రిటిష్ ఉమ్మడి వైమానిక విన్యాసాలు

కొలరాడోస్ప్రింగ్స్ (అమెరికా), అక్టోబరు 15

అమెరికా ప్రభుత్వమూ, బ్రిటిష్ ప్రభుత్వమూ కలిసి ప్రస్తుతం చాలాపెద్ద ఎత్తున వైమానిక విన్యాసాలు సాగిస్తున్నాయి పశ్చిమ రాజ్యాలు ఇంత పెద్ద ఎత్తున ఇదివరకెన్నడూ వైమానిక విన్యాసాలు జరపలేదని అధికారులు అంటున్నారు. రెండుదేశాలవిమానాలూ వందలాదిగా ఇందులో పాల్గొంటున్నాయి.

ఈ విన్యాసాల సందర్భంలో 'బి - 52' రకం అమెరికా భారీ బాంబర్ విమానం ఎనిమిదిరుండి సిబ్బందితోసహా అట్లాంటిక్ మహాసముద్రంలో నేడు కూలిపోయింది

సింహళ గవర్నర్ జనరల్ టాసూర్ ఉత్సవాల సందర్భంలో ఏర్పాటైన చిత్రప్రదర్శనను తిలకించారు.

తండ్రి ఆదాయం	స్కాలర్ షిప్పుల సంఖ్య	స్కాలర్ షిప్పుల్లో	దుస్తులతో సహా	మొత్తం
రు. 200 (నెలకు)	16	1900	రు 300	2,200
రు. 400 ,,	17	1425	300	1,725
రు. 600 (సంవత్సరానికి)	17	950	—	950
రు 1,000 (నెలకు)	17	475	—	475

వివిధ పథకాలలో ఉద్యోగ గ్యారంటీ

శ్రీ జయప్రకాశ్ కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15

పబ్లిక్ కర్యక్రమ విస్తారంగా సాగే గ్రామీణ పారిశ్రామిక కార్యక్రమంలోనూ, విద్యాసంబంధిత కార్యక్రమాలలోనూ ఉద్యోగ గ్యారంటీ యివ్వాలని గ్రామీణ పేదవర్గాల సంక్షేమ పరిశీలనా సంఘం సూచించింది.

ఈ సంఘానికి అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ. సంఘంలో సభ్యులు ఎనిమిదిమంది.

దేశంలో సమాజాభివృద్ధి పథకాలు, పంచాయతీరాజ్య సంస్థలు ఎలా అమలు జరుగుతున్నాయో, అవెంత వరకు గ్రామీణ ప్రజల్లోని పేదవర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడుతున్నాయో పరిశీలించి, ఉన్న మేరకు అభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయాన్ని ఈ పేద వర్గాలకు లాభం చేకూరేటట్లు వినియోగపడేటట్లు చర్యలను సూచించడం ఈ సంఘం పని.

భారతీయ సమాజంలోని కుల తత్వాన్ని నిర్మూలించనిదే ఇది సాధ్యం కానది ఈ సంఘం అభిప్రాయపడింది

జాంబక్సిక ఆదాయం రు 1,000 కన్నా తక్కువ వచ్చే కుటుంబాన్ని పేదవర్గంగా ఈ సంఘం నిర్వచించింది సంవత్సరానికి రు. 500 ల లోపు ఆదాయం వచ్చేకుటుంబాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది

ఏడాదికి రు 250 లకన్నా తక్కువ ఆదాయం వచ్చేవారిని "అనాథలుగా" నిర్వచించింది వారి సంక్షేమానికి పంచాయతీ రాజ్య సంస్థలో బాధ్యత వహించాలని చెప్పింది.

ఈ సంఘం తయారుచేసిన నివేదికను కేంద్ర సమాజాభివృద్ధి శాఖకు సమర్పించారు దీనిని ఇప్పుడు మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది.

లఘు పరిశ్రమల యాంత్రీకరణ

అంతర్జాతీయ సదస్సుసూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

లఘుపరిశ్రమలను యాంత్రీకృతం చేయాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ "లఘుపరిశ్రమల చేతివృత్తుల సాంకేతిక"సమావేశంసూచించింది ఈ సమావేశానికి సింహళ, భారత, ఇజ్రాయిల్, జపాన్ ప్రతినిధులు హాజరైనారు

ఈ యాంత్రీకరణ, అభివృద్ధి చెందుతున్న దేశాలలో దశలవారీగా జరగాలని సమావేశం అభిప్రాయ పడింది సంప్రదాయంగా వస్తున్న చేతివృత్తులను రక్షించి, అభివృద్ధి చేయాల్సివుందని కూడా సమావేశం చెప్పింది. ఇందుకు సహకారపద్ధతి ఎంతో తగినదని అభిప్రాయపడింది

ఆరు కంపెనీలకు పెట్టుబడులు జారీ

న్యూఢిల్లీ, అక్టోబరు 15

పెట్టుబడులు జారీచేసే ప్రభుత్వ శాఖ కంట్రోలర్ రు 8 14 కోట్ల మేరకు 6 కంపెనీలకు పెట్టుబడి జారీ చేయడానికి అనుమతించారు ఈ అనుమతి కాలపరిమితి ఒక్కొక్క పరిశ్రమవిషయంలో 12 నెలలు వుంటుంది.

కమ్యూనిస్టుపార్టీపై 'జమీన్‌రైతు' నిందలు

లేగుంటపాడు, అక్టోబరు 15

"లేగుంటపాడు కమ్యూనిస్టు ప్రముఖుని క్రౌర్యం" అని ఈ నెల 13వ తేదీ సంచికలో "జమీన్‌రైతు" పత్రిక (నెల్లూరు) ప్రచురించిన అసత్యవార్తను ఖండిస్తూ లేగుంటపాడు కమ్యూనిస్టు శాఖ తరఫున శ్రీ గునపాటి రామచంద్రయ్యగారు యిలా వ్రాస్తున్నారు.

"స్వర్ణ బుజ్జయ్య అనే హరిజన స్త్రీని కమ్యూనిస్టు ప్రముఖుడు శ్రీ స్వర్ణ పెద్దయ్య,ఆతని తిమ్మడు స్వర్ణ బుజ్జయ్య తీవ్రంగా హింసించినట్లు "జమీన్ రైతు" 13-10-61 న ప్రకటించింది. "జమీన్ రైతు" పేర్కొన్న శ్రీ స్వర్ణ పెద్దయ్య, శ్రీ స్వర్ణ బుజ్జయ్య, శ్రీ కోటిరెడ్డి ఆదిశేషాద్రిరెడ్డి కమ్యూనిస్టులు కాదని లేగుంటపాడు వాస్తవ్యులందరికీ తెలుసు

ఎన్నికలు సమీపించుచున్న నేటి తరుణంలో యిట్టి పచ్చి అబద్ధాలను ప్రచారంలోకి తెచ్చి గ్రామాలలో కలుషితమైన రాజకీయాలను ప్రవేశపెట్టి పుణ్యశాలు పెంచడం తగదని "జమీన్ రైతు" పత్రికాధిపతులను కోరుకున్నాను లేగుంటపాడులో జరిగిన ఘటనలో కమ్యూనిస్టు పార్టీకిగాని, వ్యక్తిగతంగా కమ్యూనిస్టు సభ్యులకుగాని ఏమాత్రం సంబంధం లేదు. పైవారు కమ్యూనిస్టులని అనుమానింపబడుతున్నట్లు వ్రాసిన కొన్ని పత్రికల తప్పుడు వార్తలనుకూడా ఖండిస్తున్నాను"

భారత - సింహళ వర్తక చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15

సింహళ వాణిజ్యమంత్రి ఇంగరత్న నాయకత్వాన ఆయనకు సభ్యులుగల వర్తక ప్రతినిధివర్గమొకటి సింహళం నుండి నేటిరాత్రి యిక్కడికి వచ్చింది భారత - సింహళ వర్తకాభివృద్ధి విషయమై భారత ప్రభుత్వంతో వీరు చర్చలు జరుపుతారు

దేశంలో వివిధ వృక్ష జాతుల సేకరణ

కేంద్రసంఘ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 15

దేశంలోని కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో వివిధ వృక్షజాతుల సేకరణకై అదనపు స్కాలర్‌షిప్పులను, సీనియర్ రీసెర్చి ఫెలోషిప్పులను ఏర్పాటు చేయాలని మొన్న శుక్రవారంనాడు ఇక్కడ సమావేశమైన జీవశాస్త్ర విషయ పరిశీలన కేంద్ర సలహా సంఘం సూచించింది. ఈ సంఘ సమావేశానికి కేంద్ర శాస్త్ర పరిశోధనాశాఖ మంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి అధ్యక్షతవహించారు

డాక్టర్ చంద్రశేఖర్ చికాగోనుండి ఢిల్లీకిరాక

న్యూఢిల్లీ, అక్టోబరు 15

ప్రఖ్యాత ఖగోళ-భౌతికశాస్త్రవేత్త డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ రేపిక్కడికి రానున్నారు ఈయన ప్రస్తుతం చికాగో

అమెరికాలో కోరాడ బృందం

కరోలైన, వర్జీనియా రాష్ట్రాల పర్యటన సమాప్తి

ఫ్రెడరిక్స్‌బర్గ్(అమెరికా)అక్టోబరు15

శ్రీమతి ఇంద్రాణి రేహామాన్ నాయకత్వాన భారత ప్రభుత్వం పంపిన సంస్కృతి ప్రదర్శనబృందం (కోరాడ బృందం) అమెరికాలోని కరోలైన, వర్జీనియా రాష్ట్రాలను పర్యటించి, చికాగో నగరానికి పయనమయ్యారు

కరోలైన రాష్ట్రవిద్యామంత్రి శ్రీ వాల్టర్ రిచర్డ్సు అధ్యక్షతను కరోలైన విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శ్రీ కోరాడ, శ్రీమతి ఇంద్రాణి తమ బృందంతో కలసి నాట్యప్రదర్శన లిచ్చారు. విద్యామంత్రి శ్రీ రిచర్డు భారతీయ సంస్కృతిని అభినందిస్తూ వేసుకొనుటకుతగ్గప్రదర్శనము లెంతయో ఉపయుక్తములని వక్కాణించారు.

శ్రీమతి యింద్రాణి కూచిపూడి నాట్యములో తలమానికమగు "మండూకశబ్దం" "భామాకలాపం"లో భావలేఖార్థములు, బాలగోపాల తరంగ నృత్యములు ఎంతో నిపుణంగా ప్రదర్శించింది.

శ్రీ కోరాడ ప్రళయతాండవ నృత్యము చిత్ర విచిత్రగతులతో ప్రేక్షకులను భయ కంపితము గావించినది దశావతార నృత్యంలో వివిధ అవతారములు పోతభాత ప్రకటనలు, మహిషాసుర మర్దనలో మహిషుని పాత్ర మిక్కిలి ఆకర్షించినవి. శ్రీమతి యింద్రాణి భరతనాట్యం, ఒడిస్సి నృత్యం చేసింది.

ఈ బృందము వర్జీనియా రాష్ట్ర రాజధాని రిచ్‌మండ్ చేరుకొంది. రిచ్‌మండ్ మేయరు శ్రీ హెన్రినికల్సన్ భారత కళాకారులకు స్వాగతం పలుకుచూ వారి నృత్య ప్రదర్శనములు చూచుట కెంతయో కుతూహలముతో నున్నామని తెలిపారు. బాస్కింగ్‌టన్ సేమనల్ ఆడిటోరియంలో శ్రీ కోరాడ, శ్రీమతి యింద్రాణి కూచిపూడి నాట్యములను ప్రహ్లాద చరిత్ర, మోహిని భస్మాసుర, అర్ధనారీశ్వర నృత్యం చేశారు.

కరోలైన, వర్జీనియా రాష్ట్రములలో ప్రదర్శనములు ముగించుకొని చికాగో నగరమునకు ఈ బృందము వెళ్లింది.

ప్రత్యేక రాష్ట్రం కావాలని కొండజాతులవారి ప్రదర్శన

అక్టోబరు 24న జరపాలని కొండజాతి సదస్సు నిర్ణయం; అరుగురు శాసనసభ్యుల రాజీనామా

షిల్లాంగ్ అక్టోబరు 15

కొండజాతులున్న ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని కోరుతూ అస్సాం రాష్ట్రమంతటా ఈనెల 24 న ప్రదర్శనలు జరపాలని కొండజాతి ప్రజల సదస్సు నిర్ణయించింది

ఈ ప్రదర్శనలు, ఊరేగింపులు, షిల్లాంగ్‌లో సార్వజనీనసమ్మె, అస్సాం శాసనసభ మిగతా సంస్థలనుండి కొండజాతిప్రజల ప్రతినిధులు రాజీనామా యివ్వడం మొదలగు రూపాలలో జరపాలని నిర్ణయించారు.

ఈ నిర్ణయానుసారం శాసనసభలోని 15 మంది కొండజాతి ప్రతినిధులలో ఆరుగురు రాజీనామా ఇచ్చారు.

అస్సామిని రాష్ట్రాలలో అధికార భాషగా ప్రకటిస్తూ శాసనసభ బిల్లును ఆమోదించినది గత అక్టోబరు 24 నాడే ఈ తేదీనుండి తమ రాజీనామా అసెంబ్లీకి వస్తుందని పైశాసనసభ్యులు ప్రకటించారు.

బీహారు కాంగ్రెస్ ముఠాతగవులు

పాట్నా, అక్టోబరు 14

బీహారు కాంగ్రెస్‌లో మంత్రివర్గం గ్రూపుకు, దానికి వ్యతిరేకంగావున్న గ్రూపుకు మధ్య రాజీసంప్రతింపులు నేడు విఫలమయ్యాయి. ఉభయ పక్షాల ప్రతినిధులు రేపు మళ్ళీ సమావేశమవుతున్నారు అప్పటికీ రాజీ కుదరకపోతే ప్రదేశ్ ఎన్నికల కమిటీకి రెండు వేరువేరు అభ్యర్థుల జాబితాలు సమర్పింపబడతాయి

షాంబేకు ఐరాస లొంగుబాటు

యుద్ధవిరమణ ఒప్పందం షరతులకు కాంగో ప్రధాని అదౌలా నిరసన

లియోపోల్డ్‌విల్లే, అక్టోబరు 15

కాటంగాలో ఐరాస అంతిమంగా చేసుకున్న ఒప్పందం షాంబేస్థానాన్ని బలపరచిందని, కాటంగా వేర్పాటును తనస్వంత మార్గాలద్వారా అంతంచేసే హక్కును కాంగో ప్రభుత్వం ఉంచుకొంటుందని నేడొక ప్రకటన వెలువడింది

ఈవిషయాన్ని కాంగోలోని ఐరాస అధిపతి స్టూర్‌లిన్నర్‌కు కాంగో ప్రధాని సిరిల్లీ అదౌలా స్వయంగా తెలియజేసినట్లుప్రభుత్వ ప్రకటన తెలిపింది శుక్రవారం నాడు ఐరాస, కాటంగా సంతకాలు చేసిన అంతిమ యుద్ధవిరమణ ఒడంబడికలోని నిబంధనలపట్ల అదౌలా ఆందోళన వెలిబుచ్చినట్లు ప్రకటన పేర్కొన్నది. స్టూర్ లిన్నర్‌తో అదౌలా నేడు రెండు గంటలపాటు సంభాషణలు జరిపారు.

కొత్తగా చేసుకొన్న యుద్ధవిరమణ ఒడంబడిక పరిస్థితిని యుద్ధాన్నూర్వస్థితికి మళ్ళించడమే కాక, అంతర్గత దాడులను ఎదుర్కొనడానికి కాటంగాకు హక్కు యిస్తున్నదని ఇక్కడి పరిశీలకులు అన్నారు.

విదేశీ సైనికులను తొలగించాలనే భద్రతామండలి తీర్మానం ప్రస్తుత యుద్ధవిరమణ ఒడంబడికలో లేనప్పటికీ ఆ తీర్మానం అమలుజరపాలన్న ఐరాస నిర్ణయంలో మార్పులేదని ఐరాస ప్రతినిధి ఒకరు ఇక్కడ అన్నారు యుండోలాలో ఇంతకుముందు షాంబేతో చేసుకొన్న ఒప్పందంలో ఆ తీర్మానం ప్రస్తావించబడిందని, ఇప్పుడు చేసుకొన్న ఒప్పందం మొదట ఒప్పందానికి అనుబంధంగా ఉంటుందని ఆయన వివరించారు.

"షాంబేకు విజయం"

న్యూయార్క్, అక్టోబరు 15

ఐరాస, షాంబే తాజాగా చేసుకొన్న ఒప్పందం మరతులు షాంబేకు విజయమని ఇక్కడ వ్యాఖ్యానిస్తున్నారని పి టి ఐ విలేకరి వ్రాస్తున్నాడు

కనీసం కాటంగాలోని విమానాశ్రయాలను కాంగో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంచుతామని తాను ఇచ్చిన హామీని ఐరాస అమలు జరపడం సాధ్యంకానది అంటున్నారు.

షాంబేకు విస్తృతమైన మినహాయింపులు యివ్వడం చాలమంది ఐరాస అధికారులకు ఆశ్చర్యం కలిగించిందని 'న్యూయార్క్ టైమ్సు' పత్రిక వ్రాసింది. కిరాయి సైనికులను కాటంగానుండి వెళ్ళగొట్టాలన్న భద్రతామండలి నిర్ణయం ఒప్పందంలో ప్రస్తావింపబడలేదని పేర్కొన్నది.

ఇది ఇలా ఉండగా షాంబేకు సమర్థిస్తూ 'న్యూయార్క్ టైమ్సు'లో లేఖ వ్రాసిన ప్రొ॥ కిల్లెన్ ప్రభృతులను ఖండిస్తూ డా॥ రాల్ఫ్‌బంచ్ ఒక ప్రకటన చేశారు ఐరాస ఉపకార్యదర్శిగా డా॥ బంచ్ కాంగో సైనిక వ్యవహారాలకు బాధ్యత వహిస్తున్నారు.

కెన్నెడి 'శాంతిదళ' బండారం

గూఢచారులు, సామ్రాజ్యవాద ఏజంట్లు అయిన దళసభ్యులను దేశంనుంచి వెళ్ళగొట్టాలని నైజీరియా విద్యార్థుల డిమాండ్

లాగోస్, అక్టోబరు 15

అధ్యక్షుడు కెన్నెడి పనుపున "శాంతిదళం"పేరుతో నైజీరియాలో ప్రవేశించిన వలంటీర్లను దేశం నుండి వెంటనే వెళ్ళగొట్టాలని నైజీరియా విద్యార్థులు నేడిక్కడ ఒక సమావేశంలో ఏకగ్రీవంగా డిమాండ్‌చేశారు ఈ వలంటీర్లు గూఢచారులని, సామ్రాజ్యవాద ఏజంట్లని విద్యార్థులు ఖండించారు.

"శాంతిదళం" పై నైజీరియా అధ్యక్షుడు నామేధాజ్జల జారీ చేయాలని, వలంటీర్ల ప్రమాదకర స్వభావాన్ని గుర్తించి నైజీరియా అధ్యక్షుడు ఇతరఆఫ్రికాదేశాలనాయకులకు తెలియచేయాలనీ విద్యార్థులు తమతీర్మానంలో కోరారు

ఆఫ్రికన్లను అవమానపరుస్తూ ఒక మహిళావలంటీరు వ్రాసిన లేఖ బయటపడి పత్రికలు ప్రచురించడంతో విద్యార్థులు ఈనిరసనసభను ఏర్పాటుచేశారు పశ్చిమ నైజీరియాలోని ఇబదాన్‌లో ఉంటున్న ఈమహిళా వలంటీరు పేరు మరూరి మూర్గెరి మైకేల్ మూర్. ఇబదాన్ పట్టణం మురికివాడగానూ, అనాగరికంగానూ ఉన్నదని ఫిర్యాదు చేస్తూ, ఆమె అమెరికాలోని ఆత్మీయులకు వ్రాసిన జాబు ఎలాగో బైటపడింది. దాని కూడా నైజీరియా వార్తాపత్రికలు ఆదివారంనాడు ప్రకటించాయి ఆలేఖలో ఇలావుంది. "మాకు ఎంతో శిక్షణ ఇచ్చినప్పటికీ, ఈనగరములోపలి మురికిని, అనాగరిక జీవనపద్ధతులను ఎదుర్కొనడానికి మేము సిద్ధపడి ఉండలేదు

"మేము (వలంటీర్లు) తప్పించి అందరుకూడా పిఠపుల్లోనే నివసిస్తారు, వండుకుంటారు, అన్నుక్కుంటారు, పిఠపుల్లోనే శాలకృత్యాలను తీర్చుకుంటారు కూడా."

ఇబదాన్ విశ్వవిద్యాలయ కళాశాలలో ఉంటున్న ఆమెకనిపించడంలేదని, లాగోస్ (నైజీరియా రాజధాని) లోని అమెరికా రాయబార కార్యాలయంలో ఆశ్రయం పొందిందని తెలుస్తున్నది.

క్షమాపణ

కెన్నెడి 'శాంతిదళం నుంచి తాను యూనివర్సిటీకి చెందిన యెర్క్స్ అబ్జర్వేటరీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు శ్రీ చంద్రశేఖర్ ఢిల్లీ యూనివర్సిటీలోనూ, జాతీయ భౌతికశాస్త్ర పరిశోధనాలయంకద్దనూ ఉపన్యాసాలిస్తారు ప్రధాని నెహ్రూను, హుమాయూన్ కబీర్‌ను కూడా కలుసుకుంటారు.

రాజీనామా చేస్తున్నట్లు మైకేల్ మూర్ ఒక బహిరంగ లేఖలో తెలియజేసింది తనలేఖలో క్షమాపణను తెలియజేసింది ఈ బహిరంగ లేఖ ప్రతులు ఇబదాన్ విద్యార్థులకు పంచిపెట్టబడ్డాయి కాని బహిరంగ లేఖపై మైకేల్ మూర్ సంతకం లేదని ఇబదాన్ విద్యార్థి యూనియన్ ప్రకటించింది ఆమె త్వరలోనే అమెరికాకు ప్రయాణం కడుతుందని తెలుస్తున్నది.

బీహార్ వరద ప్రాంతాల్లో నెహ్రూ పర్యటన

ఢిల్లీలో సహాయనిధి వసూళ్లు

పాట్నా, అక్టోబరు 16

ప్రధానమంత్రి నెహ్రూ నిన్న చిత్తరంజన్‌నుండి ఢిల్లీకి తిరిగివస్తూ, బీహారులోని వరద ప్రాంతాలను విమానంనుండి పరిశీలించారు ఈ వరద భీభత్సం "కనీవినీ ఎరుగనిదని" ఆయన వ్యాఖ్యానించారు

ప్రధాని నెహ్రూ ఈనెల 18 న ఇక్కడ ఢిల్లీ పౌరుల బీహార్ వరద బాధితుల సహాయక సంఘానికి ప్రారంభోత్సవం చేస్తారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ బీహార్ వరదలు మనకు గుర్తుచ్చినంతవరకూ కనీవినీ ఎరుగనివని చెప్పారు బీహార్ వరద ప్రాంతాలలో నిరవధికంగా 36 గంటలపాటు 25 అంగుళాల వర్షం పడిందన్నారు గంటకు గంటకూ ఘోరమైన వర్షాలు కన్పిస్తున్నాయి. అసలు కాలం పెట్టడానికే వీలులేని ప్రాంతాలు కూడా వున్నాయన్నారు. అందువల్లనే వరదబాధిత ప్రాంతాల విషయమై సంపూర్ణ నివేదిక ఏదీ తయారుచేయలేకపోవడానికి కారణమున్నారు. బీహార్ వరదలవల్ల సుమారు రు. 2 కోట్లు నష్టం వాటిల్లిందని చెప్పారు.

బీహార్ వరదల్లో రోడ్లు, వంతెనలు, అనేకభవనాలు కొట్టుకు పోయిన వన్నారు. 10-15 అడుగుల లోతుకు నీరు మునిగివున్న చేలలో నీటికి పశువులూ, చనిపోయినవారి దేహాలూ తేలియాడుతున్నాయని ఆయన చెప్పారు వరద బాధితప్రజల సహాయార్థం విరాళాలసేకరణ ఢిల్లీలో ప్రారంభమైంది రు. 80 వేల బాగ్దాదాలు వచ్చాయి

అయిదవ తఫా గంగ పొంగు

వారణాసి, అక్టోబరు 16

గత రెండునెలల్లో గంగానది నేడిక్కడఅయిదవతఫాపొంగింది

నది ఇంకా పొంగుతున్నది

నెహ్రూ-కెన్నెడీ భేటీ

హ్యాన్నిస్‌పోర్టులో జరుగవచ్చునని వార్తలు

న్యూయార్క్, అక్టోబరు 15

యుస్సూరీ నదిపై రాష్ట్రంలోని హ్యాన్నిస్ పోర్టులో భారత ప్రధాని నెహ్రూతో అధ్యక్షుడు కెన్నెడీ ఆతిథ్యమివ్వాలని ఆలోచిస్తున్నట్లు అక్కడి పత్రికా వార్తలు తెలుపుతున్నాయి.

శ్రీ నెహ్రూ నవంబరు 6 న అమెరికాకు వస్తారు. హ్యాన్నిస్ పోర్టులోని గ్రామీణ విడిది గృహంలో ప్రపంచతరహా శ్రీ నెహ్రూతో ప్రపంచ సమస్యలను చర్చించాలని కెన్నెడీ కోరుతున్నట్లు వార్తలు తెలియజేస్తున్నాయి.

కాని ఇందుకు ఖచ్చితమైన ఏర్పాట్లు జరగలేదని, కాని శ్రీ నెహ్రూ వచ్చిన వెంటనే హ్యాన్నిస్‌పోర్టులో సమావేశం జరగవచ్చునని తెలుస్తున్నది.

అమెరికా దక్షిణ వియత్‌నాంలో దురాక్రమణ కార్యకలాపాలు హెచ్చుంచదలచిందని ఉత్తరవియత్‌నామ్ ప్రభుత్వం ప్రకటించింది

సభలు - సమావేశాలు

ఉత్తర నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం యీ నెల 21 వ తేదీన కనిగిరిలో జరుగుతుంది రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సెక్రటేరియట్ సభ్యులు హాజరవుతారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం కనిగిరిలోనేయీ నెల 20 వ తేదీన జరుగుతుంది. సభ్యులు 19 తేదీరాత్రికే చేరుకోవాలి.

* * *

జనగామ బ్లాకు కమ్యూనిస్టు కమిటీ సమావేశము అక్టోబరు 21 వ తేదీన పెదపహాడ్ గ్రామంలో జరుగుతుంది

♦ ♦ ♦

నర్సాపురం,చేర్యాల బ్లాకుల సంయుక్త సమావేశము అక్టోబరు 22, 23 వ తేదీలలో ముస్త్యాల జరుగుతుంది.

♦ ♦ ♦

కరీంనగరంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం అక్టోబరు 21 వ పార్టీ కార్యాలయములో జరుగుతుంది 22 వ తేదీన జిల్లాసమితి సమావేశము జరుగుతుంది. జిల్లాకమిటీ సభ్యులు అక్టోబరు 21 వ తేదీ ఉదయం 9 గంటలకు,సమితిసభ్యులు 21 సాయంత్రానికి కరీంనగరం చేరుకొనవలెను.

* * *

వరంగల్ జిల్లా పెనుగొండ, పెరవలి బ్లాకు కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం ఈనెల 19 వ తేదీ ఉదయం 11 గంటలకు పెరవలి పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

♦ ♦ ♦

వర్ధన్నపేట నియోజకవర్గం కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల, బ్లాక్ కమిటి సభ్యుల సమావేశం 24-10-61 వ వర్ధన్నపేటలో జరుగుతుంది.

వర్ధన్నపేట నియోజక వర్గం పార్టీ సభ్యుల సానుభూతి పరుల సమావేశం, 27-10-61 శుక్రవారం 10 గంటలకు వర్ధన్నపేటలో జరుగుతుంది.

కేరళ ముస్లింలీగ్

(1వ పేజీ 7వ కాలం తరువాయి)

మతతత్వం పేరుతో ముస్లింలీగును న్యాయవాదిపరమే విధానం కాంగ్రెసు అవలంబిస్తున్నది ముస్లింలీగు అండతో అధికారానికి వచ్చినతరువాత ఈ విధమైన విధానం అవలంబించడం గర్హనీయం"

ఎన్నికల్లో ఇతర పార్టీలతో ఒప్పందాలు

ఎన్నికల్లో ఇతర పార్టీలతో ఒప్పందాలు చేసుకొనడానికి కల అవకాశాలను పరిశీలించేందుకై ముగ్గురు సభ్యులగల ఒక ఉన్నతాధికార సంఘాన్ని కౌన్సిల్ సమావేశం నియమించింది.

ఉత్తరప్రదేశ్‌లోని మతకలహాలను గురించి ప్రభుత్వం విచారణ జరిపించి, నేరస్తులను శిక్షించాలని మరొక తీర్మానం ఆమోదించింది

బెర్లిన్‌లో ఐరాస పోలీసు బలగం

20 మంది బ్రిటిషు ప్రముఖుల సూచన

లండన్, అక్టోబరు 16

బెర్లిన్‌లోని నాలుగు అగ్రరాజ్యాల సాయుధ బలగాలకు బదులు ఐరాస పోలీసు బలగాన్ని ఉంచాలనీ, బెర్లిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఐరాస చర్య తీసుకోవాలనీ కోరుతూ 20 మంది ప్రముఖ బ్రిటిషు నాయకులు నేడొక ప్రకటన చేశారు.

ప్రకటనపై సంతకం చేసినవారిలో నోబుల్ శాంతి బహుమాన గ్రహీత లార్డ్ బాయిడ్ ఆర్, లార్డ్ జాల్‌స్టన్, కన్సర్వేటివ్ పార్లమెంటు సభ్యులు జాన్ ఫాస్టర్, లాక్స్ మల్లాలీ, లేబర్ పార్లమెంటు సభ్యులు ఫెన్నర్ బ్రాక్వే, ఆర్. ఎడ్వర్డ్స్ మున్నగువారున్నారు.

మొదట తూర్పు ఆఫ్రికాను బహిష్కరించి ఆ తర్వాత మొత్తం ఆఫ్రికా ఖండ శేషాలన్నింటిని ఏకంచేయాలనేది తమ లక్ష్యమని జోమో కెన్యాట్టా అన్నారు

వేకో
విరోచన బాక్లెట్.
కడుపులో మెలిపెట్టదు
తియ్యగావుండును అన్నికొట్లలో దొరకును
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

టెండరు నోటీసు

2½ టన్నుల రాతి రోడ్డు రోలరు, ఇనుప కమ్మెలకలది ఈ పంచా